31-08Pg1exHMNWJQE 1ONG_31-08Pg1exHMNWJQE.qxd 8/31/2025 12:13 AM Page 1

సాహితి గత వారం పుస్తకాలపై సమీక్ష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital

బడా టెర్రరిస్టు బాగుఖాన్ హతం
ట్రంప్ అనారోగ్యంపై సోషల్ మీడియాలో వైరల్
9

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 210 పేజీలు: 12 వెల: 8.00

## చైనాలో ప్రధాని మోడీ
### ఏడేళ్ల తర్వాత బీజింగ్‌కు మొదటిసారి


టియాంజిన్ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న అధికారులు

**బీజింగ్, ఆగస్టు 30:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ చైనా చేరుకున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత బీజింగ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా టియాంజిన్ ఎయిర్‌పోర్టులో ప్రధానికి రెడ్‌కార్పెట్ వేసి అక్కడి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 1 వరకూ.. రెండు రోజులపాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడి టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తొలిరోజు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోడీ ద్వైపాక్షిక చైనా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2018లో పర్యటించారు. తర్వాత చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత గత >>2

## రాయలసీమను అగ్రగామి చేస్తా
### 2027 కల్లా పోలవరం పూర్తి
### ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం
వృథా జలాల సద్వినియోగంపై తెలంగాణ నేతలు యోచించాలి
యేడాదిలోనే 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఒయులు
కుప్పంలో కృష్ణాజలాలకు సిఎం చంద్రబాబు జలహారతి


శనివారం కుప్పంలోని పరమసముద్రం వద్ద కృష్ణాజలాలకు జలహారతి ఇస్తున్న సిఎం చద్రబాబు

**కుప్పం, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఒకప్పటి రత్నాలసీమ అయిన రాయలసీమను అన్ని రంగాల్లో అగ్రగామిగా చేస్తానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం కుప్పం మున్సిపల్ పరిధి పరమసముద్రం వద్ద కృష్ణాజలాలకు ముఖ్యమంత్రి జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో సిఎం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాయలసీమ అభివృద్ధి బ్లూప్రింట్ రూపొందించామన్నారు. గాలేరు -నగరి ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు ఇక్కడ ఉద్యానవన పంటల సాగుకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. డిఫెన్స్, ఏరోస్పేస్, గ్రీన్ హైడ్రో ప్రాజెక్టులను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించడంతో పాటు రోడ్లు, ఎయిర్ పోర్టులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షనిజం ఉండేదని దాన్ని లేకుండా చేసి చూపించామన్నారు. రాయలసీమను రక్తపాతం చేయాలనేది వైఎస్సార్సీ ఆలోచన అని అది ఓ విషవృక్షం అని విమర్శించారు. రాజకీయాల ంటే రౌడీయిజం కాదని ప్రజలకు జవాబుదారీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడాలన్నారు. వైఎస్సార్సీ నేతలు మంచి పనుల్ని అడ్డుకుంటున్నారని ఎవరు అడ్డుపడినా తన సంకల్పాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్సీకి 7సీట్లే వచ్చినా వారు మారలేదన్నారు. కుప్పంలో రప్పా.. రప్పా రాజకీయాలు చేశారని >>2

## 100 గ్రామాల్లో 'మ్యాజిక్ డ్రైన్లు'
రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 1న ఒకేసారి శంకుస్థాపనలు



**విజయవాడ, ఆగస్టు30, ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాకు 4 తక్కువ కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వంద గ్రామాల్లో ప్రయోగాత్మకంగా మ్యాజిక్ డ్రైన్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి భూగర్భ జలాల పెంపుదలకు దోహదం చేసే డ్రైన్లకు సెప్టెంబరు 1న రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి శంఖుస్థాపనలు చేయనున్నారు. 100 గ్రామాల్లోనూ 77 కిలోమీటర్ల పొడవునా రూ.5.50 కోట్లతో మ్యాజిక్‌డ్రైన్ల పనులు చేపట్టనున్నారు. రాష్ట్రంలో ప్రయోగత్మాకంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామంలో చేపట్టిన మ్యాజిక్ డ్రైన్‌తో సత్ఫలితాలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతానికి వంద గ్రామాల్లో చేపట్టి దశల వారీగా మిగిలిన చోట్ల డ్రైన్లు నిర్మించనున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ నిధులను ఇందుకోసం ఖర్చు చేయనున్నారు. సిమెంటు కాలువల నిర్మాణానికి కిలో మీటరుకు రూ.50 లక్షల వరకు ఖరవుతుంది. మ్యాజిక్ డ్రైన్ కిలోమీటరు పనులు రూ.7 లక్షలతో పూర్తి చేస్తారు.



న్యూఢిల్లీలో శనివారం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్-25 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

## భవిష్యత్ పెట్టుబడి కేంద్రంగా అమరావతి
### కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి భారత అభివృద్ధి చరిత్రలో కీలక పాత్ర పోషించబోతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రతిష్టాత్మకంగా న్యూఢిల్లీలో ప్రారంభమైన 17వ నారెడ్కో జాతీయ సదస్సులో శనివారం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025 బ్రోచర్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఆవిష్కరించారు. అమరావతిని భవిష్యత్‌లో రియల్‌ఎస్టేట్, మౌలిక సదుపాయాల ముఖ్య కేంద్రంగా ప్రదర్శించడానికి ఈ ఫెస్టివల్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ, ఈ ఫెస్టివల్ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులను ప్రపంచస్థాయి భాగస్వాములతో కలిపే వేదికగా మారుతుందని పేర్కొన్నారు. ఆధునిక పట్టణ రూపకల్పన, స్మార్ట్ మౌలిక వసతులు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో అమరావతి ఆదర్శ రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆయనస్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ నిపుణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025లో నివాస, వాణిజ్య ప్రాజెక్టులతో పాటు ప్రభుత్వ దూరదృష్టి, పెట్టుబడి సౌహార్ద విధానాలు, సమగ్ర టౌన్‌షిప్ ప్రణాళికలు >>2

## సగటు మనిషి ఆవేశమే జనసేన
### 11 యేళ్ల ప్రయాణంలో కుటుంబం, సినిమాల కంటే పార్టీ పైనే దృష్టి పెట్టా


విశాఖలో శనివారం జరిగిన సేనతో సేనాని సభలో డి.సిఎం పవన్

వీర మహిళలకు 33 శాతం రిజర్వేషన్
**విశాఖ సభలో పార్టీ అధినేత, డి.సిఎం పవన్ కల్యాణ్**

**విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వాస్తగటు మనిషి ఆవేశం నుండి పుట్టిందే జనసేన పార్టీ అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే సేనతో సేనాని బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. మూడు రోజులపాటు విశాఖలో నిర్వహించిన రాజకీయ సమావేశాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీలో క్రియాశీలక కార్యకర్తలు రాజకీయంగా ఎదగడం కోసం త్రిసూల్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. త్రిశూలంఅంటే శక్తి, ధర్మం, రహస్యం. అలాగే క్రియాశీలక కార్యకర్తలకు గుర్తింపు, నాయకత్వం, భద్రత కల్పించనున్నామని, దసరా నుంచి ఈనూతన కార్యక్రమం ప్రారంభించనున్నామని తెలియజేశారు. తాను రాజకీయంగా అడుగులు వేసిన తొలి రోజుల్లోనే అనేకమంది యువతీ, యువకులు తన వెంట నడిచారని, తనకోసం ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. నోవాటెల్ హోటల్లో పోలీసులు తనను నిలువరిస్తే మూడేళ్ల బిడ్డను చంకనెత్తుకొని ఒక వీర మహిళ రాత్రంతా బీచ్ ఒడ్డున తనకోసం కూర్చోవడం తనను ఎంతగానో కదిలించిందని పవన్ కళ్యాణ్ చెప్పారు. తనకు రాజకీయాలపై అవగాహన లేదని కొంతమంది పెద్దలు అంటుంటారు. అవగాహన లేకుండానే రాజకీయ పార్టీ పెట్టామా? రగిలే అగ్నిగుండం నుంచి పుట్టిన పార్టీ జనసేన అని పవన్ ఉద్ఘాటించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తను ఇతర విషయాలపై దృష్టి సారించలేకపోయానని, కార్యకర్తలతో కలిపి ఉద్యమాలు చేశానని రాజకీయంగా ఎన్నో >>2



## ఇజ్రాయెల్ దాడుల్లో హూతీల ప్రధాని అహ్మద్ రహావీ హతం



**సనా, ఆగస్టు 30:** యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారుల స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులుచేస్తోంది. హూతీల నియంత్రిత ప్రాదేశిక ప్రాంతానికి ప్రధానిగా కొనసాగుతున్న అహ్మద్ అల్ రహావీని దళాలు హతమార్చాయి. హూతీలు ఈ మృతిని తాజాగా ధృవీకరించారు. ఈ వారం ఆరంభంలో రాజధాని సనా వ్యాప్తంగా ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో సుమారు 10 మంది మృతిచెందగా 100 మందికిపైగా గాయపడ్డారని హూతీనేతలు ప్రకటించారు. రాజధాని సనాలో హైతీ పాలకుల సైనిక స్థావరమే లక్షనయంగా వైమానిక దాడులునిర్వహించినట్లు ఇజ్రాయెల్‌ప్రకటించింది. ఈ దాడుల్లో ప్రముఖులందరినీ మట్టుబెట్టామని తెలిపింది. ఈ దాడుల్లో ప్రధాని అహ్మద్ ఆల్ రహావీతోపాటు పలువురు మంత్రులు మృతిచెందారని హూతీలు శనివారం వెల్లడించారు. ప్రభుత్వ కార్యకలాపాలు పనితీరును విశ్లేషించేందుకు మంత్రులతోప్రధాని సమావేశమైన సందర్భంగా ఈ దాడులుచేసారని, 2024ఆగస్టునుంచి రహావి హూతీల నియంత్రితప్రాంతానికి ప్రధానిగా ఉన్నట్లు హూతీనేతలు >>2

## పి-4కు విస్తృత ప్రచారం
### పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకం
మార్గదర్శకాలపై ఎలాంటి ఒత్తిడి లేదు
**ఈ పథకంతో ఎంతో తృప్తికలుగుతోంది: సిఎం చంద్రబాబు**




**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ పీ4 పథకానికి మరింత విస్తృత ప్రచారం చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆ మేరకు ఆయన క్షేత్రస్ధాయి నుంచి స్ధానిక సంస్ధల ప్రజాప్రతి నిధులకు, ఎంఎల్‌ఏలను, మంత్రులను ఆదేశించారు. పీ4 పథకంపై ఆయన లేఖా సందేశాలు వారందరికి అందాయి, సంపాదనతో కలగని సంతృప్తి సాయం చేస్తే కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీ4పథకం పరిధిలో రావాలని మార్గదర్శకులను ఎవ్వరిని ఒత్తిడి చేయడం లేదు. వారు స్వచ్ఛందంగానే రావాల్సి ఉంటుంది. పారిశ్రామికవేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా గతంలో కోరేవాడినని.. ఇప్పుడు పెట్టుబడులు పెట్టడంతో పాటు.. పేదలకు సాయం చేయాలని కూడా అడుగుతున్నానని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా ఉండాలని చంద్రబాబు పారిశ్రామిక వేత్తలను కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."పీ4 కార్యక్రమం గురించి తలుచుకున్న ప్రతిసారి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయగలం. నాది సుదీర్ఘ రాజకీయ జీవితం. జాతీయ స్థాయి రాజకీయాలపై ప్రభావం చూపించాం. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన ఆంధ్రప్రదేశ్‌లో, జాతీయస్థాయి రాజకీయాల్లో చాలా క్రియాశీలంగా పని చేశాం. ఎన్నో సంస్కరణలు తెచ్చాను. కానీ ఎప్పుడూ కలగని తృప్తి.. పీ4 కార్యక్రమం ద్వారా కలుగుతోంది. సంస్కరణల వల్ల సమాజంలో చాలా మార్పు వచ్చింది. ఒకప్పుడు వందల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెడితే చాలు అవి అతి పెద్ద ప్రాజెక్టులుగా ఉండేవి.. కానీ ఇప్పుడు రూ.లక్షల కోట్ల ప్రాజెక్టులు >>2



## కొడాలి నానికి బెయిల్ షరతుల నుంచి విముక్తి

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానికి నేటితో బెయిల్ షరతుల నుంచి విముక్తి లభించింది. ఆయన బెయిల్ షరతుల గడువు నేటితో పూర్తి అయింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు వస్త్ర దుకాణంపై దాడి కేసులో బెయిల్ పొందిన కొడాలి నానికు.. గుడివాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రతి మంగళ, శనివారాల్లో సంతకాలు చేయాలని షరతులు విధించి కోర్టు బెయిల్‌మంజూరు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కొడాలి నానిపై కోర్టుకు వెళ్లడంతో శనివారం ఒక్కరోజు సంతకాలు చేస్తే సరిపోతుందంటూ హైకోర్టు షరతుల్ని సడలించింది. అయితే, 2నెలలు సంతకాలు చేయాలన్న హైకోర్టు ఆదేశాలు కూడా నేటితో పూర్తి అవడంతో కొడాలి నాని ఇక స్టేషన్‌కు వెళ్లి సంతకాలు చేయాల్సిన పరిస్థితి లేకుండాపోయింది.

## తిరుమల బస్సుల్లో లేని 'స్త్రీ శక్తి'




### రోజుకు సగటున 25 వేల మంది మహిళల ప్రయాణం
**పథకం అమలు చేసే విషయం పరిశీలిస్తామన్న సిఎం చంద్రబాబు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలుచేసిన ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం (జీరోఫేర్‌టిక్కెట్)తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో అమలుకు నోచుకోలేదు. ఈ హామీపై అటు వైసిపి నేతల్లో ఇటుమహిళ సంఘాల్లో తీవ్రవిమర్శలు వ్యక్తమయ్యాయి. ఘాట్‌రోడ్లలో స్త్రీశక్తిపథకం అమలుపై అధ్యయనం చేసి అమలుచేసే దిశగా పరిశీలిస్తామనే విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్టీసి ఎండి ద్వారాకాతిరుమలరావు సూచాయప్రాయంగా వెల్లడించారు. ఈ పథకం అమలై రెండు వారాలు గడుస్తున్నా తిరుమలకు మాత్రం స్త్రీశక్తి పథకం అమలుకావడం లేదు. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు పలు రకాలుగా తిరుమలకు చేరుకుంటున్నా ఇందులో 25 వేల మంది వరకు మహిళ భక్తులు తిరుమల ఘాట్‌లో సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌బస్సుల్లో ప్రయాణంచేస్తున్నారనేది సమాచారం. ప్రస్తుతం తిరుపతి-తిరుమల, తిరుమల -తిరుపతి మధ్య ఘాట్‌లో తిరిగే ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌బస్సులు, విద్యుత్ ఏసి బస్సుల్లో వర్తించడం లేదు. రాష్ట్రం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న మహిళ ప్రయాణీకులు ఎప్పటిలాగే టిక్కెట్ కొనుగోలుచేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. తిరుమలఘాట్‌లో నడిచే ఆర్టీసి బస్సుల్లో బస్సుఛార్జీ ఒక్కో ప్రయాణీకునికి 90రూపాయలు (ఒకవైపుప్రయాణం)వసూలుచేస్తున్నారు. తిరుగుప్రయాణంలోనూ (తిరుపతికి) 90 రూపాయలు టిక్కెట్ ధరగా అమల్లో ఉంది. ఎవరైనా భక్తులు రానుపోను (అప్, డౌన్)టిక్కెట్లు కొనుగోలుచేస్తే వీరికి 20 రూపాయలు ఆదా అయ్యి 160 రూపాయలతోనే టిక్కెట్ పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే ఆ భక్తులు 72గంటల్లో (మూడురోజులపాటు )తిరుమల నుండి తిరుపతికి ఏ ఆర్టీసి బస్సుల్లోనైనా ప్రయాణించే సదుపాయం ఉంది. 12సంవత్సరాలు దాటిన పిల్లలకు 50రూపాయలు బస్సుటిక్కెట్ అమలులో ఉంది. రెండువైపులా టిక్కెట్ 100 రూపాయలు. రానుపోను టిక్కెట్ ఒకేసారి తీసుకుంటే వీరికి 10 రూపాయలు ఆదా అవుతుంది. ఇక విద్యుత్‌తో నడుస్తున్న ఆర్టీసి ఏసి బస్సుల్లో ఒక్కో ప్రయాణీకునికి >>2

## నన్ను చంపాలని రౌడీ షీటర్ల కుట్ర
### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన వ్యక్తిగత ప్రమాదం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో సమావేశమైన ఆయ న, రౌడీ షీటర్లు తనను హత్య చేయాలని కుట్ర చేశారని తెలియజేశారు. ఇటీవల విడు దలైన ఒక వీడియోను చూసి షాక్‌కి గుర య్యానని అన్నారు. నెల్లూరులో రాజకీయా లు ఎంతో హుందాగా రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాకు రాజకీయాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అలాంటిది ప్రశాంతంగా ఉన్న నెల్లూ రులో రౌడీలు బహిరంగంగా మాట్లాడటం ఆందోళన కలిగించిందన్నారు. ఈ కుట్ర గురించి మూడు రోజుల కిందటే పోలీసు అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ, తనకు తెలపలేదు అని ఆయన అన్నారు. ఈ కుట్ర పోలీసులకు తెలిసిన దానిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రౌడీషీటర్లు నన్ను చంపితే >>2



బీహార్‌లో శనివారం 'ఓటరు అధికార్ యాత్ర'లో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఎస్పీ అధినేత అఖిలేష్, ఆర్జేడీ నేత తేజస్వియాదవ్

## తిరుమల బస్సుల్లో లేని 'స్త్రీ శక్తి'

>> 110రూపాయలు ఛార్జీ వసూలుచేస్తున్నారు. తిరుపతి నుండి తిరుమలకు 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారనేది ఆర్టీసి అధికారుల సమాచారం. 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అమాంతం బస్సు ఛార్జీలు విపరీతంగా పెంచారు. ఈ పెరిగిన ఛార్జీలు తిరుమల ఘాట్‌లో ప్రయాణీకులకు వర్తించింది. 18కిలోమీటర్ల ఘాట్‌లో ప్రయాణానికి 90రూపాయలు తిరుమలకు బస్సు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. తిరుమలకు 450వరకు వివిధ డిపోలకు చెందిన ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రతిరోజూ నడుస్తున్నాయి.

**తిరుమల ఘాట్‌లో "స్త్రీశక్తి"తో ఇబ్బందులే!**

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ నుండి ఎక్కడికైనా మహిళలు ఆధార్‌కార్డు, ఓటరుకార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంతో చూపి ఉచితంగా ఆర్టీసి నడుపుతున్న పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేలా చూస్తారు. తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో నడిచే ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితప్రయాణం అమలుచేస్తే టిటిడిలో 6,700మంది ఉద్యోగులుండగా వారిలో 2,500నుండి 3వేలమంది వరకు మహిళ ఉద్యోగులు ఉన్నారు. ఐదారువందల మంది వరకు మహిళ ఉద్యోగులు తిరుమలలో విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా తిరుపతిలో కాపురముంటూ తిరుమలలోనే పారిశుధ్యం, గదుల శుభ్రత, ఆరోగ్యవిభాగంలో పనిచేస్తున్న మహిళలు ఉన్నారు. ఇప్పుడు వీరందరికీ ఆయా ఏజెన్సీలు మూడునెలలకోసారి ఆర్టీసి బస్సుపాస్‌లు జారీచేస్తున్నారు .దీనికి సంబంధించిన నగదుమొత్తాన్ని వారి జీతం నుండి మినహాయింపు చేసుకుని పాస్‌లు మంజూరు చేయిస్తున్నారు. ఈ బస్సుపాస్‌లు కలిగిన ఉద్యోగులు, సిబ్బంది మొత్తం పలు సమయాల్లో తిరుమల-తిరుపతి, తిరుపతి- తిరుమల మధ్య ప్రయాణిస్తున్నారు. ఘాట్‌లో ఉచిత ప్రయాణం అంటే టిటిడిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగినులతో ఆర్టీసికి నష్టం వస్తుందని ఆర్టీసి యూనియన్ వర్గాలు అభిప్రాయం. మరీ తిరుమల సప్తగిరి బస్సుల్లో "జీరోఫేర్" టిక్కెట్ మాట సందిగ్ధంగా మారింది. ఆర్టీసి అధికారులు మాత్రం ఈ విషయంపై అధికారికంగా జిఒ రాలేదని చెబుతున్నారు.

## కుప్పంకు జగన్ నీళ్లిస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నారు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పంకు జగన్‌మోహన్ రెడ్డి నీళ్లిస్తే చంద్రబాబునాయుడు తన ఖాతాలో వేసుకుంటున్నాడని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎవరు మంచి పనిచేసినా అది తనదేనని క్రెడిట్ వేసుకోవడంలో చంద్రబాబు దిట్టని తెలిపారు. శ్రీశైలం నుండి కుప్పం 720 కిలోమీటర్లు ఉంటుందని, 15 నెలలకాలంలో 560 కిలోమీటర్ల కాల్వ తవ్వి నీళ్లు తీసుకెళ్లినట్లు చెబుతున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉండగా చంద్రబాబు కప్పానికి ఎందుకు నీళ్లు తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. 14 ఏళ్లలో ఆ పని చేయలేదని, జగన్ చేస్తే తాను చేసినట్లు చెప్పుకుంటున్నాడని అన్నారు.

## పార్లమెంటు ఆవరణలో జగన్నాథ రథ చక్రాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పార్లమెంటు ఆవరణలో ప్రపంచ ప్రఖ్యాత పూరీ జగన్నాధ రథచక్రాలు పార్లమెంటు ఆవరణలో ఏర్పాటుకానున్నాయి. ఇందుకు సంబంధించి పార్లమెంటుస్పీకర్ ఓం బిర్లా ఆమోదించినట్లు జగన్నాథ రథ మందిర చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పధీ తెలిపారు. ఇందుకు సంబంధించి లోక్‌సభ స్పీకర్ జగన్నాథ మందిర సందర్శన సందర్భంగా ప్రతిపాదనను అందచేసామని ఇందుకు స్పీకర్ సంతోషంగా స్వాగతించారని ఆయన అన్నారు. ఇదే ప్రతిపాదనను అంతకుముందే ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ మాఝి, న్యాయశాఖమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్‌లతో కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. బలభద్ర రథం కూల్చివేసిన తర్వాత ఆ రథ చక్రాలు, అలాగే దేవిసుభద్ర రథం దర్పదలాన రథాన్ని పూర్తిగా వేరుచేసామని జగన్నాథుని రథం భాగాలను వేరుచేసే ప్రక్రియ ప్రారంభించామని చీఫ్ అడ్మినిస్ట్రేటర్ తెలిపారు. ఈ రథచక్రాలను వేరుచేసే కార్యక్రమం పూర్తిచేసిన తర్వాత ఢిల్లీ కొత్తపార్లమెంటు ఆవరణకు వీటిని అత్యంత భద్రత మధ్య తరలిస్తామని, పార్లమెంటు ఆవరణలో నిర్దేశిత ప్రాంతంలో ఈ జగన్నాథ రథచక్రాలను ఏర్పాటుచేసే విధంగా స్పీకర్ తమకు అంగీకారం తెలిపినందున విశ్వవిఖ్యాత జగన్నాథ రథచక్రాలు ఇకపై పార్లమెంటు ఆవరణలో కూడా దర్శనమిస్తాయని ఆయన అన్నారు.

## నిరంతరాయంగా 9 రోజులు భరతనాట్య ప్రదర్శన

### 216 గంటల ప్రదర్శనతో ప్రపంచ రికార్డు సాధించిన విదుషి దీక్ష

**ఉడిపి(కర్ణాటక), ఆగస్టు 30:** ప్రముఖ భరత నాట్యకళాకారిణి విదుషి దీక్ష నిరంతరాయంగా 216 గంటలపాటు నృత్యప్రదర్శన ఇచ్చి కొత్త ప్రపంచ రికార్డును నమోదుచేసింది. గతంలో 170 గంటల రికార్డును కూడా ఆమె అధిగమించారు. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభించిన ఈ రికార్డు ఆగస్టు 30న ముగిసింది. తొమ్మిదిరోజులపాటు నిరంతరాయంగా నృత్యంచేసిన మారథాన్ తర్వాతనే ఈ ప్రదర్శన జరిగింది. బ్రహ్మావర్ తాలూకాలోని ముండింజిడ్డుకు చెందిన దీక్ష భరత నాట్యంలో గొప్ప శిఖరాలను చేరుకోవాలనిచాలాకాలంగా ఆకాక్షంతో ఉంది. ఈ దీక్షతోనే ఆమె కఠినమైన తొమ్మిదిరోజుల లక్ష్యాన్ని పూరినతచేసేలా పురికొలిపింది. ఈనెల 28వ తేదీకల్లా ఆమె 170 గంటలప్రదర్శన పూర్తిచేసింది. మంగళూరుకు చెందిన రెమోనా ఎవెట్ పెరీరా నెలకొల్పిన గత రికార్డును బ్రేక్‌చేసింది. పెరీరా 170 గంటలపాటు నృత్యప్రదర్శనచేసి గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదయింది. ఇపుడు దీక్ష రికార్డుప్రయత్నానికి ఉడిపి మాజీ ఎమ్మెల్యే కె.రఘుపతిభట్ మార్గదర్శకత్వంలో మణిపాల్‌లోని రత్న సంజీవకలామండల మద్దతు పుష్కలంగా లభించింది. శనివారం దీక్షను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ ఘనంగా సత్కరించారు. ఈరోజు ఉడిపిలో ఉండటం నాకు చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి ఆలయాన్ని సందర్శించడకూడా నా చిరకాల స్వప్నం అని అన్నారు.

## పెట్టుబడి కేంద్రంగా అమరావతి

>> ప్రదర్శించబడతాయని తెలిపారు. దేశం నలుమూలల నుంచే కాక విదేశాల నుంచి కూడా పెట్టుబడిదారులు, అభివృద్ధిదారులు, ఎన్ఆర్ఐలు, విధాన నిర్ణేతలు హాజరవుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోతు సిరీష, ఏపీ సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి. సూర్య ప్రవీణ్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫ రాజ్ అహ్మద్, నారెడ్కో జాతీయ అధ్యక్షుడు జి. హరిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. చక్రధర్, సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పారుచూరి తదితరులు హాజరయ్యారు.

## శివశంకర్ ఐఎఎస్‌ను ఎపికి కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు!

**విజయవాడ, ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** లోనీ తేటి శివశంకర్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలంటూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు కేంద్ర పరిపాలన శాఖ చేసింది. తక్షణమే శివశంకర్‌ను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు. జారీ చేసింది.దీంతో ఆంధ్రాకు రావాలనే ఆకాంక్షతో న్యాయపోరాటం చేస్తున్న తేటి శివశంకర్ ఆకాంక్ష నేరవేరబోతుంది.

## రౌడీ షీటర్ల కుట్ర

>>డబ్బు ఇస్తామనడం వల్ల, ఎవరు వారికి డబ్బు ఇస్తా రో బయటపడాలనన్నారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి నిజాన్ని వెలికితీయాలని పోలీసు శాఖను కోరారు. నాపై ఈ హత్య కుట్ర వెనుక ఎవరు న్నారు తెలియకపోయినా వైసిపి నాయకులు దొంగ ఎవరంటే భుజాలు చందంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో సాక్షి ఛానల్‌లో పత్రికలో అడ్డగోలు రాతలకు రాస్తున్నారని విమర్శించారు. ప్రజలకు జవాబిదారి తరంగా ఉండాల్సిన వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని, తిరుగుతూ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో పార్టీ కోసం కుటుంబ సభ్యులను కూడా ఎదురుదాడి చేయడం వైఎస్ఆర్సిపి నాయకుల డిఎన్ఏలో ఉందని తీవ్రంగా విమర్శించారు. బెదిరింపులకు భయపడనని, విద్యార్థి నాయకుడిగా ఉండగా రౌడీలను ఎదుర్కొన్న అనుభవం తనదని చెప్పారు. వైసిపి పార్టీ నుంచి బయటకు వచ్చిన సమయంలో కూడా తాను, తన కుటుంబ సభ్యులు బెదిరింపులకు గుంయ్యారని వివరించారు.బండికి కట్టి తీసుకుపోయి హత్య చేస్తా అని బెదిరింపులు వచ్చినప్పటికీ లెక్క చేయలేదు అన్నారు, కార్యకర్తల కోసం ఎంతటి ప్రమాదమైనా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. తనపై ఎన్ని వీడియోలు అయినా వైసీపీ సోషల్ మీడియాలో ఉంచినా,కార్యకర్తలు, ప్రజలు తనపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును చూసి వైసీపీ నేతలు అసహనానికి గురవుతున్నారని వ్యాఖ్యానించారు. తనను చంపితే డబ్బు ఇస్తామన్న వారి ఎవరో పోలీసు శాఖ గుర్తించాలి అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేసారు.

## వారం - వర్జ్యం

31-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా.12.58
అనూరాధ సా.5.27
వర్జ్యం : రా.11.35-1.21
దు.సా.4.39-5.29
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాలలో ఉన్న మీవారికి సహాయసహకారాలు అందిస్తారు.

**వృషభం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. మిత్రులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మిథునం:** ఇంటర్వ్యూలలో, పోటీ పరీక్షలలో విజయంసాధిస్తారు. ఊహించని అవకాశాలు అప్రయత్నంగా లాభిస్తాయి.

**కర్కాటకం :** సంఘంలో గౌరవ ప్రతిష్టలు పొందుతారు. ఇంటా బయటా అనుకూల వాతావరణం లాభిస్తాయి.

**సింహం:** నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి.

**వృశ్చికం:** ఆర్థికపరమైన లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** భూములు, ఇళ్లు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు తీరుస్తారు.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువలనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మీనం :** సకుటుంబంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాయలసీమను అగ్రగామి చేస్తా

>> పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజలు రప్పారప్పా చేశారని పేర్కొన్నారు. తాను ఏ పని కావాలన్నా తమ ఇంటిదైవం శ్రీవెంకటేశ్వరస్వామికి చెప్పుకుని బుల్లెట్‌లా దూసుకుపోతానని వెనుతిరిగే ప్రసక్తే ఉండదన్నారు. దివంగత ఎన్టీఆర్ సిఎంగా ఉన్నపుడు సీమకు సముద్ర జలాలు తేవాలని సంకల్పించారన్నారు. పాతికేళ్ల క్రిత ం రాయలసీమ ప్రాంతంలో పదేళ్లు పంట చేస్తే రెండేళ్లు మాత్రమే చేతికందేదని ఎడారి ప్రాంతంగా ఉండేదన్నారు. 1999లో తాను హంద్రీ-నీవా ప్రాజెక్టును ప్రారంభించానని పేర్కొన్నారు. 2014-19లో రాయలసీమ ప్రాజెక్టులకు 12500కోట్లు వ్యయం చేశామన్నారు. రైతులకు నీళ్లు ఇస్తే కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసేది ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. కృష్ణాజలాలతో 6లక్షల ఎకరాల పంటసాగుకు 32లక్షల మందికి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లను ముందుచూపుతో నీటిని నింపుతామన్నారు.

**వృధా జలాలపై తెలంగాణా నేతలు ఆలోచించాలి**

ఏటా 1630టిఎంసిల మేర గోదావరి, 600టిఎంసిల మేర కృష్ణాజలాలు సముద్రం పాలవుతున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ జలాలను వాడుకుంటే ఎపి, తెలంగాణాల్లో రాష్ట్రాల్లో కరువు ఉండదన్నారు. ఈ అంశంగా తెలంగాణా నేతలు ఆలోచించాలని పేర్కొన్నారు. బనకచర్ల - పోలవరం ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం జరగదని పేర్కొన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027నాటికల్లా పూర్తి చేస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. 2020నాటికే పోలవరం పూర్తి కావాల్సి ఉండేదన్నారు. ప్రాజెక్టు డయాఫ్రంవాల్ వైఎస్సార్పీ పాలనలో కొట్టుకుపోగా మరలా 1000కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వంశధార, పెన్నా పనుల అనుసంధానం చేయడం తమ జీవిత ఆశయమని పేర్కొన్నారు.

**సూపర్ సిక్స్ సూపర్‌హిట్ చేశాం**

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేశామని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పెన్షన్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, మహిళలకు దీపం పథకంలో ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి పథకంలో ఉచిత బస్సు ప్రయాణాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏడాది పాలనలోనే 10లక్షల కోట్ల ఎంఒయులు వివిధ పరిశ్రమలతో కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా కుప్పం ప్రాంతంలో దాదాపు 4వేలకోట్లతో ఏర్పాటయే పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామికవేత్తలతో ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఒయులు జరిగాయి. కార్యక్రమాల్లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, రాష్ట్ర విద్య,మౌలిక వసతుల కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

# పి-4కు విస్తృత ప్రచారం

>> వస్తున్నాయి. ఆర్థిక సంస్కరణల వల్లే ఇది సాధ్యమైంది. 1995లో టెక్నాలజీలో వచ్చిన సంస్కరణల ద్వారా ఫలాలను అందిపుచ్చుకున్నాం. ఆర్థిక సంస్కరణలను కొందరు అందిపుచ్చుకున్నారు. కొందరు వెనుకబడ్డారు. సంస్కరణలను అందిపుచ్చుకున్న వారు ఉన్నత స్థానానికి చేరారు. అంబేద్కర్, ఎన్టీఆర్, అబ్దుల్ కలాం, మోదీ వంటి వారు సామాన్య కుటుంబాల్లోనే పుట్టారు. నాతో సహా అనేక మంది సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుంచే వచ్చారు. నాడు సమాజం నుంచి ఎంతో సహకారాన్ని అందుకున్నాం.. ఉన్నతస్థితికి చేరాం. ఇప్పుడు అసమానతలు లేని సమాజం కోసం భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఉన్నత స్థానంలో ఉన్నవారు చేసేది చిన్న సాయమే కావచ్చు.. పేదరికంలో ఉన్నవారికి ఆ సాయమే అతి పెద్ద ఆలంబనగా ఉంటుంది." అని చంద్రబాబు చెప్పారు.మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో నేను కూడా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. మార్గదర్శిగా నిలిచాను. బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు నా సహచర మార్గదర్శకులతో పోటీ పడతా. ఇప్పటి వరకు 10,81,281 మంది కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. అనేక సంస్కరణలు వచ్చినా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా.. ఇంకా పేదరికం ఉంటూనే ఉంది. పేదరిక నిర్మూలన చేపట్టాలనే ఆలోచన నుంచే పీ4 పుట్టింది. ఎంత సంపాదించినా ఇక్కడే వదిలి పెట్టి వెళ్లాలి.. అందుకే గివ్ బ్యాక్ పాలసీని అమలు చేయగలిగితే...సమాజానికి మరింత మంచి చేసిన వాళ్లు అవుతారు. పేదరికంలో ఉన్నవాళ్లకి చేయూతనివ్వాలి.. వాళ్లకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. సరైన సమయంలో గైడ్ చేయగలిగితే.. పేదరికంలో ఉన్న వాళ్లు కూడా మంచి స్థాయికి వెళ్లడానికి అవకాశం కల్పించినవారవుతారు. ప్రాధాన్యత క్రమంలో బంగారు కుటుంబాలకున్న అవసరాలపై సర్వే చేయించాం. ప్రభుత్వం వైపు నుంచి చాలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పించన్ ఇస్తున్నాం, తల్లికి వందనం ఇచ్చాం, దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నాం. అలాగే ఆగస్టు 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందివ్వనున్నాం. ప్రభుత్వ పరంగా మేం చేయాల్సిదంతా చేస్తున్నామన్నారు.ఉన్నత స్థితిలో ఉన్నవారు కూడా బాధ్యత తీసుకుంటే దత్తత కుటుంబాల్లో స్కిల్స్ పెంపొందించడం ద్వారా వారి ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు. బంగారు కుటుంబాలను కూడా మీ కుటుంబాలుగా భావించి సాయం చేయండి." అని చంద్రబాబు కోరారు.

సమాజంలో మనతో ఉన్నవాళ్లు.. పేదరికంతో ఇబ్బందులు పడుతూ ఉండడం మంచిది కాదు. అవనిగడ్డలో ఓ పారిశుద్ధ్య కార్మికురాలు కూడా మార్గదర్శిగా ఉండేందుకు ముందుకు వచ్చి.. ఓ పేద వృద్ధురాలిని ఆదుకునేందుకు సిద్దమైంది. నేను ఎవర్నీ బలవంతం పెట్టడం లేదు. బాధ్యతగా చూడాలనే చెబుతున్నాను. సాయం చేయడంలో రకరకాలు ఉంటాయి.. ఇటీవల కాలంలో కొందరు టీచర్లు ముందుకు వచ్చారు. చదువు చెప్పడం ద్వారా పేదల ఎదుగుదలకు తోడ్పడతామని చెబుతున్నారు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని కోస్పాన్సర్స్ విధానాన్ని తెస్తున్నాం. ఆర్థిక సాయంచేసే వారు చేస్తారు.విజ్ఞానాన్ని అందించేవారు కూడా ఆ దిశగా కృషి చేస్తారు. ఉమ్మడి ఎపికి విజన్ 2020 రూపకల్పన చేశాను. నన్ను విమర్శించారు. కానీ ఇప్పుడు ఆ విజన్ నిజమైంది. లక్ష్యంతో పని చేస్తే ఏదైనా సాధ్యం. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలుగువారిని ప్రపంచంలో అగ్రభాగాన నిలబెట్టే ఆలోచనలు చేస్తున్నాం. దేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు తీసుకెళ్తున్నారు. త్వరలోనే భారత్ ప్రపచంలో మూడో పెద్ద ఎకానమీగా ఎదగబోతోంది. భవిష్యత్తులో భారత దేశం ఎకానమీలో నెంబర్1 స్థానంలో ఉంటుంది. అభివృద్ధి ఫలాలు అందరికి అందాలనే ఉద్దేశంతో సంస్కరణలు అమలు చేస్తున్నాం." అని చంద్రబాబు వివరించారు.

## అమరావతిలో సిఆర్డీఏ, నిక్‌మార్ ఆధ్వర్యంలో హెచ్‌ఎస్ఇఎం వర్క్‌షాప్ విజయవంతం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 30:** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఎపి సిఆర్డీఏ) ఆధ్వర్యంలో ఆగస్టు 29, 30 తేదీల్లో 'నిర్మాణ ప్రాజెక్టులలో ఆరోగ్య భద్రత, పర్యావరణ అంశాల నిర్వహణ(హెచ్ఎస్ఇఎం) పై అమరావతిలోని ఎస్ఆర్ఎంయూనివర్సిటీలో జరిగిన ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని నిక్‌మార్ యూనివర్సిటీ (ఎన్ఐసిఎంఎఆర్)తో సిఆర్డిఏ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించే కృషిలో భాగంగా ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు తదితర భాగస్వాములకు నైపుణ్య వృద్ధిని అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆగస్టు 30న జరిగిన కార్యక్రమంలో సిఆర్డిఏ కమిషనర్ కె. కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మొత్తంగా 165 మందికి పైగా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో సిఆర్డిఏ అధికారులు, సిబ్బంది, పిజిఎంసి ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, పిఎంసి ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల సిబ్బంది, రాజధాని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా హాజరయ్యారు. అనంతరం భద్రతా ప్రతిజ్ఞ చేశారు. వర్క్‌షాప్‌లో కమిషనర్ మాట్లాడుతూ.. రాజ ధాని నిర్మాణంలో వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఫండింగ్ సంస్థల నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ అధికారులు, నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన హైదరాబాద్ నిక్‌మార్ యూనివర్సిటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమగ్రమైన శిక్షణ షెడ్యూల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన నిక్‌మార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ డీన్ డా. సర్బేష్ మిశ్రా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వర్క్‌షాప్ నిర్వహణకు సహకరించిన యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజుల కార్యక్రమంలో చట్టపరమైన, నియంత్రణాత్మక ఫ్రేమ్‌వర్క్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించే విధానం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డా. సర్బేష్ మిశ్రా, ఎం. కామరాజన్, ప్రొఫెసర్ విష్ణు నంబూదిరి, ఇండస్ట్రీ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకర్ ఈ అంశాలపై సెషన్లను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతి అభివృద్ధి ప్రాజెక్టుల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరి ఆరోగ్య భద్రత, పని ప్రాంతాలలో సమగ్రమైన భద్రత, పర్యావరణ సహితంగా ప్రాజెక్టు నిర్వహణప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.



చైనాలోని టియాంజిన్‌లో శనివారం ప్రధానమంత్రి మోడీకి స్వాగతం పలుకుతున్న కళాకారులు

## చైనాలో ప్రధాని మోడీ

>> సంవత్సరం అక్టోబరులో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యాక ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధ్యాల పునరుద్ధరణ జరిగింది. నేరుగా విమాన సర్వీసులు, కైలాస్ మానససరోవర్ యాత్రను పునరుద్ధరించేందుకు ఈ సంవత్సరం జూన్‌లో ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ ఎస్ఇఒ సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు చెందిన దాదాపు 20 మందికిపైగా ప్రపంచ నాయకులకు ఆహ్వానం అందింది.



## జపాన్ ప్రధాని దంపతులకు మోడీ స్పెషల్ గిఫ్ట్!

**టోక్యో, ఆగస్టు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల జపాన్ పర్యటన శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాకు భారతీయ కళానైపుణ్యానికి, జపాన్ సంస్కృతికి అద్దం పట్టేలా ఒక అపురూపమైన బహుమతిని అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విలువైన మూన్‌స్టోన్ (చంద్రకాంత శిల)తో తయారు చేసిన రామెన్ గిన్నెల సెట్‌ను, వెండి చాప్‌స్టిక్‌లను ఆయన బహూకరించారు. ఈ బహుమతిలో జపాన్ సంప్రదాయ ఆహార పద్ధతులైన దోన్‌బురి, సోబాలను స్ఫూర్తిగా తీసుకున్నారు. ఈ సెట్‌లో ఒక పెద్ద బ్రౌన్ మూన్‌స్టోన్ గిన్నె, నాలుగు చిన్న గిన్నెలు, వెండి చాప్‌స్టిక్‌లు ఉన్నాయి. ఈ గిన్నెల తయారీకి వాడిన మూన్‌స్టోన్‌ను ఆంధ్రప్రదేశ్ నుంచి సేకరించడం విశేషం. ప్రధాన గిన్నె కింద భాగంలో రాజస్థాన్‌కు చెందిన సంప్రదాయ 'పార్చిన్ కారీ' శైలిలో మక్రానా మార్బుల్‌పై రత్నాలతో అలంకరణ చేశారు. అలాగే, జపాన్ ప్రధాని భార్యకు మోదీ కశ్మీరీ పశ్మీనా శాలువాను బహూకరించారు.

లడఖ్‌లోని చాంగ్‌తాంగి మేక ఉన్నితో కశ్మీరీ చేనేత కళాకారులు తయారు చేసిన ఈ శాలువా ఎంతో ప్రసిద్ధి చెందింది. దీనితో పాటు పూలు, పక్షుల డిజైన్లతో కూడిన అందమైన పేపియర్‌మాచే బాక్స్‌ను కూడా అందించారు. ఈ బహుమతులు కశ్మీర్ వారసత్వానికి, కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తాయి. అంతేకాకుండా ప్రధానిమోడీ జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో కలిసి కలిసి టోక్యో నుంచి సెందాయ్ నగరానికి వెళ్లారు. ఈ ప్రయాణాన్ని ప్రధాని ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# మనిషి ఆవేశమే జనసేన

>> ఒడిదుడుకులు ఎదుర్కొని ఇంత ఎత్తుకు ఎదిగానని ఆయన చెప్పారు. 12 సంవత్సరాల తర్వాత తన పార్టీ, క్యాడర్ తలెత్తుకునేలా చేశానని ఆయన చెబుతూ పార్టీ ఆవిర్భావంలో కేవలం 150 మంది కార్యకర్తలు మాత్రమే ఉండే వారిని ఇప్పుడు 12 లక్షల మంది క్రియాశీలక సభ్యులతో పార్టీని నడిపిస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రత్యర్థి పార్టీ తనపై ఎన్ని కుట్రలు పండినప్పటికీ వాటిని తట్టుకొని బలం పెంచుకున్నానని పవన్ కళ్యాణ్ వివరించారు. కాలం, సహనం తన రాజకీయ ఎదుగుదలకు కారణమని అన్నారు. పార్టీని స్థాపించినప్పుడు తన పార్టీ గురించి దేశమంతా మాట్లాడుకుంటుందని అనుకోలేదని,కార్యకర్తలు, వీర మహిళలు,మేధావులు ఇచ్చిన ప్రోద్బలమే ఇందుకు కారణం అని పవన్ తెలియజేశారు. తుపాకీ పట్టుకుంటేనే సమాజం బాగుపడుతుంది అనుకోవటం సరికాదు. దానికి శాంతియుత మార్గాలు కూడా ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. గత పాలకుల చంపుతామని అనేకసార్లు తనను బెదిరించారు.

ఇప్పుడు వారిని ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పవన్ కళ్యాణ్ నొక్కి వక్కాణించారు.ప్రజల పట్ల అంకితభావం కలిగిన వారు మాత్రమే రాజకీయాలకు రావాలని అప్పుడే నాయకుల అవుతారని పవన్ చెబుతూ అలాంటి భావజాలం ఉన్నవారు ముందుకు వస్తే వారిని రాజకీయంగా ఎదిగేలా చేస్తానని చెప్పారు. నాయకులు కావాలనుకునేవారు ఇందుకు సిద్ధపడాలని పవన్ పిలుపునిచ్చారు. కాగా ఇకపై తాను సెంటర్ ఆఫీసులో కూర్చుని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులను మానిటర్ చేస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని వారిని ఎదుర్కొనేందుకే జనసేన పార్టీని స్థాపించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని, ఈ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని మనోహర్ సూచించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 450 కోట్ల రూపాయలతో ఋషి కొండపై ప్యాలస్ ను నిర్మించారని, ప్రజాధనం, పర్యావరణాన్ని నాశనం చేసి ఇంత భవంతిని నిర్మించటం అవసరమా అని మనోహర్ ప్రశ్నించారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో హూతీల ప్రధాని అహ్మద్ రహావీ హతం

>> వెల్లడించారు. ఇరాన్‌మద్దతు ఉన్న హూతీ తిరుగుబాటుదారులు గాజా యుద్ధంనేపథ్యంలో పాలస్తీనియన్లకు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులుచేస్తోంది.

ఎర్రసముద్రంలో వాణిజ్యనౌకలు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ సేనలు పలు సందర్భాల్లో యెమెన్‌లోని హూతీలస్థావరాలపై భీకరదాడులుచేసాయి.

31-08Pg3exHMNWJQET ONG VJA_31-08Pg3exHMNWJQET.qxd 8/31/2025 12:15 AM Page 1





## సామూహిక వినాయక నిమజ్జనాలను విజయవంతం చేద్దాం

### - తిరుపతిలో వినాయక కమిటీ ర్యాలీ

**తిరుపతి,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో వెయ్యికిపైగా కోలువు దీర్చిన వినాయకుని విగ్రహాలను ఐదవరోజు ఆదివారం (నేడు) సామూహిక నిమజ్జనం జరిపేందుకు వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ పిలుపునిచ్చింది. ఈ విగ్రహాల నిర్వాహకులు మండపాల నుండి నిర్ణీత సమయంలోనే ఊరేగింపుగా భజనలతో. భక్తిపాటలతో బయలుదేరాలని కోరారు. సామాహిక వినాయక విగ్రహాల నిమజ్జనం విజయవంతం చేయాలని కోరుతూ శనివారం తిరుపతిలో వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గోపీనాధరెడ్డి, భాస్కర్నాయుడు, నవీన్ కుమార్రెడ్డి, ఆర్సి మునికృష్ణ, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేశ్ స్వామి, చంగల్రాయలు, కస్పా పద్మనాభం, కెఎన్ రాజ తదితరులు నగరంలో మటటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

## నాగార్జున విశ్వవిద్యాలయంలో పబ్లిక్ పాలసీ కోర్సు దరఖాస్తుల గడువు పొడిగింపు

**విజయవాడ, ఆగస్టు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రవేశాల డైరెక్టర్ డా. పి. బ్రహ్మాజీ రావు ప్రకటించిన ప్రకారం, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎం.ఏ. పబ్లిక్ పాలసీ (బి.ఏ.+ఎం.ఏ.) కోర్సు కోసం దరఖాస్తుల సమర్పణకు గడువును 2025-26 విద్యాసంవత్సరానికి పొడిగించారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సమన్వయంలో అమలు అవుతున్న ఈ వినూత్న కార్యక్రమం, ఇంటర్మీడియేట్ (+2) అనంతరం సివిల్ సర్వీసెస్ (యు పి ఎస్ సి ), ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవ్వదలచిన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడింది. ఈ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులు పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్, సంబంధిత రంగాలలో గట్టి విద్యా పునాదిని అందిపుచ్చుకోవడంతోపాటు, సమకాలంలోనే పోటీ పరీక్షలకు కూడా సిద్ధమయ్యే అవకాశం పొందుతారు. పునః సవరించిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల సమర్పణకు లేట్ ఫీజు లేకుండా గడువు సెప్టెంబర్ 6, 2025 వరకు, రూ.1,000 లేట్ ఫీజుతో సెప్టెంబర్ 9, 2025 వరకు ఉంటుంది. ప్రవేశ పరీక్ష సెప్టెంబర్ 10, 2025 న నిర్వహించబడనుంది. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం 9030088685 నంబర్లలో సంప్రదించవచ్చు. మరిన్ని వివరాలకు ప్రవేశాల డైరెక్టర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు - 522510 ను సంప్రదించవచ్చు. విశ్వవిద్యాలయం ఫోన్లు 08632346171 / 08632346138, వెబ్సైట్/ ఇమెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చు.

## పదవీవిరమణకు ముందేఅనారోగ్యంతో టిటిడి ఎఇఒ మృతి

**తిరుపతి,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని కొలువులో సేవాభావంతో అంకితభావంగా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి, శేషజీవితాన్ని ఆనందంగా గడపాల్సిన ఓ టిటిడి ఉద్యోగి పదవీవిరమణకు రెండురోజులు ముందే అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ ఉదంతం శనివారం వెలుగుచూసింది. టిటిడిలో కపిల తీర్థం ఆలయంలో ఎఇఒగా కోనేటి సుబ్బరాజు విధులు నిర్వహిస్తున్నాడు. స్వామివారి పట్ల అచంచల భక్తివిశ్వాసాలు కలిగి ఉండేవాడు. భక్తుల పట్ల కూడా ఆయన మాటతీరు ఎంతో ఆప్యాయంగా ఉండేది. అంతేగాక ఆయన జీవితం కూడా నాటకరంగంలో ఎన్నో అద్భుతమైన ఘట్టాలు ప్రదర్శించాడు. కళాకారుడుగా కూడా ఉన్న సుబ్బరాజు రంగస్థలనటుడుగా ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలిచాడు. ఆయన చికిత్స పొందుతూ గురువారం రాత్రి అనారోగ్యంతో ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులుతెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబ సభ్యులు దహనక్రియలు నిర్వహించారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల కట్టడి



**- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన - డిజిపి హరీష్కుమార్ గుప్తా**

**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు సాంకేతికతను విని యోగించుకుని చాలావరకు నేరాలను కట్టడి చేయగలుగుతున్నారని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్గుప్త తెలిపారు. ప్రధానంగా విపరీత మవుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా పోలీసులు పనితీరు బావుందన్నారు. ప్రజలు సులభంగా మోసగాళ్ళ మాటలకు నమ్మి మోసపోతున్నారన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ మోసగాళ్ళకు చెక్పెట్టేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. రెండు రోజుల తిరుపతి,తిరుమల పర్య టనలో భాగంగా శని వారం ఉదయం డిజిపి హరీష్ కుమార్గుప్త శ్రీవారి ఆలయం లోనికి చేరు కున్నారు. ఆలయ మహ ద్వారం వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్రాజు, టిటిడి సివిఎస్ఒ మురళీ కృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐ విజయ కుమార్ స్వాగతం పలికారు. ఆలయం లోనికి చేరుకున్న డిజిపి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో ఇరవైరోజుల్లో మొదలుకా నున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, భక్తులకు సేవలపై సమీక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంతోనే పార్టీ బలోపేతం : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మార్గం చూపితేనే పార్టీ బలోపేతమవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాల ద్వారా స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వం దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాది తిరుగకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. విజయవాడ లోని భాజపా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదాధికారులు,మోరా చ రాష్ట్ర అధ్యక్షులు,అధికార ప్రతినిధులతో కార్యశాల నిర్వహించారు. 'పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించి...పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి.118 మన్కీ బాత్ కార్యక్రమాల్లో 40 సార్లు ఏపీ లోని అంశాలను మోడీ ప్రస్తావించారు. సారథ్యం యాత్రం 19 జిల్లాల్లో పూర్తయ్యింది. త్వరలో బాజపా అనుబంధ సంఘాలతోనూ నిర్వహిస్తాం. గాంధీ జయంతి రోజున స్వదేశీ వస్తు భాండాగార్ నిర్వహించాలి'అని పేర్కొన్నారు. తెలుగు భాషకు జీవం పోసిన వారిని మరొవద్దని,వారి సేవలు నేటి తరానికి తెలిసేలా తెలుగు భాష గొప్పతనాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ భాజపా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని పరిచయం చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు భూపతిరాజు శ్రీనివాసవర్మ,సత్యకుమార్ యాదవ్,దగ్గుపాటి పురంధరేశ్వరి,సోము వీర్రాజు,సి. ఆదినారాయణరెడ్డి,పార్థసారథి,ఈశ్వరరావు,దయాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు జరపాలి

### - భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి

**విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని టిడిపి ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖలో భూమిరెడ్డి కోరారు.గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లు భారీగా సొమ్ము దుర్వినియోగం జరిగిందన్నారు.వైఎస్సార్సీపీ మాజీ ఎంఎల్ఏ భూమన కరుణాకరరెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారిణి పాత్రల్ని వెలికి తీయాలంటూ సీఎంకు లేఖ రాశారు. జగన్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక టిడిఆర్ బాండ్ల కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. ఇందులో క్షేత్రస్థాయి నుంచి అప్పటి ముఖ్యమంత్రి జగన్ వరకు అవినీతి పాత్ర ఉందన్నారు.తిరుపతిలో జరిగిన కుంభకోణానికి ఓ సీనియర్ అధికారిణే కారణమని భూమన కరుణాకర్రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయాన్ని ప్రస్తావించారు.

# చేనేతకు చేయూత.. వస్త్ర వైభవానికి ప్రతీక

### -.సిల్క్ ఎక్స్పోను ప్రారంభించిన కేశినేని జానకీ లక్ష్మీ

### - భారతీయ కళాత్మక నైపుణ్యానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ వేదిక..

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సంప్రదాయాల్లో పట్టు వస్త్రాలు ప్రత్యేక ముద్రను సంతరించుకున్నాయని ప్రముఖ సామాజిక సేవకురాలు.విజయవాడ ఎంపీ సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ అన్నారుఎంతోమంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పో వేదికైందని, నేతన్నలే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని శేనకీ లక్ష్మీఅన్నారు. ఒంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన సిల్క్ ఎక్స్పోను శనివారం పార్లమెంటు సభ్యులు కేశినేని జానకీ లక్ష్మీ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం సభ ఆమె మాట్లాడుతూ వస్త్రాభిమానులను అలరించేలా ఏర్పాటుచేసిన ఎక్స్పోతో బెనారసి, పశ్చిమబెంగాల్ బొటిక్ ఐటెమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్కోట్ పటోలా, గద్వాల్, కళంకారి, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జాంధానీ.. ఇలా వివిధ కళాత్మక వస్త్రాలను ఒకే వేదికపై వినియోగదారులకు అ ం ద ు బా ట ు లో కి తీ సు కు ం రా వ డ ం అభినందనీయమన్నారు. దేశ వ్యాప్తంగా 14 వీవింగ్ క్లస్టర్ల పరిధిలోని కళాకారుల చేతిలో ర ూ ప ు ద ి ద ్ద క ు న ్న అత్యద్భుతమైన డిజైన్లకు ఈ ప్రదర్శన చిరునామాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ కమ్ సేల్ను నగర వస్త్ర ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పో నిర్వాహకులు, సెంట్రల్ సిల్క్ బోర్డు విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ గ్యాలరీ సెప్టెంబర్ 2వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని.. ఈ ప్రదర్శనకు పెద్దఎత్తున వస్త్ర ప్రియులు వస్తున్నారని.. 100 శాతం చేనేత వస్త్ర ఉత్పత్తులకు ఇది వేదిక అని తెలిపారు. వివాహాలు, దసరా, దీపావళి వంటి పండగల నేపథ్యంలో ఈ ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో ఒక్కో ప్రాంత కళాకారులది ఒక్కో అద్భుత శైలి అని.. అన్ని ప్రాంతాల కళాకారుల చేతిలో తయారైన వస్త్రాలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా ఆయా ప్రాంతాల నేత కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వస్త్ర ప్రియులకు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇలాంటి వస్త్రాలకు మద్దతివ్వడం ద్వారా మన ఘన చేనేత వైభవాన్ని భావి తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు వీలవుతుందని వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్పో బ్రాండ్ అంబాసిడర్ పి.దీపిక, మహిళా పారిశ్రామికవేత్త సజ్జా మంజుల పాల్గొన్నారు.



సిల్క్ ఎక్స్పోను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కేశినేని జానకీ లక్ష్మీ

# పెరుగుతున్న శివయ్య హుండీల రాబడి



**శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల రాబడి పెరుగు తుంది.ఈ నేపథ్యంలో ఆగస్టు నెల లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించారు.నెల రోజులకు హుండీల ద్వారా వచ్చిన కానుకలను యూనియన్బ్యాంకు సహాయంతో ఇఓ డి.బాపిరెడ్డి,డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్రెడ్డిల పర్యవేక్షణలో మందుకొట్టు మండపం లో లెక్కించారు. నగదు రూపంలో రూ.1,82,17,085లు వచ్చినట్లు ప్రకటించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు ఉపయోగించే వెండి నాగపడగల రూపంలో 510. 600 కిలోలు వచ్చినట్లు ప్రకటించారు. అలాగే అమెరికాకు చెందిన డాలర్లు 65 మలేషియా కరెన్సి 119 నోట్లు, ఖత్తర్కు చెందిన నోట్లు 30,కెనాడాకుచెంది నకరెన్సి 19న ఓట్లు ఇతర దేశాలకు చెందిన 32 వెరసి 265 నోట్లు వచ్చినట్లు వివరించారు.లెక్కింపులను ఎఇఓలు విద్యాసాగర్రెడ్డి, లోకేష్రెడ్డి,హేమామాలిని, రవి, శ్రీహరి, నాగభూషణంయాదవ్, విజయ సారధి, లావణ్య సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని ఇఓ బాపిరెడ్డి వివరించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చే వారిలో 60శాతం వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్నారన్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు సత్వర,సుదర్శనం ఏర్పాటు చేస్తున్నామన్నారు.బస సదుపాయాలతో పాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని ఇఓ బాపిరెడ్డి వివరించారు. రాబోవు రోజులు ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తిరుమల తరహాలో తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఓ బాపిరెడ్డి వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుప్పావై ఉపన్యాసాలకు ఆహ్వానం



**తిరుమల,ఆగస్టు 30ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో టిటిడి దేశంలోని వివిధ అనుబంధ ఆలయాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు వైష్ణవ సిద్ధాంతం తెలిసిన పండితుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. అంగీకారపత్రాలు కూడా అందజేయాలని తెలిపింది. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 1వతేదీ నుండి 30వతేదీ సాయంత్రం లోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు,టిటిడి తిరుపతి"అనే చిరునామాకు దరఖాస్తులు, అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు ప్రాజెక్టు కార్యాలయం 9676120226, 8978734947 నంబర్లద్వారా సంప్రదించాలని టిటిడి తెలిపింది.

## గోవిందుని దర్శనంతో సకల శుభాలు : ప్రముఖులు



**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటజ్యోతిర్మయి కుటుంబంతో కలసి, పుదుచ్చేరి డిజిపి షాలినీసింగ్ దంపతులు,ఎంఎల్సి కల్యాణి విఐపి బ్రేక్ సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్ డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా 466 బార్ల కేటాయింపు

**విజయవాడ, ఆగస్టు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో కొత్త బార్ పాలసీ 2025-28 ప్రకారం 466 బార్లకు (388 ఓపెన్ + 78 రిజర్వ్) డ్రా ఆఫ్ లాట్స్ శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయి, ఎంపికైన వారికి సమాచారం అందించబడింది. అయితే 37 ఓపెన్ బార్లు, 3 రిజర్వ్ బార్లకు నాలుగు కన్నా తక్కువ దరఖాస్తులు మాత్రమే రావడంతో, వీటికి దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 1, 2025 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. ఈ బార్లకు డ్రా ఆఫ్ లాట్స్ సెప్టెంబర్ 2, 2025 ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నారు. దరఖాస్తులు రాని బార్లకు తిరిగి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే బార్ పాలసీని ప్రకటించి, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 924 బార్లను కేటాయించింది. అందులో ఓపెన్ కేటగిరీకి 840, రిజర్వ్ కేటగిరీ (గీత్ కులాలకు)కి 84 బార్లు కేటాయించారు. బార్ల కేటాయింపును పారదర్శకత కోసం లాటరీ విధానం ద్వారానే చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారులు ఓపెన్ కేటగిరీకి ఆగస్టు 18, 2025న, రిజర్వ్ కేటగిరీకి ఆగస్టు 20, 2025న గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించారు. దరఖాస్తుల స్వీకరణ గడువును ఆగస్టు 29, 2025 వరకు నిర్ణయించారు. ఆ గడువు నాటికి ఓపెన్ కేటగిరీకి 1,698, రిజర్వ్ కేటగిరీకి 567 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఓపెన్ కేటగిరీలో 388 బార్లకు 1,657, రిజర్వ్ కేటగిరీలో 78 బార్లకు 564 దరఖాస్తులు సరైనవిగా తేలి, డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించడానికి అర్హత పొందాయి.

జిల్లావారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి: అనంతపురం 12, అన్నమయ్య 8, బాపట్ల 4, చిత్తూరు 5, అంబేద్కర్ కోనసీమ 1, తూర్పు గోదావరి 9, ఎలూరు 10, గుంటూరు 52, కాకినాడ 4, కృష్ణా 30, కర్నూలు 19, నంద్యాల 18, నెల్లూరు 19, శ్రీ సత్యసాయి 7, శ్రీకాకుళం 21, తిరుపతి 26, విశాఖపట్నం 72, విజయనగరం 14, పశ్చిమ గోదావరి 18, వైఎస్ఆర్ కడప 14.కేటాయించారు.

## మరో 4వేల మంది యాత్రికులకు అన్ని హంగులతో వేంకటాద్రి నిలయం వసతి

### - బ్రహ్మోత్సవాలకు పిఎసి 5 అందుబాటులోకి

### - టిటిడి ఛైర్మన్ నాయుడు, అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,ఆగస్టు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు అదనంగా మరో 4వేలమందికి వసతి కల్పించేందుకు పిఎసి 5(యాత్రికుల వసతి సముదాయం) వేంకటాద్రి నిలయం సిద్ధమైంది. ఈ వసతి సముదాయం భవనంలో దాదాపు ఐదువేలమంది వరకు సర్దుబాటు చేసుకునే దిశగా విశాలమైన హాళ్ళు, చంటి పిల్లలకు పాలుత్రాగించే ప్రత్యేక గదులు, అన్నప్రసాద వితరణ కేంద్రం ఉన్నాయి. శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తులకు వేంకటాద్రి నిలయం యాత్రికుల ఉచిత సముదాయం అందుబాటులోకి రానుంది. ఈ భవనాన్ని శనివారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నాయుడు మాట్లాడుతూ వేంకటాద్రి నిలయం యాత్రికుల ఉచిత సముదాయం తుదిదశ పనులు జరుగుతున్నాయన్నారు. 102కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అంతస్థులు ఉచిత సముదాయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. 2018లో అప్పటి టిటిడి బోర్డు నిర్ణయం మేరకు పిఎసి 5 నిర్మాణంపై నిర్ణయం తీసుకుని ఈ పనులు సాగాయన్నారు. ఇందులో 2,500మంది యాత్రికులకు అదనంగా వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. మరో వెయ్యిమంది వరకు సర్దుబాటు చేసుకునేలా విశాలమైన హాళ్ళు, డార్మిటరీలు, లాకర్లు ఉన్నాయన్నారు. 216 మరుగుదొడ్లు, 216 స్నానపు గదులు, రెండు కల్యాణకట్టలు, జలప్రసాదాలు, ప్రథమచికిత్సా కేంద్రాలు, అన్నప్రసాద భవనం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తిరుమలలో 45వేలమంది భక్తులకు మాత్రమే వసతి సదుపాయం కల్పించే వీలుందన్నారు. వేంకటాద్రినిలయం అందుబాటులోకి వస్తే 3వేలమంది వరకు భక్తులు ఇక్కడ విశ్రాంతి,వసతి పొందే వీలుకలుగుతుందన్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు ,భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఎంతో అద్భుతంగా ఈ భవనం నిర్మాణం చేపట్టారన్నారు. అనంతరం పిఎసి 5లోని మరుగుదొడ్లు, గదులు, లాకర్లను, కల్యాణకట్టలను స్వయంగా ఛైర్మన్ నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, శ్రీనివాసరావు, సుధాకర్, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, సోమన్నారాయణ, డిఇ చంద్రశేఖర్,, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒ సురేంద్ర ఉన్నారు.

## వైద్యఆరోగ్యశాఖలో సివిల్ సర్జన్ స్పెషలిస్టులకు పదోన్నతులు

**విజయవాడ, ఆగస్టు 30.ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యఆరోగ్యశాఖలో సివిల్ సర్జిన్ స్పెషలిస్టులకు పదోన్నతులను ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. 2024- 25 ప్యానల్ ఇయర్కు సంబంధించి ఈ నిర్ణయం ఏపీ ప్రభుత్వం తీసుకుంది.ప్రస్తుతం నెల్లూరు జిల్లా రాపూర్ సీహెచ్ సీ లో పనిచేస్తున్న డాక్టర్ వి సరస్వతిని నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా ఏహెచ్ కు బదిలీ చేశారు. డాక్టర్ ఎం ఉషాబాలను ఎంసిహెచ్ ఒంగోలు నుంచి, ఏహెచ్ కావలి నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. డాక్టర్ ఎన్ శైలజను ఏహెచ్ ధర్మవరం అనంతపురం నుంచి, ఏహెచ్ ఎమ్మిగనూరు కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు. డాక్టర్ ఎన్ వనజ కుమారిని సిహెచ్సి ఏళేశ్వరం ఈస్ట్ గోదావరి నుంచి, ఏహెచ్ రంపచోడవరంకు బదిలీ చేశారు. ఆర్డర్ అందుకున్న పదిహేను రోజుల్లోగా ఆయా స్థానాల్లో జాయిన్ కావాలని ఆదేశిస్తూ వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు వైద్యారోగ్య శాఖలో దీర్ఘకాలం పదోన్నతికి నోచుకోని డిప్యూటీ డైరెక్టర్లకు సైతం ఎట్టకేలకు ప్రమోషన్ లభించింది. సర్వీసు నియమాల ప్రకారం రెండేళ్లు డీడీగా పనిచేసిన వారు జాయింట్ డైరెక్టర్గా పదోన్నతికి అర్హులు. అయినా, డిపిహెచ్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు డిప్యూటీ డైరెక్టర్లు 18 నుండి 20 సంవత్సరాలుగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారు. మరో ఇద్దరు 11 సంవత్సరాలకు పైగా నిరీక్షిస్తున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జోక్యంతో వారికి ప్రమోషన్ లభించగా ఆ ఏడుగురికి మంత్రి పోస్టింగులిచ్చారు. పదోన్నతి పొందిన వీరు ప్రస్తుత స్థానాల్లోనే జేడీలుగా కొనసాగుతారు. మందుల నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లకు పదోన్నతిపై జాయింట్ డైరెక్టర్లుగా మంత్రి పోస్టింగులిచ్చారు. రాజాభానును హెడ్ క్వార్టర్స్లోనూ, పాండురంగ ప్రసాద్ను విశాఖపట్నంలోనూ పోస్ట్ చేశారు. ఐఎస్ అధికారుల బదిలీ ఏపీలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బిసి మహిళకు సబ్ కోటా ఇస్తూ మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ చేయాలి: కేశన శంకరరావు

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బిసి మహిళలకు సబ్కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టం సవరించిన తర్వాత మాత్రమే అమలు చేయాలని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ తదితర మహిళానేతలు విశాకలో విఎంసి కార్యాలయం వద్ద వున్న గాంధిబొమ్మ దగ్గర నిరాహార దీక్షను ఒక్కరోజు చేపట్టి నిరసన చేశారు. ఈ సందర భ్ంగా కేసన మాట్లాడుతూ గత 30 ఏళ్ళుగా మహిళా రిజర్వేషన్ బిల్లు అటకెక్కించారని మండిపడ్డారు. ఎట్టకేలకు మోడీ ప్రభుత్వం 33 శాతంతో మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించారని హర్షం వ్యక్తం చేశారు. కానీ ఓబిసి మహిళలకు ఉప కోటా కేటాయించలేదని మండిపడ్డారు.



బిసి మహిళలకు సబ్కోటా రిజర్వేషన్లివ్వాలని నిరసన చేస్తున్న దృశ్యం

ఈ యేడు ప్రకృతి వైపరీత్యం కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల పంట నీట మునిగి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా వివిధ రకాల చేతికి వచ్చిన పంటలు నీటి పాలుకాగా, తాజాగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్న, అరటి, మిర్చి వంటి పంటలకు నష్టం వాటిల్లింది. నీరు నిలిచిపోవడం, వరదలతో పంటలు కొట్టుకుపోవడం, పొలాల్లో ఇసుక మేటలు వేయడం వంటి కారణాలతో రైతులు అపార నష్టాన్ని ఎదుర్కొంటున్నారు.



రెండు రాష్ట్రాల్లో గత నాలుగు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడ్డాయి. భారీ వర్షాలతో రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లాయి. కొన్నిచోట్ల కట్టలు తెగిపోయి. దీంతో చెరువులు, వాగులు, వంకలు పొంగిఊరిమీద, పొలాల మీద, చేపల చెరువుల మీద పడ్డాయి. ఎక్కడికక్కడ వరదనీటిలో పంటలు కొట్టుకుపోయాయి. పలుచోట్ల పంటపొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో వేలాది మంది రైతులకు తీరని నష్టం మిగిలింది. పొలాల్లోనే నీళ్లు నిలవడంతో పంటలు మురిగిపోయే పరిస్థితి ఏర్పడింది. దెబ్బతిన్నపంటలో ప్రధానంగా వరి, పత్తి, కూరగాయల తోటలు అత్యధికంగా ఉన్నాయి. పత్తిపూత దశలో ఉండటం, వరినాట్లు పూర్తయిన నేపథ్యంలో వర్షాలు, వరదల ప్రభావం వీటిపైతీవ్రంగా చూపించాయి. పత్తి కాత దశలో ఉండగా, పెసర చేన్లు చాలావరకూ చివరి దశలో ఉన్నాయి.

# పంటలు వరదపాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వర్ష బీభత్సం అన్నదాతకు అపారనష్టాన్ని మిగిల్చింది. ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నాటి నుంచి నాలుగు దఫాలుగా వర్షాల కారణంగా పంటలు నీట మునగగా, రైతులకు తీరని నష్టం వాటిల్లింది. తెలంగాణలో వరదల నేపథ్యంలో వివిధ జిల్లాల్లో 12 మంది మృత్యువాతపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.10 లక్షల ఎకరాల్లోని పంటలకు నష్టం జరిగినట్టు తెలుస్తున్నది. దీంతో వేలాది మంది రైతులకు తీరని నష్టంమిగిలింది. ఇందులో 1.80 లక్షల ఎకరాల్లోని పత్తిచేలు నీట మునిగాయి. అలాగే మరో 1.30 లక్షల ఎకరాల్లో వరిచేలు వరద ముంపునకు గురైంది. రాష్ట్రంలోని మెదక్, సంగారెడ్డి, నల్లగొండ, కొత్తగూడెం, జనగాం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట్, ములుగు, ఖమ్మం, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, హన్మకొండ తదితరజిల్లాల్లో అత్యధికంగా పంటలు నీట మునిగాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోనే 5 లక్షలకు పైగా ఎకరాల్లో పంట నీట మునిగినట్లు అంచనా వేస్తున్నారు. భారీ వరదలు ప్రవహించడంతో పొలాల్లో ఇసుక మేటలు వేసింది. పొలాల్లోనే నీళ్లు నిలవడంతో పంటలు మురిగిపోయే పరిస్థితి ఏర్పడింది. కామారెడ్డి, నిర్మల్, సిద్దిపేట జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో పంటలు నామారూపాల్లేకుండా పోయాయి. ఎక్కడ చూసినా పంటపొలాల్లో నీళ్లు, ఇసుక దిబ్బలే కనిపిస్తున్నాయి. భారీ వరదలకు చాలాచోట్ల పంట కొట్టుకుపోయింది. వర్షాలతో పూతకొచ్చిన పత్తి పాడైపోతున్నది. మిగిలిన పంట చేలల్లో రోజుల తరబడి వర్షపు నీరు నిలిచి, పత్తి ఎర్రబారి దిగుబడి తగ్గుతుంది. వర్షాలు మరికొన్ని రోజులు వస్తే పంటపై గులాబీ పురుగు సోకే ప్రమాదం ఉంది. ఓవైపు వర్షాలు, మరోవైపు గులాబీ పురుగుతో పత్తి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిర్మల్‌జిల్లాలోని ముజ్గి, తాంశ, చిట్యాల్ మంజులాపూర్ శివారులో దాదాపు 100 ఎకరాల వరకు వరిపంట నీట మునిగింది. అలాగేసోన్ మండలం కడ్తాల్‌లో స్వర్ణ వాగు ఉప్పొంగడంతో పొలాల్లోకి భారీగా వరద నీరు చేరుకున్నది. కుంటాల మండలంలోని వెంకూర్ శివారులో పత్తి, సోయా పంటలు పూర్తిగా నీట మునిగాయి. జిల్లాలో చాలాచోట్ల వరితో పాటు, పత్తి, సోయా, మక్క పంటలు నీట మునిగాయి. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో వరద నీటితో వందలాది ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. భూపాలపల్లి జిల్లాలోని మోరంచవాగు పరీవాహక ప్రాంత పంట పొలాలన్నీ వరదనీటిలోనే మునిగాయి. పలిమెల మండలం లెంకలగడ్డలో వేసిన ఎకరం మిరపనారు కొట్టుకుపోయింది. ఖమ్మం జిల్లాలోని పెద్ద చెరువు కింద



పంట పొలాలన్నీ పూర్తిగా నీటమునిగాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 15,686ఎకరాల్లో పంటల నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. సంగారెడ్డి జిల్లాలో 2,000 ఎకరాలు, మెదక్‌లో 6,341 ఎకరాలు, సిద్దిపేటలో 7,345 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. చిన్నశంకరంపేట శివారులో పంట పొలాలు పూర్తిగా నీట ముగినిగాయి. నిజాంసాగర్ దిగువ అనేక గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. నందిగామలోని పౌల్ట్రీ ఫాంలో 10వేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. మంచిర్యాల జిల్లాలో నాట్ల దశలో ఉన్న వరి వరదల్లో కొట్టుకు పోగా, ఏపుగా పెరుగుతున్న పత్తిపంట పూర్తిగా నీట మునిగింది. వికారాబాద్ జిల్లాలో 7,781 మంది రైతులకు చెందిన 13,126 ఎకరాల్లో పంటలు వరదపాలయ్యాయి. భీమిని, తాండూరు, మందమర్రి, నెన్నెల, వేమనపల్లి, కన్నెపల్లి, కోటపల్లి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, కాసిపేట, హాజీపూర్, చెన్నూరు, జైపూరు, జన్నారం మండలాల్లో 3,215 మంది రైతులకు చెందిన 4,964 ఎకరాల వరి పంట నీటమునగగా, 4,538 మంది రైతులకు చెందిన 8,107 ఎకరాల పత్తి చేలలో నీరు నిలిచింది. అలాగే 13 మంది రైతులకు చెందిన 35 ఎకరాల మిర్చి, 15 మందికి చెందిన 20 ఎకరాల కూరగాయల సాగు సైతం వర్షార్పణం అయింది. వర్షాల కారణంగా వరికి ఎకరాకు రూ.10వేల చొప్పున రూ.4,96,40,000 నష్టం వాటిల్లగా, పత్తి పంటకు ఎకరాకు రూ.15వేల చొప్పున మొత్తం రూ.12 కోట్ల 16లక్షల 5వేలవరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఒక్క పాత మంచిర్యాలలోనే సుమారు 100ఎకరాలకుపైగా పత్తి పంట నీట మునిగింది. అయితే ప్రభుత్వం అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం తెలంగాణలో 2.20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కామారెడ్డిలో 77 వేల ఎకరాలు నష్టపోయినట్లు గుర్తించారు. ఆగస్టు నెలలో కురిసిన భారీవర్షాలు రాష్ట్రవ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. మొత్తం 28 జిల్లాల్లో 2.20లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 1.43,304 మంది రైతులు నష్టపోయా అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77,394 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23,169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21,276 ఎకరాలు, నిజామాబాద్‌లో 18,417 ఎకరాలు, ఆసిఫాబాద్ జిల్లాలో 15,317ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల, ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల, పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్‌నగర్, ములుగు, సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి. పంట పొలాల్లో ఇసుక మేట వేసింది. జిల్లాల వారీగా చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09లక్షల ఎకరాల వరి నీటమునిగింది. పత్తి 60వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మొక్కజొన్న 16వేల ఎకరాలు, వేరుశనగ 20వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయి. పంట నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. కేంద్ర సాయంతో పాటు, రాష్ట్రప్రభుత్వం కూడా కొంత కలిపి రైతులకు సాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి, విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాలను వర్షాలు వణికించాయి. వాగులు, వంకలు పోటెత్తుతున్నాయి. ప్రమాదకర ప్రవాహాలకు అనేకగ్రామాల మధ్యరాకపోకలు స్తంభించాయి. పంటలు నీటమునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుంటూరు, విజయవాడ నగరాల్లోని ప్రధాన రహదారులపై 2 అడుగులకుపైగా నీరు ప్రవహించింది. భారీవర్షాల దృష్ట్యాపల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మునిగిన లోతట్టు ప్రాంతాలు వర్షాలకు ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. 3వంతెనల మార్గం, కంకరగుంట, ఆర్‌యూబీ వంతెన మార్గాల్లో నీరు నిలిచి ట్రాఫిక్ స్తంభించింది. శంకర విలాస్‌వంతెన కూల్చివేత వల్లరాకపోకలు లేక జనం అవస్థలు పడ్డారు. నగరంలోని అనేక లోతట్టు ప్రాంతాలు, శివారు కాలనీలను వరద ముంచెత్తింది. ఏటీఅగ్రహారం, చుట్టుగుంట, శ్రీరామ్‌నగర్, హనుమాన్ నగర్ కాలనీ వాసులు ముంపులో చిక్కుకున్నారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, రైతుబజార్‌లోకి నాలుగు అడుగుల మేర నీరుచేరింది. ఇక జిల్లాలోని తుళ్లూరు మండలం పెద పరిమివద్ద కోటేళ్లవాగు పొంగి పెదపరిమి తుళ్లూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాలడుగులో పొలాలు తటాకాలను తలపిస్తున్నాయి. నల్లపాడులో రైతుల రెక్కలకష్టం నీటిముని గింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల్లో పొలాల్లోకి వరదచేరింది. పొన్నూరు నియోజకవర్గంలోనూ వర్షం వణికించింది. వర్షాలకు యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు. బాపట్లజిల్లాలోనూ విస్తారంగా వర్షాలు కురిశాయి. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల్లో పొలాలు చెరువులుగా మారాయి. కొమ్మమూరు కాల్వకు భారీగా వరద వచ్చింది. ●

---

నేస్త్రం
పశ్చిమ బెంగాల్

# మరో 'వంగ' సమరం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలొస్తున్నాయనుకునేసరికి ఏ పార్టీకైనా గుర్తుకు వచ్చేది ఓటరే. ఎంత రాజకీయమైనా ఆ ఓటరు చుట్టూనే తిరుగుతూంటుంది. ఓటు, ఓటరు అనే రెండు మాటలే వేద మంత్రంలా వినిపిస్తూంటాయి. బీహార్‌లో దృశ్యం చూస్తే అన్ని రాజకీయ పార్టీలు ఎలా ఓటు చుట్టూ తిరుగుతున్నాయో బాగా అర్థమవుతుంది. కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీఓటరు అధికార యాత్ర నిర్వహిస్తూ అధికార ఎన్డీయే గుండెల్లో గుబులు పుట్టిస్తుంటే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా అదే రాగం అందుకొని తాము కూడా ఓటరు చైతన్య యాత్రలు నిర్వహిస్తామంటూ ప్రకటించడం ఇప్పుడు సంచలనాత్మకంగా మారింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు మరో రెండు నెలల్లో జరుగబోతుండగా, బెంగాల్‌లో వచ్చే సంవత్సరం మధ్యలో జరుగనున్నాయి. ఇంకా తగినంత వ్యవధిఉన్నా, గతవారం సిఇసి తీసుకొన్న ఓ చర్య ఆమె తక్షణమే ఆందోళన ప్రకటించేట్లు చేసిందనిపిస్తుంది. అందుకే ఓటర్లలో 'చైతన్యం' కోసం మమత ఇప్పటినుంచే నడుం బిగించినట్లు కనిపిస్తుంది. బీహార్‌కు, బెంగాల్‌కు మధ్య తేడాలు చాలానే ఉన్నాయి. అక్కడ బిజెపిపై విపక్ష కాంగ్రెస్ తిరగబడుతోంది. ఇక్కడ బిజెపిపై అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) సమరశంఖం పూరిస్తోంది. అందువల్ల యుద్ధం ఒకేలా కనిపించినా, విధానాల్లో వ్యత్యాసం ఉంటుంది. అక్కడ సిఎం నితీశ్‌కుమార్ నాయకత్వంలోని జెడి(యు)నే గాక ఎన్డీయే కూటమిని అధికారం నుంచి తొలగించి ఈసారి ఎలాగైనా కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడానికి రాహుల్ ముమ్మరంగానే ప్రయత్నిస్తున్నారు. బెంగాల్‌లో బిజెపి అధికారంలో లేదు కనుక, ప్రధాన విపక్షంగా ఉన్న ఆ పార్టీ ముందుకు రాకుండా కళ్లెం వేయడానికి అధికార టిఎంసితరఫున సాక్షాత్తు మమతే బరిలోకి దిగు తున్నారు. 'అవాస్తవిక ఓటర్ల'ను జాబితాలనుంచి తొలగించడానికి 500 టీమ్‌లను రాష్ట్రానికిసిఇసి పంపిస్తున్నదని తెలియగానే బిజెపి కుట్రను ఎదుర్కొనడానికి ఆమె ఈ వ్యూహం రూపొందిం చినట్లు కనబడుతోంది. బీహార్‌లో రాహుల్ నిర్వ హిస్తున్న ఓటరు అధికార యాత్ర ప్రభావం గణ నీయంగానే కనిపిస్తుండడంతో మమత కూడా అదే తరహా యాత్ర జరుపనున్నారనే విషయం దీనితో స్పష్టమవుతోంది. టిఎంసి విద్యార్థి విభాగం 'తృణమూల్ ఛాత్ర పరిషత్' స్థాపక దినోత్సవం సందర్భంగా గత గురువారం (28, ఆగస్టు) ఆమె ఈ ప్రకటన చేస్తూ బిజెపి కుట్రలు తమ రాష్ట్రంలో సాగనివ్వబో మంటూ ప్రతిజ్ఞ కూడా చేశారు. నిజానికి బీహార్ లో మాదిరే పశ్చిమ బెం గాల్ లోను 'అక్రమ ఓట ర్లు' అధికంగానే ఉన్నారనే ఆరోపణలున్నాయి.



మమతా బెనర్జీ

రోహింగ్యాలు, అఫ్గాన్, బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన వారు బెంగాల్ లో అక్రమ ఓటర్లుగా చెలామణి అవుతున్నారని ఇసి గతంలోనే చెప్పింది. అందుకే బీహార్ తరహాలో ఇక్కడ కూడా 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నిర్వహించాలని ఇసి నిర్ణయించింది. బీహార్‌లో 'సర్'ద్వారా దాదాపు 65లక్షల అక్రమ ఓటర్లను తొలగించినట్లు ఇసి ప్రకటించగానే బెంగాల్ ముఖ్యమంత్రిలో ఆందోళన మొదలైంది. బీహార్ ఓటర్ల తొలగింపు వివాదం సుప్రీం కోర్టు దాకా వెళ్లడం, తొలగించిన ఓటర్ల జాబితాను ఇసి ప్రకటించడం జరిగాయి. ఆ వివాదం ఇంకా రగులుతూనే ఉంది. 'బల ప్రయోగంతో మాత్రమే ఎవరూ విజయం సాధించలేరు. మీ సీక్రెట్లను మేమూ బహిర్గతం చేస్తా'మంటూ మమత గత వారం సమావేశంలో ఓ సవాల్ కూడా విసిరారు. 'ప్రజల ఆశీస్సులతో మేం అధికారం లోకి వచ్చాం, కుట్రలు చేసి కాదు' అంటూ నిశితంగానే విమర్శించారు. 'బిజెపికి లాలీపాప్ లామారితే ఇసి ఉనికే ప్రశ్నార్థకమవుతుంది' అంటూఎన్నికల సంఘానికి ఓ హెచ్చరిక కూడా విసిరారు. ఇదంతా చూస్తుంటే రానున్న ఎన్నికలకు ఆమె సమర భేరి మోగించినట్లుగానే స్పష్టమవుతుంది. బీహార్‌లో 'ఓట్ల చోరీ'కి పాల్పడుతున్న బిజెపి ఆటలు బెంగాల్‌లో సాగనివ్వబోమంటూ మరో చురక వేశారు. బీహార్, బెంగాల్‌లో కనిపిస్తున్న అలజడే తమిళనాడులో కూడా దర్శనమిస్తోంది. తమ రాష్ట్రంలో కూడా ఓట్లను కొల్లగొట్టడానికి బిజెపి కుట్రలు పన్నుతున్నదనీ, ఆ పార్టీ ఆట కట్టించడానికి తమ వద్ద భారీ వ్యూహాలే ఉన్నాయనీ అక్కడి సిఎం స్టాలిన్ కూడా పది రోజుల క్రితమే ప్రకటించారు. తమిళనాట కూడా వచ్చే సంవత్సరమే ఎన్నికలు జరుగనున్నాయి. బీహార్‌లో 'సర్'ను ప్రయోగించిన సిఇసి బెంగాల్‌తో పాటు తమిళనాడుపై కూడా ఆ అస్త్రాన్ని ప్రయోగించనుండడంతో అక్కడా ఆందోళనకర పరిస్థితే నెలకొని ఉంది. సర్ నిర్వహణ కోసం ఎలోక్టరల్ రిజిస్ట్రేషన్ అధికారులను (ఇఆర్ఒ) నియమించాలంటూ రాష్ట్రఎన్నికల సంఘానికి సిఇసి గతవారమే ఆదేశాలిచ్చింది. అయితే ఇఆర్ఒలను రాష్ట్రసిఎస్ ఆదేశాల మేరకు నియమించవలసి ఉంటుంది. కానీ సిఎస్ సాధారణంగా ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే నడుచుకుంటూ ఉంటారు గనుక బెంగాల్‌లో ఈ'ఓటరు వడపోత' కార్యక్రమం ఏ మేరకు ప్రశాంతంగా సాగుతుందో చూడవలసి ఉంది. బీహార్‌లో ఉన్నది 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం గనుక సిఇసి ఆదేశాల మేరకు తేలికగానే 'సర్' నిర్వహించారు. కానీ బెంగాల్‌లో అధికారంలో ఉన్నది బిజెపికి వ్యతిరేకమైన టిఎంసి ప్రభుత్వం గనుక సర్ నిర్వహణ ఎలా కొనసాగుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైపెచ్చు ముఖ్యమంత్రి స్వయంగా ఓటరు చైతన్య యాత్ర ప్రకటించడంతో సిఇసి ఆదేశాలు ఎంత వరకు పూర్తిగా అమలవుతాయనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల వేళ అధికారుల బదలీలు కూడా ఎక్కువగానే జరుగుతూంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 'సమన్వయం' ఉంటే అవన్నీ తేలికే. లేనిచోట రోజూ ఉప్పు, నిప్పులా వాతావరణం మారిపోతుంది. మమత గతవారం ప్రకటించిన 'సమరం' ఎటు తిరుగుతుందో చూడాలి. ●

---

నేస్త్రం
అమెరికా

# ఇక నేనే అధ్యక్షుణ్ణి!

**గన్ని మోహన్**

ఓ పక్క సుంకాలతో ప్రపంచ దేశాలను వణికిస్తున్న ట్రంప్ మరోవైపునుంచి నోబెల్ శాంతి పురస్కారం కోసం లాబీయింగ్‌ల వంటి వాటితో అత్యంత బిజీగా గడుపుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నట్లుగానే ఆయన వారసుడొచ్చేసాడు. 78 ఏళ్ల ఏడునెలల వయసులో ఉన్న ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అంటే తాను ముద్దుగా పిలుచుకునే 'మాగా' సాధనకు తన వారసుడిగా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ పనిచేస్తారని ప్రకటించినట్లుగానే ఆమెరికా వైస్ ఇప్పుడు అవసరమైతే అధ్యక్షపదవి చేపడతానంటూ బహిరంగంగానే ప్రకటించేసారు. దీనికంతటికీ కారణం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉందని, ఆయనకు సిరల వ్యాధి ఉందని, తరచూ కరచాలనాలు చేయడంవల్లనే వచ్చిందని చెపుతున్నా వృద్ధాప్యసమస్యలు కూడా ట్రంప్‌ను చుట్టుముడుతున్నట్లు తెలుస్తోంది. అయినా ఇప్పటికీ ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, శ్వేతసౌధంలో వచ్చిన సంస్కరణలు తనకు ముచ్చటేసాయని చెప్పిన యుఎస్ వైస్‌జెడివాన్స్ అత్యవసరం అయితే అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కూడా వెనుకాడనని చెప్పడాన్ని చూస్తుంటే గ్రాండ్ ఓల్డ్ పార్టీ (జిఒపి) రిపబ్లికన్లలో ఇపుడు నాయకత్వ మార్పుపైనా చర్చలుజరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ట్రంప్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వాన్స్ తదనంతరం ఆయనకు వీరవిధేయుడిగా మారిపోయారు. పైగా అక్కడి ఆంగ్లమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారని, ఆయనతో కలిసి పనిచేసేవాళ్లు ఆయనకంటే చిన్నవారేనని చెపుతూ అందరికంటే ఎక్కువ సేపుపనిచేసే ట్రంప్ అందరికంటే ముందే నిద్ర లేచి పనుల్లో నిమగ్నం అయిపోతారన్నారు. ఏదేని అనుకోని భయంకర విషాదం చోటుచేసుకుంటే అధ్యక్షపదవిలోకి వచ్చేందుకు తాను సిద్ధమేనని స్పష్టంచేసారు. అమెరికా చరిత్రలో 41 ఏళ్ల పిన్నవయసులోనే 50వ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వాన్స్‌లో ఆ నాయకత్వ లక్షణాలు కూడా పుష్కలంగానే ఉన్నాయని చెప్పవచ్చు. దీనికంతటికీ కారణం దక్షిణకొరియా అధ్యక్షుడు లీజే మ్యూంగ్‌తో చర్చలు జరిగిన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ చేతికి పెద్ద గాయం కనిపించింది. దీనితో ప్రపంచ మీడియా ట్రంప్ ఆరోగ్యంపై పలు కథనాలు ప్రచురించాయి. వయోభారం కూడా మీదపడుతున్నది. రెండు మూడునెలలు ఆగితే ట్రంప్ 79ఏళ్ల వయసులోకి వచ్చేస్తారు. నిజానికి ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ ఆస్ప్రిన్ అత్యధికంగా వినియోగించడంవల్ల ఈ గాయం ఏర్పడినట్లు శ్వేతసౌధం కూడా వివరణ ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ ప్రజల మనిషి అని అమెరికా చరిత్రలో ఇతర అధ్యక్షులకంటే ఎక్కువగా ఆయన ప్రతిరోజూ అమెరికన్లను, ప్రపంచదేశాధినేతలను కలుసుకుంటూ వారితోకరచాలనం చేస్తుంటారని ఆందోళన చెందాల్సిన పనిలేదంటూట్రంప్ అనారోగ్యాన్ని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా వివరణ



జెడివాన్స్


ఇచ్చి సర్దుబాటు ప్రయత్నం చేసారు. ఈ ఏడాది గత జూలైలోనే ఒక పర్యాయం ట్రంప్ కాళ్లపై కనిపించిన వాపు ఆయన ఆరోగ్యంపై అనుమానాలను మరింత పెంచింది. ఆ సమయంలోనే వైట్‌హౌస్ వైద్యుడు డాక్టర్ సీన్ బార్బబెల్లా ఆయనకు 'క్రానిక్ వీనస్ ఇన్సఫిషియెన్సీ' అనే వ్యాధి ఉందని నిర్ధారించారు. 70ఏళ్లకంటే ఎక్కువ వయసున్న వారిలో సహజంగా కనిపించే ఒకవ్యాధి అని ఈవ్యాధి సిరల్లో రక్తప్రసరణ సరిగాలేకపోవడంవల్ల వస్తుందని వివరించారు. ఈ నెలారంభంలోనే ఒక ఫిజియో థెరపిస్టు మాట్లాడుతూ కంజెసివ్ హార్ట్ ఫెయిల్యూర్, క్రానిక్ కిడ్నీ డిసీజ్‌లు వంటివాటితో ట్రంప్ బాధపడుతున్నారని, కేవలం ఏడాదిలోపు ఇవి నివారించుకోవడం ఆయనకు కష్టమేనన్న నివేదిక ప్రకటించారు. రెండేళ్ల క్రితం ట్రంప్ కరోనరీ కాల్షియం స్కోరు 133గా ఉందని, దీనివల్ల ఆయనకు కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు సూచిస్తుందని కార్డియాలజిస్టులు సైతం వెల్లడించారు. అయితే వైట్‌హౌస్ వైద్యులు తమ నివేదికలో ఎలాంటి గుండెజబ్బులు లేవని నిర్ధారించారు. ఈ వివరణలతో ట్రంప్ ఆరోగ్యంపై వస్తున్న కథనాలకు తాత్కాలిక తెరపడినప్పటికీ తాజాగా ఉపాధ్యక్షుడు వాన్స్ చేసిన ప్రకటనతో మళ్లీ అగ్రరాజ్యం అధ్యక్షుడి ఆరోగ్యంపై అనుమానాలు పెరిగాయి. దీనికితోడు ట్రంప్ ఇటీవలికాలంలో మీడియా ముందుకు రావడంలేదు. ఇవన్నీ కూడా ఆయన ఆరోగ్యంపై చర్చలకు మరింత ఊతం ఇచ్చాయి. ఇక రెండుసార్లు అధ్యక్షపదవిచేపట్టిన తర్వాత అమెరికాకు యువతరం బాధ్యతలు తీసుకోవాలని అక్కడి పౌరుల ప్రధానకాంక్షగా కూడా ఉంది. ఉపాధ్యక్షుడుగా 200 రోజులు పూర్తిచేసిన తన పదవీకాలం ఒక గొప్ప అనుభవం అని 'దిబెస్ట్ ఆన్‌ది జాబ్ ట్రైనింగ్' అని అభివర్ణించిన వాన్స్ ఒకవేళ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాల్సి వస్తే ఆయనకు పోటీకూడా లేకుండాపోలేదు. విదేశాంగ మంత్రి మార్కో రుబియో, మార్క్ రుట్టే వంటి వారు పోటీలో ఉన్నా ఆనాడు ఉపాధ్యక్ష పదవికి ట్రంప్ స్వయంగా వాన్స్‌పేరును ఎంపిక చేసుకుని ప్రకటించారు. దీనికితోడు వాన్స్ కూడా తనదైన శైలిలో ట్రంప్‌పాలన తీరుకు ఎక్కడా భిన్నత్వంలేకుండా కొనసాగిస్తూ వచ్చారు. భారత్ పర్యటన నతోపాటు జి20, జి7 వంటి దేశాలతో నెరపిన సంబంధాలు, ఆపై ఉక్రెయిన్ యుద్ధ విరమణకు ట్రంప్‌తో కలిసి జరిపిన సంప్రదింపులు, చర్చలు వాన్స్‌లోని రాజకీయ పరిణతిని చాటిచెప్పాయి. ప్రస్తుతం ట్రంప్ ఆరోగ్యంపై జరుగుతున్నచర్చల క్రమంలో రిపబ్లికన్లు అధ్యక్షుడిని మార్చాల్సి వస్తే ఇక ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌నే ఎంపికచేస్తారన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. అందువల్లనే విషమపరిస్థితి వస్తే అధ్యక్షపదవి చేపట్టేందుకు తానుసిద్ధమేనని ప్రకటించడంతో వాన్స్‌కు అధ్యక్షపదవిపై బలమైన వాంఛఉన్నదని ఆయన మనోగతం చెప్పకనే చెపుతోంది. ఈపరిణామాల న్నింటి దృష్ట్యా భవిష్యత్తు అమెరికా అధ్యక్షుడు జేమ్స్ డేవిడ్ వాన్స్ అయినా ఆశ్చర్యపోనవసరంలేదు. ●

---

# ప్రగతి పథంలో పయనం - విచ్ఛిన్నకర కుట్రల పట్ల అప్రమత్తం

**యేచన్ చంద్రశేఖర్**

రెండువేల ఇరవైఐదు, రెండువేల ఇరవై ఆరు ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జిడిపి 6.4 శాతానికి చేరుతుందన్న అంచనా. ప్రత్యేకించి కోవిడ్19 తరువాత కూడా ఆర్థిక ప్రగతిని కొనసాగిస్తూ తన వ్యూహాత్మక చొరవలతో నిలకడైన ఆర్థిక ప్రగతి, స్థిరమైన అభివృద్ధితో భవిష్యత్ ప్రపంచ దృశ్యాన్ని ఆవిష్కరించడంలో కీలక పాత్రధారిగా నిలుస్తోంది. ప్రపంచ వృద్ధికి గణనీయంగా దోహదపడుతూ 2027నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉంది. గ్లోబల్ సౌత్‌తో సంబంధాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారిస్తూ ఆధునిక సాంకేతిక పురోగతులు భౌగోళిక రాజకీయ మార్పులకు అనుగుణంగా సమ్మిళిత, స్థిరమైన వృద్ధిని పెంపొందిస్తోంది. ఆర్థికాభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత వృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా మానవాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారానికి అనేక చొరవలు చేపడుతోంది. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి దేశంలోని అధిక సంఖ్యాకులు మధ్య ఆదాయ వర్గానికి చేరుకునేలా ప్రజా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వాణిజ్య సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంపై నిరంతరం దృష్టి సారిస్తోంది. స్వదేశీకరణకు ప్రాధాన్యం, వ్యూహాత్మక విధాన సంస్కరణలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేక్ ఇన్ ఇండియా చొరవ, పెరిగిన దేశీయ డిమాండ్, డిజిటల్ పరివర్తన వంటి అంశాలతో పాటు బలమైన ప్రభుత్వ మద్దతుతో ప్రైవేటు రంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజిటల్ సేవలు, తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలు గత దశాబ్ద కాలంలో గణనీయమైన పురోగతిని సాధించాయి. ఎలక్ట్రానిక్స్ తయారీ (ముఖ్యంగా మొబైల్ ఫోన్లు), ఫార్మాస్యూటికల్స్, ఆర్థిక సాంకేతికత, ఇకామర్స్ ఎలక్ట్రిక్ వాహనాలు కీలకవృద్ధి రంగాలలో ఉన్నాయి. అదనంగా, 2014 నుండి ప్రైవేట్ రంగం రక్షణ, అంతరిక్షం, మౌలిక సదుపాయాలు లాజిస్టిక్స్ వంటిరంగాలలో గణనీయమైన అభివృద్ధినిసాధిస్తోంది. తమ ఉత్పత్తులు సేవల ఎగుమతుల ద్వారా అనేక కీలక రంగాలు గణనీయమైన విదేశీ మారక ద్రవ్య ఆర్జనతో జాతీయాదాయానికి దోహదపడుతున్నాయి. నైపుణ్య మానవ వనరులు, పోటీధరలు, ప్రభుత్వ మద్దతు వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామ్యాలు వంటి అంశాల ద్వారా ఇది సాధ్యమవుతోంది. మేక్ ఇన్ ఇండియా ప్రోడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి పథకాలతో 2024 ఆర్థిక సంవత్సరంలో ఇంజినీరింగ్ వస్తువుల (యంత్రాలు, ఆటోమోటివ్ భాగాలు, మరియు లోహంతో సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులు) ఎగుమతి 109.32 బిలియన్ అమెరికా డాలర్లతో స్థిరంగా భారతదేశపు అగ్ర ఎగుమతులలో ఒకటిగా ఉంది. ముడి చమురు నికర దిగుమతిదారుగా ఉన్నప్పటికీ, భారతదేశం గణనీయమైన శుద్ధి సామర్థ్యంతో డీజిల్, గ్యాసోలిన్ విమాన ఇంధనం వంటి శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తులను నెదర్లాండ్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సింగపూర్‌లకు ఎగుమతి చేస్తుంది. బంగారం, వెండి ఆభరణాల తయారీలో రాణిస్తున్న భారతదేశం వజ్రాల కటింగ్, పాలిషింగ్‌లో తన నైపుణ్యంతో ప్రపంచ కేంద్రంగా బాసిల్లుతూ ప్రధానంగా అమెరికా, హాంకాంగ్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలకు వజ్రాలు, బంగారు ఆభరణాలు ఎగుమతి చేస్తోంది. ప్రపంచ ఫార్మసీగా పేరొందిన భారతదేశం జెనరిక్ ఔషధాల అతిపెద్ద సరఫరాదారుగా మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే 60 శాతం వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాదు, కోవిడ్19 సమయంలో 160దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్లు, ఔషధాలు సరఫరా చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఔషధాల ఎగుమతుల విలువ 30 బిలియన్ అమెరికా డాలర్లను దాటింది. సాంప్రదాయ వస్తువుల ఎగుమతి కాకపోయినా, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, సమాచార



సాంకేతిక (ఐటి)కన్సల్టింగ్, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ వంటి సేవలు దేశానికి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తాయి. భారతదేశ నైపుణ్య మానవ వనరులు, తక్కువ జీతభత్యాలు ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఐటిఆధారిత సేవలను కోరుకునే ప్రపంచ కంపెనీలను ఆకర్షిస్తుంది. ఈ ఎగుమతుల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 12.48 వృద్ధి రేటుతో 224.40 బిలియన్ అమెరికా డాలర్లు ఆర్జించింది. ఆత్మనిర్భర్ భారత్ ప్రోత్సాహం నేపథ్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు (సుమారు 2.76 బిలియన్ అమెరికా అమెరికా డాలర్లు) చేరుకుంది. భారతదేశ అంతరిక్ష ఆర్థికవ్యవస్థను గణనీయంగా విస్తరించాలనే లక్ష్యంలో భాగంగా ప్రైవేట్ అంతరిక్ష సంస్థలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రు.1,000 కోట్ల ప్రత్యేక వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటు వంటి చొరవలను చేపట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, అంతరిక్ష కార్యకలాపాల కోసం భారతదేశ వాణిజ్య విభాగం, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్, రు.3,026.09 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం వస్తువులు సేవల ఎగుమతులు రికార్డు స్థాయిలో 824.90 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకున్నాయని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వస్త్రాలు, దుస్తుల ఎగుమతుల ద్వారా 37.70 బిలియన్ అమెరికా డాలర్ల ఆదాయం చేకూరింది. జాతీయ ఖజానాకు గణనీయంగా దోహదపడే విభిన్న శ్రేణి పరిశ్రమలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వాణిజ్యంలో కూడా కీలక పాత్ర పోషిస్తోయి. క్వెస్ కార్ప్ నివేదిక ప్రకారం, 2025 నాటికి భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు 4లక్షలు దాటారని అంచనా. ఈ సంఖ్య అమెరికా, చైనా కంటే అత్యధికం. ప్రపంచమంతా ఇంటర్నెట్‌తో తలమునకలవుతున్న వేళ, ప్రజలు డిజిటల్ ప్రపంచంతో అనుసంధానం అయ్యేందుకు, అధికార, అనధికార వ్యక్తిగత సమాచార మార్పిడికి సంభాషించేందుకు మొబైల్ డేటా అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత చౌకగా మొబైల్ డేటా అందించే దేశంగా భారతదేశం నిలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి రోజు అత్యల్ప లావాదేవీల నుండి అత్యధిక లావాదేవీలు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ద్వారా జరుగుతున్నాయి. మార్చి 31, 2025 నాటికి, రికార్డుస్థాయిలో రూ. 24.77 ట్రిలియన్ల విలువ గల 19.78 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. మార్చి 2024తో పోలిస్తే ఇది లావాదేవీల పరంగా 36 శాతం విలువ పరంగా 25 శాతం అధికం. ఉమ్మడిగా అమెరికా, చైనా యూరప్‌లలో ఇన్ని లావాదేవీలు జరగలేదు. ఈ విధానం చిన్న, చితక వీధి వ్యాపారులనుండి భారీ వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎంతో ఉపయుక్తం. పలు అంచనాల ప్రకారం జూలై2025 నాటికి, మహిళల యాజమాన్యంలోని వ్యాపారాల మొత్తం సంఖ్య 15.7మిలియన్లకు పైగా ఉంది. 2025 ప్రారంభంలో, క్రియాశీల స్టార్టప్‌లలో దాదాపు7,000 కంటే ఎక్కువ వెంచర్‌లు (7.5 శాతం) మహిళల నేతృత్వంలోనివే. భారతదేశం ఫిన్‌టెక్ రంగంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనడంతో మన ఫిన్‌టెక్ సామర్థ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోంది. 90 బిలియన్ అమెరికా డాలర్ల విలువైన 26 యునికార్న్‌లకు నిలయమైన భారతదేశ సెమీకండక్టర్ మార్కెట్ 13శాతం వృద్ధితో 2030 నాటికి 103 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకుంటుందని భారతదేశ ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ అసోసియేషన్ అంచనా. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎఫ్ఎంసిజి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతు న్న నేపథ్యంలో ఇకామర్స్ వేగంగా వృద్ధి చెందుతోంది. 2030నాటికి మార్కెట్ విలువ 325 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచ దేశాలను ఆశ్చర్యంలో ముంచెత్తుతూ అనూహ్యమైన ఆర్థిక ప్రగతితో భారతదేశం ముందుకుసాగుతున్న వేళ పలు అంతర్గత బాహ్యశక్తులు విచ్ఛిన్నకర కుట్రలతో ప్రగతికి ఆటంకం కలిగించి దేశంలో అస్థిరతను సృష్టించే కుయుక్తులకు పాల్పడుతున్నారు. ఇటువంటి సందర్భాలలో దేశ ప్రజలంతా అప్రమత్త తను ప్రదర్శించి, విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను భగ్నం చేసి, సంఘటితంగా దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు కృషి చేయాలి. ●

5_5.qxd 8/31/2025 12:55 AM Page 1



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ప్రతి జర్నలిస్ట్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### - సిఆర్ అకాడమీ ఛైర్మన్ సురేష్‌కుమార్



**మార్కాపురం రూరల్, ఆగష్టు 30,ప్రభాతవార్త**

వృత్తి నైపుణ్యాన్ని ప్రతి జర్నలిస్ట్ పెంపొందించుకోవాలని సిఆర్ అకడామీ ఛైర్మన్ సురేష్‌కుమార్ కోరారు. మార్కాపురం పట్టణంలోని సౌజన్య కళ్యాణమండపంలో ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన శనివారం ప్రారంభమైన జర్నలిస్ట్‌ల శిక్షణా తరగతులలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.వార్తలలో నైతికత స్పష్టంగా కనిపించేలా ప్రతి జర్నలిస్ట్ పాటుపడాలన్నారు. అనైతిక వార్తలు వృత్తికి మచ్చ తెచ్చేలా ఉంటాయని ఆ దిశగా ఏ జర్నలిస్ట్ వెళ్లకూడదని ఉద్ధేశ్యంతో వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం శిక్షణా తరగతులు నిరన్వహిస్తుందన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధిలుగా పాల్గొన్న ఎస్పీ ఏ ఆర్ దామోదర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, శాసనసభ్యులు ఎం అశోక్ రెడ్డి, వై.పాలెం టిడిపి ఇన్ ఛార్జ్ ఎరిక్షన్ బాబు,డయాస్‌ను అలంకరించిన పెద్దలు , జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.మోహనరెడ్డి, వార్త బ్రాంచ్ మేనేజర్ మూల అల్లూరిరెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ విలేఖరులు ఈ తరగతుల ద్వారా సమాజ హితం కోసం పరితపించే వారిలో విలేఖరులు ముందుంటారని తెలిపారు. సౌజన్య కళ్యాణమండపంలో ముఖ్యఅతిధిగా ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ విలేఖరికి ప్రత్యేక చట్టం అంటూ ఏదీ లేదని ప్రతి పౌరునికి ఉన్న సెక్షన్ 19(1)తి మనకు ఉంటుందని వక్రీకరించి వార్తలు రాయటం కూడా అనైతికత అని అవినీతి కిందికే వస్తుందని అన్నారు. మన వార్తలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. ఐ.వి సుబ్బారావు మాట్లాడుతూ వార్తను సమగ్రంగా నిర్ధారించుకున్న తర్వాతే ప్రచురించాలి అన్నారు.సభా కార్యక్రమం అనంతరం తరగతులు ప్రారంభం అయ్యాయి. తొలి రోజున క్రైమ్ రిపోర్టింగ్ గురించి ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ స్టేట్ బ్యూరో చాలా చక్కగా పలు ఉదాహరణలతో చట్ట పరిధిలో బాధ్యతతో ఎలా రిపోర్టింగ్ చేయాలో వివరించారు.గ్రామీణ వార్తలు, కథనాలు సీనియర్ జర్నలిస్ట్ డి సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గ్రామీనాభివృద్ధికి నియోజకవర్గనికి 1000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, అవి ఎవిధంగా క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయో, లేదో అన్న రీతిలో మన వార్తలు ఉండాలని గ్రామీణభివృద్ధిలో విలేఖరి పాత్ర కీలకంగా ఉండాలన్నారు.ఫ్యాక్ట్ చెక్ అనే అంశాలపై స్పెషల్ కార్వస్పాండంట్ ది హన్స్ ఇండియా ననరేష్ బాబు నందం వివరించారు.తదుపరి 2వ రోజున ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ ఐ), పత్రికా భాష, ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ లో మెళకువలు, నెట్వర్క్ అండ్ కోఆర్డినేషన్ అనే అంశాలపై సీనియర్ జర్నలిస్టులు శిక్షణ ఇస్తారని ఛైర్మన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,ఏపీ యూ డబ్ల్యూ జే జిల్లా కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీ ఎమ్మెల్సీల తిరుగుబాటు.. ఏకంగా కోర్టుకు..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. తమ ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామాలు ప్రకటించారు. మండలి ఛైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలను పంపించారు. అయితే ఏడాది అవుతున్న ఆ రాజీనామాలను ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నారు.అయితే తాజాగా జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ.. హైకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామాను ఆమోదించడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీంతో అదే బాటలో మిగతా ఎమ్మెల్సీలు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జాకీయాఖానం రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను మండలి ఛైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు.

### కూటమి ప్లాన్‌కు చెక్ :

వెఆస్సర్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఏవైనా బిల్లులు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహారించాలని జగన్‌మోహన్‌రెడ్డి భావించారు. అక్కడే కూటమి కొత్త ఎత్తుగడ వేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేయించి.. వారి స్థానంలో కూటమి నేతలతో ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని చూసింది. తద్వారా శాసనమండలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెక్ చెప్పాలని భావించింది. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలి ఛైర్మన్ మోసేన్ రాజు దీనికి అడ్డుపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాజీనామా ఆమోదం పొందితే ..మండలి మొత్తం కూటమి చేతుల్లోకి వెళ్లిపోతుందని భావించి.. ఆ రాజీనామాలను ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. ఏడాది కాలంగా తొక్కి పెట్టారు.

### మండలిలో వైసీపీకి బలం :

శాసనమండలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత 38 మంది వరకు ఎమ్మెల్సీల మద్దతు ఉండేది. తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం తక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో చాలా మంది ఎమ్మెల్సీలు వైసీపీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేనకు దగ్గరయ్యారు. అటువంటి వారు రాజీనామా చేసినా ఇంత వరకు ఆమోదానికి నోచుకోలేదు. కూటమితో ఒప్పందం చేసుకున్న చాలా మంది ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనమా ఆమోదానికి నోచుకుని ఉంటే టీడీపీతో పాటు జనసేనలో చేరేవారు. కానీ వైసీపీకి చెందిన మండలి ఛైర్మన్ అడ్డుపడుతున్నారు. దీంతో పోతుల సునీత,కర్రీ పద్మశ్రీ,బల్లి కళ్యాణ్ చక్రవర్తి పొలిటికల్ డిఫెన్స్‌లో ఉన్నారు. అటు మర్రి రాజశేఖర్ పరిస్థితి అలానే ఉంది. జయ మంగళం వెంకటరమణ మాత్రం జనసేనలో చేరారు. ఆయన టీడీపీ నుంచి వైసీపీలో ఎన్నికలకు ముందు చేరారు. వైసీపీ ఓడిపోవడంతో జనసేనలో చేరారు.తన రాజీనామాను ఆమోదించాలని తాజాగా ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇస్తే మాత్రం.. మిగతా వారు సైతం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. చూడాలి మరి ఎలాంటి తీర్పు వస్తుందో..?

## వెయిట్ లిఫ్టింగ్ గోల్డ్ మెడల్ విజేతలుగా బీబీహెచ్ విద్యార్థులు

**వేటపాలెం, ఆగష్టు 30,ప్రభాతవార్త**



నేషనల్ స్పోర్ట్స్ డే 2025 సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ కప్ జోన్ కాంపిటేషన్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగం నందు బిబిహెచ్ డిగ్రీ కాలేజీ కి చెందిన విద్యార్థులు పవన్ ప్రసన్న(88 కేజీలు) ఆదిత్య (130 కేజీ) విభాగాలలో బంగారు పతకాలను సాధించి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బిబిహెచ్ డిగ్రీ కాలేజీ నందు జరిగిన అభినందన సభలో బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ ప్రెసిడెంట్ బండ్ల అంకయ్య శెట్టి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో మెరుగైన శిక్షనను తీసుకొని రాష్ట్ర స్థాయిలో రాణించడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మీ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్

**సంతనూతలపాడు, ఆగష్టు 30 ప్రభాతవార్త**




సంతనూతలపాడు పోలీసు స్టేషన్‌ను శనివారం రాత్రి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఎస్పీ దామోదర్ ఆకస్మికంగా పలుపోలీసుస్టేషన్‌లను సుడిగాలి పర్యటన లాగా తనిఖీ చేశారు. సంతనూతలపాడు పోలీసుస్టేషన్లో మెన్ వివరాలు, క్రైమ్ తదితర వాటిపై ఎస్పీ దామోదర్, ఏఎస్పై వెంకటరావును ప్రశ్నించారు. పోలీసు స్టేషన్ పరిసరాలను ఎస్పీ పరిశీలించారు. నేరాలు నియంత్రణపై సంతనూతలపాడు పోలీసు సిబ్బందికి ఎస్పీ దామోదర్ పలు సూచనలు ఇచ్చారు.ఎస్పీ దామోదర్ వెంట ఎస్‌బీసీఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.అంతకు మునుపు ఎస్పీ ఏఆర్ దామోదర్ చీమకుర్తి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. తదుపరి సంతనూతలపాడు పోలీసు స్టేషన్‌ను సుడిగాలి పర్యటన లాగా తనిఖీ చేశారు.



# పీఠం ఎవ్వరికీ..?

- ప్రకాశం జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీ
- మూడు పేర్లు పరిశీలన
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వైపు లోకేష్ మొగ్గు
- దాదాపు ఖాయమన్న సంకేతాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీలో ప్రకాశం జిల్లా అధ్యక్షత పదవి ఉత్కంఠను రేపుతుంది. పదవి ఎవ్వరిని వరిస్తుందా అన్న మీమాంశ నేతల్లో నెలకొంది. ప్రధానంగా ముగ్గురు నేతలు పేరు ప్రముఖంగా చర్చకు వచ్చాయి. వారిలో ఒకరికి ఖాయమన్న సంకేతాలు ఇప్పటికే పార్టీ శ్రేణులకు అందాయి. పదవి దక్కించుకునేందుకు ఎవరి స్థాయిలో వారు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం మూడు వర్గాలుగా విడిపోయి మరి అధిష్టానం త్రిసభ్య కమిటీపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు సమాచారం. అయితే చిన్నబాబు లోకేష్ ఆశీస్సులు ఓ నేతకు ఉండడం ఆయన ప్రకటన లాంఛనం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా నూకసాని బాలాజీ వ్యవహారిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర టూరిజం అభివృద్ధి ఛైర్మన్ పదవి దక్కడం టీడీపీ జిల్లా అధ్యక్షుడి మార్పు అనివార్యమైంది. దీనికి తోడు జిల్లా కమిటీల ఏర్పాటుకు టీడీపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కమిటీల ఎంపిక కోసం ప్రత్యేకంగా ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ జిల్లాలోని నేతలతో మాట్లాడి మెజార్టీ నేతల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని పేర్లను అధిష్టానానికి అందించింది. ఇందులో భాగంగా ఒంగోలులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సభ్యులు హాజరయ్యారు.రాష్ట్ర మంత్రి సంధ్యారాణి ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ సభ్యులు వారివారి అభిప్రాయాలను తీసుకున్నారు. చివర్లో త్రిసభ్య కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలతో ప్రత్యేకంగా భేటీ అయి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తొలుత పార్టీ లోకసభ అధ్యక్ష పదవిపై ఆసక్తి ఉన్న వారి పేర్లు ఇవ్వాలని కోరారు. అందుకు అనుగుణంగా కొందరు తమ పేర్లు పరిశీలించాలని కమిటీకి సూచించారు.అలా సూచించిన వారిలో ఒక ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు తెలిసింది. అయితే రాష్ట్ర స్థాయిలో ఆయా సామాజిక వర్గాల మధ్య సమతూకాన్ని పరిగణలోకి తీసుకునే క్రమంలో ఒంగోలు లోకసభ అధ్యక్షత పదవికి ఎవరికి సీఎం చంద్రబాబు, లోకేష్ ప్రాధాన్యం ఇస్తారో చెప్పలేమని అందుకని ఇద్దరి,ముగ్గురు పేర్లు సూచించాలని కమిటీ సభ్యులు కోరారు. త్రిసభ్య కమిటీకి ఒంగోలు, మార్కాపురం ఎమ్మెల్యేలు, దామచర్ల జనార్ధన్, కందుల నారాయణరెడ్డితో పాటు యర్రగొండపాలెం ఇన్‌ఛార్జీ ఎరిక్షన్‌బాబు పేర్లను సిఫార్సు చేశారు. అనుబంధ సంఘాల అధ్యక్షుల ఎంపికపై కూడా మంత్రి, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలతో త్రిసభ్య కమిటీ చర్చించింది. మొత్తం 18 కమిటీల్లో కొన్నింటిని ఆయా నియోజకవర్గాలకు కేటాయించారు. కనిగిరి,గిద్దలూరు ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, మత్తుముల అశోక్‌రెడ్డి,దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మిలు తాము అధ్యక్ష పదవిని ఆశించడం లేదని స్పష్టం చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని స్పష్టం చేసినట్లు తెలిసింది. జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం త్రిసభ్య కమిటీలో సేకరించిన అభిప్రాయాల్లో అత్యధిక శాతం మంది ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పేరును ప్రతిపాదించినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని త్రిసభ్య కమిటీ సభ్యులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అధికారికంగా పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పి ఏఆర్ దామోదర్

### - పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు



**మార్కాపురం రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త**

పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలు నందు సిఆర్ మీడియా అకాడమి ఆంధ్రప్రదేశ్, ఏపియుడబ్ల్యూజే ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరులకు పునఃశ్చరణ తరగతుల రెండురోజుల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించటానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, డ్రోన్స్ ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే విధంగా డ్రోన్ పోలీసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు, మార్కాపురం టౌన్, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పి శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ల ఆవరణాన్ని, స్టేషన్‌లలోని లాకప్, కంప్యూటర్ గది, రైటర్ రూమ్, రికార్డులను పరిశీలించారు.

## వానర సైన్యం వారధి నిర్మించుకున్నట్లు గంటవానిపల్లి గ్రామస్తులు

### తీగలేరు వాగుపై కలిసికట్టుగా దారి నిర్మించుకున్నారు



**పెద్దదోర్నాల, ఆగష్టు 30 ప్రభాతవార్త**

నాడు వానరులు ఒకొక్కక్క రాయిని పేర్చి ఎలాగు వారధి నిర్మించుకున్నారు. గంటవానిపల్లి గ్రామస్తులు కూడా తీగలేరు వాగుపై వరద దాటికి కొట్టుకుపోయిన చప్టా స్థానంలో మరసరాళ్లు వేసుకుని దారి నిర్మించుకున్నారు. వర్షం వచ్చినప్పుడుల్లా వరద ఉద్రుత్తికి ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన చప్టా శిధిలం అయిపోయింది. తీగలేరు వాగు గ్రామస్తులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ చప్టా వరద ఉదృతికి పూర్తిగా కొట్టుకుని పోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు పాఠశాలకు, కూలీలు పనులకు వెళ్లలేకపోతున్నారు.రోగులకు ఎనోన ఇబ్బందులు ఎదురవు తున్నాయి. అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు తామే ముందుకు వచ్చారు. యువకులు, పెద్దలు కలిసి చందాలు పోగు చేసుకుని జేసీపీ ట్రాక్టర్లను పిలిచి మొరస రాళ్లు వేసి తాత్కాలిక దారి సృష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఐకమత్యం సేవాగ్రం కనిపించింది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ఉండేందుకు తాత్కాలికంగా సరి చేకున్నాం. మళ్లీ వర్షం వచ్చి వరద వస్తే కొట్టుకుపోతుంది. ప్రభుత్వం శాశ్వతంగా బలమైన బ్రిడ్జి నిర్మిస్తేనే ఇబ్బందులు తొలుగుతాయని గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా తహశీల్దార్ పులి శైలేంద్రకుమార్ పదవి విరమణ కార్యక్రమం

### - పాల్గొన్న యర్రగొండపాలెం అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఎరిక్షన్ బాబు...

**పెద్దారవీడు, జులై 31, ప్రభాతవార్త**

పెద్దారవీడు మండల తహసీల్దార్ పులి శైలేంద్రకుమార్ పదవీ విరమణ సన్మాన మహోత్సవం గురువారం నిర్వహించడం జరిగిందని రెవిన్యూ కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం తెలుగుదేశం అసెంబ్లీ ఇన్ ఛార్జ్ ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈసందర్బంగా తహసీల్దార్ పులి శైలేంద్రకుమార్ ను శాలువా, పూలదండతో సన్మానించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ఎంతో బాధ్యతగా ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలమేరకు నిరుపేదల రెవిన్యూ సమస్యలను పరిష్కరించటం లో శైలేంద్ర కుమార్ ముందువరుసలోఉండేవారని తెలిపారు.తరువాత రెవిన్యూ అధికారులు,ఉన్నత అధికారులు, పలువురు ఆయన నిర్వర్తించిన బాధ్యతలను మరొమారుగుర్తుచేశారు.అందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు. పదవి విరమణ కార్యక్రమంలా కాకుండా అతి పెద్ద అధికార కార్యక్రమం లాజరిగిందని, పలువురు మాట్లాడటం గమనార్హం.

## ఎవరిదీ పాపం.. చోద్యం చూస్తున్న అధికారులది కాదా..?

### - ప్రజల ప్రాణాలు అంటే అంత చులకన - మూమూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు

**బల్లికురవ, ఆగష్టు 30, ప్రభాతవార్త**




గ్రానైట్ లారీ యజమానుల నిర్లక్ష్యం , కాసుల కక్కుర్తి,,అభం శుభం తెలియని అమాయకుల ఉసురు తీస్తున్నాయి.వీరి నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలను బలి తీసుకోవటమే కాకుండా, కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం కూడా కొనసాగుతుంది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో సుబాబుల్ ట్రాక్టర్‌ని వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ ఢీకొంది.ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతూ జొన్నలగడ్డ మరియమ్మ అనే మహిళ కూలీ దుర్మరణం చెందింది. పాత మలయపాలెంకు చెందిన లారీ యజమాని స్థానిక గ్రానైట్ గనులలో మార్కింగ్ చేస్తూ,మార్కింగ్ చేసిన రాళ్ళను రవాణా చేసేందు కు నాలుగు లారీలను కూడా తిప్పుకుంటాడు. ఈ క్రమంలో శుక్రవారం లారీకి వెళ్లాల్సిన వాహన చోదకుడు విధులకు రాకపోవడంతో ఏ మాత్రమ అనుభవం లేని క్లీనర్‌ను డ్రైవర్‌గా పంపడం జరిగింది. అప్పటి వరకు గ్రామంలోని వినాయక సంబరాలలో మద్యం సేవించిన యువకుడు లారీని అతివేగంగా నడుపుతూ సుబాబుల్ ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు.దీంతో కూలీల జీవితాలు కాక విలమైపోయాయి. ప్రమాదం జరిగిందే తడువుగా రాజీల పేరుతో శవాల పునాదుల మీద షరా మామూలుగానే శవ రాజకీయం ఆరంభమైంది. ఇంకేముంది కాసులతో ఖరీదు కడతారు. ఇదే తంతు ప్రమాదం జరిగిన ప్రతి సందర్భంలోనూ కొనసాగుతుంది.ఆటో డ్రైవర్లే లారీ డ్రైవర్లుగా మారడం, అనునిత్యం స్థానిక క్వారీల నుండి ముడిరాళ్ళను రవాణా చేసి లారీలపై నుండి ఏదో ఒక రహదారిలో రాళ్ళ దొర్లి పడుతూనే ఉంటాయి.గత నెలలో మల్లాయపాలెం రహదారి లో నేరుగా ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం లారీ కిందకు దూసుకు వెళ్ళింది. మృత్యుదేవత మొహందాటు వేయడంతో నాగార్జున అనే యువకుడు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ఇక మార్టూరు, మేదరమెట్ల గ్రానైట్ ఫ్యాక్టరీలకు రాత్రివేళ తరలించే లారీ డ్రైవర్ల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అంతా అధికారులకు ఎరుకే. ఏ మాత్రం అనుభవం లేని ఆటో డ్రైవర్లకు లారీల స్టీరింగ్ అప్పగించి లారీ యజమానులు ప్రజల ప్రాణాలతో మూగ జీవాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బల్లికురవ క్వారీల నుండి మార్టూరు, గుళ్ళపల్లి, కృష్ణపట్నం పోర్టు ఇలా ఒకటేమిటి నిత్యం వందల సంఖ్యలో గ్రానైట్ లారీలు తరలుతుంటాయి. సక్రమంగా తరలే వాహనాల కంటే అక్రమంగా తరలే వాహనాలు ఇందులో ఎక్కువగా ఉంటాయి. అయినా అధికారులకు ఏమీ పట్టదు. ఒక్క గ్రానైట్ లారీపై 200 టన్నులకు పైబడి రాళ్ళను రవాణా చేస్తూ 50 టన్నుల సామర్థ్యం కూడా మోయలేని బ్రిడ్జిలపై తమ ప్రతాపం చూపుతుంటాయి. మార్టూరు తరలించే లారీలకు కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉండదు. డ్రైవర్‌కు లైసెన్స్ అంటే ఏమిటో తెలియదు. మార్టూరు నుండి బల్లికురవ వరకు ఆటో తోలితే లారీ డ్రైవర్ లైసెన్స్‌ను సంబంధిత లారీల ఓనర్లే జారీ చేస్తుంటారు. బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌ల తనిఖీలు అసలే ఉండవు. ఎందుకంటే వీరంతా లైన్ మామూలు పుచ్చుకుంటారు కదా. ఆ మాత్రం లారీ ఓనర్లపై విశ్వాసం చూపకపోతే మామూళ్ల ముట్టవు కదా. ప్రజలు ఏమైపోతేనేం, ప్రభుత్వ ఆస్తులకు ఎంత నష్టం జరిగితే వాళ్లకేమి పడుతుంది. బల్లికురవ-సంతమాగులూరు, బల్లికురవ-వేమవరం,బల్లికురవ-మార్టూరు, బల్లికురవ-అద్దంకి, బల్లికురవ- కొమ్మలపాడు రహదారుల్లో రోడ్డు పక్కన పడిపోయిన గ్రానైట్ ముదిరాళ్ల బ్లాకులను చూస్తేనే తెలుస్తుంది. లారీ డ్రైవర్లనిర్లక్ష్యం,పాలకులు, పార్టీలు మారు తుంటాయి. కానీ గ్రానైట్ అక్రమ రవాణాకు ఇవేమీ వర్తించవు. ఈ విషయంలో గుట్టు అధికారులకు ఎరుక.ప్రజల ప్రాణాలకు వాహనాల ఇన్సూరెన్స్‌తో లెక్కలు సరి చేస్తుంటారు. ఈ పరిస్థితి ఎప్పటికి మారుతుందో వేచి చూడటం తప్ప చేసేదేంలేదు.అంతా మామూళ్ల మహద్యమా మజాకానా.

## ఏజీపీ బత్తుల రామకోటయ్యకు కొనసాగుతున్న అభినందనల వెల్లువ




**సంతమాగులూరు ఆగష్టు 30 ప్రభాతవార్త**
అద్దంకి జూనియర్, సీనియర్ సివిల్ న్యాయ స్థానాల్లో అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభుత్వం నియమించిన సంతమాగులూఊ మండలం పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన బత్తుల రామకోటయ్య లకు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. సంతమాగులూరు నగ్రామానికి చెందిన షేక్ మీరావలి దంపతులు, సిహెచ్ శంఖయ్య, జక్కుల సమాధానం రామకోటయ్యను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఏజీపీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. రామకోటయ్య భవిష్యత్తు లోనూ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## పుట్టవారిపాలెంలో రు.28 వేలు పలికిన వినాయకుని లడ్డు



**సంతమాగులూరు ఆగష్టు 30 ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెంలో ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమ్మజ్జనం కోలాహలం గా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదురోజుల పాటు వినాయకుని ప్రతిమ చేతిలో ఉండి పూజలు అందుకున్నలడ్డు వేలం పాట నిర్వహించగా దానబోయిన సాయికుమార్ 28,000 లుగా అత్యదికంగా పాట పాడి లడ్డు దక్కించుకున్నారు. లడ్డు పాటలో సొంతం చేసుకున్న దానబోయిన సాయికుమార్‌కు మండల సర్పంచుల సంఘం అద్యక్షులు మరియు పుట్టవారిపాలెం నగ్రామ సర్పంచ్ గురుయాదవ్ కమిటీ సభ్యుల చేతుల మీదగా అందించారు.

## స్వామిత్వ సర్వేని తనిఖీ చేసిన డీపీఓ



**బల్లికురవ, ఆగష్టు 30, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బల్లికురవపంచాయతీ కార్యాలయం లో జరుగుతున్న స్వామిత్వ సర్వేని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు శనివారంతనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులకు సర్వేయర్లకు ఆయన శాఖాపరమైన పలుసూచనలు చేశారు. పారదర్శకంగా స్వామిత్వ, వేక్టరైజేషన్‌లో భాగంగా పలుసూచనలు సిబ్బందికి సూచించారు. సర్వే పారదర్శకంగా కొనసాగాలని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓకుమారి, పాండురంగ స్వామి, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న నిమజ్జనోత్సవం



**బల్లికురవ, ఆగష్టు 30, ప్రభాతవార్త**
గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాలు మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజైన శనివారం మండలంలోని అంబడిపూడి, వైదన, కూకట్లపల్లి తదితర గ్రామాలలో గణనాథులు నిమజ్జనానికి తరలి వెళ్లారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథులు విద్యార్థుల కేరింతలు, కోలాహాల నడుమ ఘనంగా నిమజ్జనానికి తరలి వెళ్లారు. సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ పార్వతిదేవి నలుగు పిండితో బాలుడి రూపొందించగా ఆవిర్భవించిన దివ్య రూపం గణపతి, ప్రకృతి ప్రసాదించిన పత్రాలు, పుష్పాలతో పూజించి, నీళ్లలో నిమజ్జనం చేసి, ఆ నీటిని కూడా సుభ్రపరచాలని సంకల్పించడం మంచి పరిణామమన్నారు. అమ్మవారు జల రూపంలో ఉన్న గంగాదేవి, ఆ తల్లి ఒడిలో ఒదిగి పోవడం అంటే వినాయకుడికి మహా ఇష్టం. పూజాది కార్యక్రమాలు ముగిసిన పిదప, మట్టి గణపతిని గంగమ్మ ఒడిలోకి చేర్చడం, మన మహర్షులు మనకు అందించిన పూజా సాంస్కృతిగా పేర్కొన్నారు. ఎస్సై నాగరాజు ఎప్పటికప్పుడు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారులు




**మార్టూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్టూరు మండలంలోని మార్టూరు, ద్రోణాదుల, కోలలపూడి, వలపర్ల నాలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ద్రోణాదుల కాంప్లెక్స్‌నకు ఎంసీహెచ్ వస్రామ్ నాయక్, వలపర్ల కాంప్లెక్స్‌నకు కే. ప్రేమలత, కోలలపూడి కాంప్లెక్స్‌నకు బి. చలపతి, మార్టూరు కాంప్లెక్స్‌నకు ఏ. శ్రీనివాసరావు నోడల్ అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి అనేక సంస్కరణలు, మార్పులు చేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా విద్యాబోధన చేయటానికి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వం అందించిన అకాడమిక్ క్యాలెండర్, టీచర్స్ హ్యాండ్ బుక్స్, అసిస్టెంట్ బుక్లెట్స్‌ను అనుసరించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. రానున్న రోజులలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు కూడా గ్రేడింగ్ పాయింట్లు ఇవ్వనున్నందున ప్రతి ఉపాధ్యాయుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు విద్యాబోధన చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాలుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు జి. రమేష్, ఎస్. రమారావు, పి. శ్రీనివాసరావు, టి. తిరుపతమ్మ పాల్గొన్నారు.

## కస్తాల బాలాజీ - బేబీ దంపతులకు డాక్టరేట్ ప్రధానం



**హనుమంతునిపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలానికి చెందిన కస్తాల బాలాజీ - బేబీ దంపతులు కోవిడ్ మహమ్మారి సమయంలో మండలంలో అలాగే పొదిలి, కురిచేడులలో చేసిన పలు సేవా కార్యక్రమాలకు గాను వారి సేవలను గుర్తించి వారికి హైదరాబాద్‌లో హెచ్‌ఎస్‌సీ యూనివర్సిటీ ప్రొఫెసర్ అలియాస్ చైర్మన్ బిషప్ ఆనంద్ కుమార్ ఆదివారం గౌరవ డాక్టరేట్‌తో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కస్తాల బాలాజీ– డాక్టర్ కస్తాల బేబీ దంపతులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మేము చేసిన పలు సేవా కార్యక్రమాలను గమనించి మా సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వడం గుర్వంగా ఉందని అలాగే ఇది మాకు మరింత బాధ్యతను పెంచిందని, మాకు లభించిన గౌరవానికి దోహదపడిన మండల ప్రజానీకానికి కురిచేడు ఓల్డేజి హోమ్ , పొదిలి వాళ్ళకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సిద్ధం



**నాగలుప్పలపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిధిలో పని చేయుచున్న 20 మంది వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు పింఛన్ల పంపిణీపై అవగాహన కల్పించడం జరిగింది. నాగులుప్పలపాడు మండలపరిధిలో 24 గ్రామ పంచాయతీలు, 20 సచివాలయం లో 10,210 మంది పింఛన్ దారులకు 4 కోట్ల 34 లక్షల 55 వేలు రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈ పింఛన్‌లు మండలం అంతటా 173 మంది సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో 1 సెప్టెంబర్‌న ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయనున్నారు. ఇటీవల సదరం పున:పరిశీలనలో అనర్హత పొందిన దివ్యాంగులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. నోటీసు పొంది అప్పీల్ చేసుకున్న వారికి యధావిధిగా సెప్టెంబర్ 1 న పింఛన్ల పంపిణీ చేయబడును. ఈ సమావేశంలో కార్యాలయ జూనియర్ సహాయకులు బి. శకుంతల సంయుక్త, అందరు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్సీపి నాయకులు



**గిద్దలూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపి నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కొమరోలు మండల దద్దవాడ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రవీణ్‌కుమాం ెరెడ్డి కార్యాలయంలో కలిసి ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు కాసేపు సరదాగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పలు విషయాలపై చర్చించారు. గ్రామస్తులను కుశల ప్రశ్నలు వేసి స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## గిద్దలూరు పట్టణంలో గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
వినాయక చవితి పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలలోని గణనాధులను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. పట్టణంలోని శర్మ వీధి జువిళ్ళ బావి గణేష్ ఆలయ ప్రాంగాణంలో, కుమ్మరాంకట్ట సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానంలో న్యాయ సేవా శిబిరం




**గిద్దలూరు, ఆగష్టు 30 ప్రభాతవార్త**
గిద్దలూరు మండలంలోని కృష్ణంశెట్టిపల్లి సమీపంలో ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం న్యాయ సేవా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రకాశం జిల్లా జడ్జి ఏ భారతి, సివిల్ జూనియర్ కోర్టు జడ్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన హక్కుల పరిరక్షణ అమలు పథకంకు సంబంధించిన స్టాల్స్‌ను ప్రదర్శన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించార,ఉ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రకాశం జిల్లా కోర్టు జడ్జి ఏ భారతి, గిద్దలూరు జూనియర్ సివిల్, క్రిమినల్, కోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని న్యాయమూర్తులు, అడ్వకేట్లు, పోలీస్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశ్చిమ ప్రకాశంలో మెరిసిన మరో ఆణిముత్యం

**- స్టేట్ ఫస్ట్ సాధించిన కర్రా అంజన షణ్ముఖ ప్రియ**

**- సివిల్స్ సాధించటమే నా లక్ష్యం అంటున్న షణ్ముఖ**



**మార్కాపురం రూరల్, ఆగష్టు 30,ప్రభాతవార్త**
ఆర్ఐఈ సిఈఈ (ఎన్‌సిఈఆర్‌టి)–2025 కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా దోర్నాల మండల విద్యార్థిని కర్రా అంజన షణ్ముఖ ప్రియ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. జూలై 2025న ఇంటర్మీడియట్ అర్హతతో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, పిజి ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా జరిగినటువంటి ఎన్‌సిఈఆర్‌టి వారు నిర్వహించే ఆర్ఐఈ సిఈఈ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష ఫలితాల్లో ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం, రామచంద్రకోట గ్రామంకు చెందిన కర్రా అంజన షణ్ముఖ ప్రియ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సి ఫిజిక్స్, ఎంఎస్‌సి మ్యాథమేటిక్స్, ఎంఎస్‌సి కెమిస్ట్రీ మూడు విభాగాలలో కూడా స్టేట్ ఫస్ట్ ర్యాంకు, అలాగే ఇంటిగ్రేటెడ్ బిఈడి ఫిజికల్ సైన్స్ స్టేట్ 2వ ర్యాంకు, ఆల్ ఇండియా 24వ ర్యాంకు, ఇంటిగ్రేటెడ్ బిఈడి జనరల్ విభాగాలలో స్టేట్ 2వ ర్యాంకు, ఆల్ ఇండియా 25వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. తమ విద్యార్థి 5 విభాగాలలో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల వసంతా జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు కర్రా వెంకట సుబ్బారెడ్డి, గవర్నమెంట్ జూనియర్ కళాశాల జువాలజీ లెక్చరర్, కర్రా మంగమ్మ పిజిటి తెలుగు టీచర్, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఎటువంటి కోచింగ్ లేకుండానే స్థానికంగానే చదువుకుంటూ కళాశాల అధ్యాపకులు తమ తల్లిదండ్రుల మార్గ నిర్ధేశాలతో ఒకేసారి 5విభాగాలలో సీట్ సాధించగలడం గమనార్హం. సివిల్స్ సాధించటమే తన అంతిమ లక్ష్యం అని మా తల్లిదండ్రుల, గురువుల మార్గదర్శనమే ర్యాంకుకు కారణమని ప్రభాతవార్తతో కర్రా అంజన షణ్ముఖ ప్రియ మనసులో మాట తెలిపారు.

## అగ్రిగోల్డ్ భూముల సిఐడి డిజిపి ఆధ్వర్యంలో ఫీల్డ్ వెరిఫికేషన్




**అర్ధవీడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
అగ్రిగోల్డ్ భూములను హైకోర్టు సిఐడి డిజిపికి అప్పజెప్పడంతో సిఐడి డిజిపి ఆదేశాల మేరకు గుంటూరు ఆర్వో పర్యవేక్షణలో గుంటూరు సిఐడి ఇన్‌స్పెక్టర్ ఎన్ వెంకటేష్, వారి సిబ్బంది విశాఖ పట్నం సిఐడి ఇన్‌స్పెక్టర్ పివి నరసింహారావు, వారి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి భూములపై శనివారం ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలోని అర్ధవీడు, పాపినేనిపల్లి, బొల్లుపల్లి గ్రామాలలో రెవెన్యూ వారి సహకారంతో అగ్రిగోల్డ్ భూములను అమ్మిన రైతులు కానీ, ప్రస్తుతం పొలాలు సాగు చేసుకుంటూ ఉంటున్న రైతులకు రెవెన్యూ వారితో నోటీసులు ఇప్పించారు. ఈ నెల 28వ తేదీ గురువారం నుంచి రైతుల ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ భూములను స్వాధీనపరచుకునేందుకు అర్ధవీడు, పాపినేనిపల్లి, బొల్లుపల్లి గ్రామ రెవెన్యూ విఆర్వోలతో భూములను పర్యవేక్షించబోతున్నారు.

## రేషన్ సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి



**తాళ్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
రేషన్ డీలర్‌లు అందు బాటులో ఉండి రేషన్ సరుకులను సకాలంలో లబ్దిదారులకు అందజేయా లని డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర సూచించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ లు నిర్ధేశించిన సమయాల్లో రేషన్ షాపులను తెరిచి ఉంచి సరుకులను పంపిణీ చేయాలని, రేషన్ ధరల పట్టికను తప్పనిసరిగా ఉంచాలని, తూకం ఖచ్చితంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి పంపిణీ ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల రేషన్ పంపిణీకి సంబంధించి 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులు దివ్యాంగులకు 26 తేదీ నుండి 30వ తేదీ వరకు డీలర్‌ల ద్వారా రేషన్ కార్డుదారుని ఇంటి వద్దనే పంపిణీ చేయాలని సూచించారు. దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీ చేయడంలో మండలం వెనుకబడి ఉందని, త్వరగా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పి. చంద్రశేఖరరావు, డీలర్ల సంఘం అధ్యక్షుడు పిన్నిక రమేష్, డీలర్లు సుబ్బారెడ్డి, పెరిరెడ్డి, బ్రహ్మారెడ్డి, సాయి, బ్రహ్మారెడ్డి, మాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్‌ని నిమజ్జనం



**తాళ్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
తాళ్లూరులోని ఏబీసీ హైస్కూల్లో చిన్నారులు ఏర్పాటు చేసుకున్న గణనాధునికి మూడు రోజులు ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సాహంగా గంగ ఒడికి చేర్చారు. ఏబీసీ హైస్కూల్ కరస్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కే. వెంకటేశ్వర రావు, డైరక్టర్ కాలేషాబాబులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా విద్యార్థులు భక్తి భావంతో పెరిగితే సమాజంపట్ల మరింతబాధ్యత ఉంటుందని అన్నారు. ప్రతిచిన్న విషయాన్ని గ్రహించి సూక్ష్మంగా ఆలోచించి, కష్టాన్ని సైతం ధైర్యం ఎదుర్కొనే నైజం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు కోలాటం చేస్తూ కేరింతలు కొడుతూ స్వామివారిని గంగ ఒడికిచేర్చారు. చిన్నా పెద్దా డ్యాన్సులు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ముందుకు కదిలారు.

## బర్లీ పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేయాలి

**- వెంటనే రైతులకు ఖాతాకు కొనుగోలు చేసిన పొగాకు డబ్బులు జమ చేయాలి**

**- సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా**



**నాగులుప్పలపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
రైతుల వద్ద ఉన్న బర్లీ పొంగాకును రాష్ట్ర ప్రభుత్వం చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన విధంగా వెంటనే కొనుగోలు చేయాలని చేసిన వెంటనే రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన పొగాకు డబ్బులను జమ చేయాలని రైతు సంఘం జిల్లా, మండల అధ్యక్షులు జే. జయవంతిబాబు, టి. శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఈదుమూడి, ముప్పాళ్ళ, తిమ్మసముద్రం, ఒమ్మెవరం, కండ్లగుంట, నాగులుప్పలపాడు, పోతవరం తదితర గ్రామాల్లో బర్లీ పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రైవేటు కంపెనీలు బర్లీ పొంగాకు ఎంత ఉన్న కొనుగోలు చేస్తామని రైతులను ప్రోత్సహించి బర్లీ పొగాకును సాగు చేయించారు. తీరా పంట చేతికి వచ్చిన తరువాత కొన్ని కంపెనీలు కొనుగోలు చేయకుండా చేతులెత్తి వేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు, రైతు సంఘాలను సంప్రదించారు. దాంతో ఆ సంఘాల ఆధ్వర్యంఓల రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి బర్లీ పొగాకు పూర్తిగా కొనుగోలు చేయాలని పలు దఫాలుగా ఉద్యమించారు. దాంతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, మార్క్ ఫెడ్‌ను రంగంలోకి దింపి రెండు నెలల నుండి కొనుగోలు ప్రారంభించింది. అయినప్పటికి సగం మంది రైతుల వద్దనే కొనుగోలు చేశారు. ఇంకా సగం మంది రైతులు ఒక్క చెక్కుకూడా అమ్ముకోలేక నిల్వ చేయడానికి వసతులు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమేరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ఎకరానికి 50 వేల మేర నష్టం వస్తుందని అసలు కొనకపోతే పూర్తిగా నష్టపోతామని చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు దారి తీస్తుందని కూలీలకు కూడా డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చివరి ఆకు వరు కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ధర్నాలో మండలంలోని బర్లీ పొగాకు సాగు చేసిన రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బర్లీ పొగాకు రైతులు పాల్గొన్నారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వేమూరి, ఎమ్మెల్యే బీఎన్



**నాగులుప్పలపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు తండ్రి పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి, వేమూరి శాసనసభ్యులు నక్క ఆనంద్‌బాబుతో కలిసి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీసెల్ సెక్రటరీ దేవతోటి సుందరయ్య, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్ మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, కనగాల శ్రీనివాసరావు, కాట్రగడ్డ చంద్రబాబు, మండలఎస్సీసెల్ అధ్యక్షులు జాన్సన్, సెల్వం, నందిగం కోటయ్య, మెట్టు సుబ్బుయ్య, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చన్నపాలెంలో ఉచిత వైద్య శిబిరం

**- జ్వరపీడితుల నుంచి రక్తపూతలు సేకరణ**



**కొనకనమిట్ల, ఆగష్టు 30, ప్రభతవార్త**
బుచ్చన్నపాలెంలో శనివారం ముందస్తు జాగ్రత్తగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శరత్ చంద్ర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బందితో ఇంటింటా తిరిగి జ్వరాలు భారిన పడిన వారికి సూచనలు చేశారు. జ్వర పీడితుల నుంచి రక్తపూతల సేకరించారు. మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, దోమలు కుట్టకుండా పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అవసరం అయిన ప్రతి చోట ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఓ. కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ కే. మెరీనా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌ఎఫ్ సుప్రజ, ఏఎన్‌ఎంలు విజయ, రాణి, ఆశాలు తదితరులు ఉన్నారు.

## తూర్పునాయుడుపాలెం క్లస్టర్ సమావేశం



**టంగుటూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
తూర్పునాయుడుపాలెం క్లస్టర్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వీ సుధారాణి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా క్లస్టర్‌నోడల్ అధికారి టంగుటూరు మండల విద్యాశాఖాధికారి చెల్లి ఆనందరావుహాజరయ్యారు. ఈ సమావేశంలో క్లస్టర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వల్లూరు కారుమంచి, క్లస్టర్ పరిధిలోని 10 మండలప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యాప్ నందు విద్యార్థుల హాజరు, వారి మార్కులను నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచాలని మధ్యాహ్నం బడి భోజనం సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులు 100 శాతం హాజరయ్యేటట్లు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంలు రమణారెడ్డి, శ్రీనివాసరావు, సీఆర్‌పీ డి. శ్రీనివాసులు, సిబ్బందిపి. సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7_7.qxd 8/31/2025 12:52 AM Page 1



## విద్యా పరిరక్షణ యాత్రకు సంఘీభావం తెలిపిన
# ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కంకణాల



**కొనకనమిట్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త**
విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఉదయం కనిగిరిలో యాత్ర బృందానికి అభినందనలు తెలిపి వారికి సంఘీభావంగా కొనకనమిట్ల వరకు సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర ప్రకాశం జిల్లా విద్యార్థి ఉద్యమానికి ఉందని, సంక్షేమ హాస్టల్లో సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యా సంస్థల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు ఎస్ఎఫ్ఐ నాయకత్వాన జరిగాయని అన్నారు. ఆ స్ఫూర్తితో జరుగుతున్న విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని, ఈ యాత్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపిస్తుందని, విద్యార్థి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని, ఫీజు రియింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలన చేసి పరిష్కారం చేయాలని, జిల్లాలో ఏకేయూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ , మార్కాపురం మెడికల్ కాలేజీల నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. యాత్రకు స్వాగతం పలికిన వారిలో కొనకనమిట్ల సీఐటీయు మండల కార్యదర్శి పి.శ్రీను, సీపీఐ పొదిలి ప్రాంతీయ కార్యదర్శి బాలనరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్రలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సీహెచ్ వినోద్, జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, జిల్లా నాయకులు కే.విజయ్, ఎస్.అరుణ్, గంగాంజి, నాగరాజు, ఆనంద్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నాగార్జున



**సంతనూతలపాడు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుడిపాడు అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గ్రామ వైసీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ముఖ్య అతిథిగా పూజల్లో పాల్గొన్నారు. జిల్లా వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుడిపాడుకు చెందిన గాండ్ల పెద్దబాబు జన్మదినంలో భాగంగా డాక్టర్ మెరుగు నాగార్జున, పెద్దబాబులు కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ మంత్రి నాగార్జున వైసీపీ యువనేత పెద్దబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, మద్దిపాడు ఎంపీపీ వి.అరుణ కోటిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, గుడిపాడు సర్పంచ్ కుంచాల పుష్ప, సుబ్బారావు, ఎంపీటీసీ టి.సుజాత, గుడిపాడు వైసీపీ అధ్యక్షులు తానిపర్తి శేషిరెడ్డి, సొసైటీ మాజీ డైరక్టర్ కే.హరిబాబు, మాజీ ఎంపీటీసీ పొదిలి మాలకొండయ్య, వైసీపీ నాయకులు కుంచాల సుబ్బారావు, జి.పెద్దబాబు, పి.అంజయ్య, తిరుమలశెట్టి ఆంజనేయులు, బత్తుల విజయ శేఖర్‌రెడ్డి, ఆవుల జనార్ధన్, వైసీపీ నేతలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. అర్చకులు పి.వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

## పదోన్నతిపై బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్ శకుంతలకు ఘన సత్కారం



**సంతనూతలపాడు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం లో పదోన్నతిపై బదిలీ అయిన సీనియర్అసిస్టెంట్ ఏ.శకుంతలను సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తదితరులు దుశ్శాలువాతో సత్కరించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా శకుంతల మూడు సంవత్సరాలు పాటు పని చేశారు. శకుంతల మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఏవో)గా పదోన్నతిపై పర్చూరు మండలానికి బదిలీ అయ్యారు.శకుంతల ఇక్కడి నుండి రిలీవ్ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్గా శకుంతల చేసిన సేవలను ఎంపీడీఓ సురేష్‌బాబు తదితరులు తమ తమ ప్రసంగాల్లో కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎస్.ప్రతాప్‌కుమార్, ఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్‌జీయుకేటీ ఒంగోలు క్యాంపస్‌లో ఆర్అండ్‌బి సెల్‌ను ప్రారంభించిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సాండ్రా



**సంతనూతలపాడు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ఒంగోలు క్యాంపస్‌లో శనివారం నాడు హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కంపెటేటివ్ ఎగ్జామ్ సెల్,రీసెర్చ్ డెవలప్‌మెంట్ సెల్‌ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సాండ్రా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఈ సెల్ ప్రాముఖ్యతను వివరిస్తూ, విశ్వవిద్యాలయంలో ప్రతి విద్యార్థి ఉన్నత ఉద్యోగావకాశాలు పొందడం లేదా ఉన్నత విద్య కొనసాగించడం తన దృష్టి(విజన్) అని, ఆ దిశగా తాను అన్ని ప్రయత్నాలు చేస్తానని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సాండ్రా తెలిపారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కంపెటేటివ్ ఎగ్జామ్ సెల్ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, పోటీ పరీక్షల మార్గదర్శకతను అందిస్తుందని,ఆర్అండ్‌డి సెల్‌ద్వారా అధ్యాపకులు,విద్యార్థులు సంయుక్తంగా పరిశోధనాత్మక కార్య కలాపాలు నిర్వహించి ఆవిష్కరణలకు వేదికఅవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.సి.చంద్రశేఖర్, ఎం.రూపెన్ కుమార్(డిప్యూటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్కే మీరావలి(ఫైనాన్స్ ఆఫీసర్), ఆర్.దిలీప్(డీన్ స్టూడెంట్ వెల్ఫేర్), డాక్టర్ వరుణ్ తేజ్, సామ్యు ఎల్(హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కంపెటేటివ్ ఎగ్జామ్ సెల్ ఇన్‌ఛార్జ్),ఆమె బృందం డాక్టర్ రవివంద్ర,తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు సెల్‌ల స్థాపనతో విద్యార్థులు ఉన్నత విద్యా,ఉద్యోగ అవకాశాల దిశగా మరింత బలంగా అడుగులు వేయడమేకాకుండా,విశ్వవిద్యాలయంలో పరిశోధనా వాతావరణాన్నిమరింతబలోపేతం చేయనున్నాయి.

## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలి
### - ఎంఈఓ గిరిధర శర్మ



**రాచర్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేయాలని మండల విద్యాశాఖ అధికారి వి గిరిధరశర్మ సూచించారు. రాచర్ల జెడ్‌పిహెచ్ పాఠశాలలో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మన్ బిఎల్ రామనాయక్ అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ రేట్‌ను తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని పెంచేందుకు, సత్ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టత మెరుగుపరచి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే సీఎం చంద్రబాబు లక్ష్యం

- ఏడాదిలో మహిళలకు అద్భుత పథకాలు - బాబు సూపర్‌సిక్స్‌తో మహిళల అభ్యున్నతి
- రూ.11.25 కోట్ల డ్వాక్రా రుణాల అందజేత - స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ఏలూరి





**మార్టూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు అనేక సంక్షేమఅభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. 2004లోనే సీఎం చంద్రబాబు చదువుకునే ఆడ బిడ్డల కోసం ఉచితంగా సైకిల్స్ అందించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. మా అమ్మగారు పట్టుదలతో నన్ను చదివించారని ఆమె ప్రోత్సాహంతోనే ను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రతి నెల రాజకీయాలకు అతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను పొగాకు కంపెనీలు మోసం చేశాయని, ప్రభుత్వాన్ని ఒప్పించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగష్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. తల్లికి వందనం, దీపం 2, ఆడ బిడ్డ నిధి పథకాలను అమలు చేస్తు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జరుగుల సంధ్య, జయమ్మ, మహిళా అధ్యక్షులు బత్తుల కృష్ణవేణి, ఉప్పుటూరు రమాదేవి, కర్రీ నాగేంద్రమ్మ, శారద, వనజ, పద్మావతి, రావిపాటి సంధ్య, జంపని రాధా, శాంతి, మాధవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగొల్లపల్లిలో వైభవంగా గణేశ్ నిమజ్జనోత్సవం వేడుకలు



**హనుమంతునిపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
మండలంలోనిపెద్దగొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలు ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ హారతి చేసి నిమజ్జనోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు జై బోలో గణేశ్ మహారాజ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరంతా ఊరేగింపుగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్లపల్లి పంచాయతీ కన్వీనర్ దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సానికొమ్ము వెంకట స్వామిరెడ్డి, సానికొమ్ము అంజిరెడ్డి, సానికొమ్ము జయరామిరెడ్డి, వెంపాటి అనిల్ కుమార్‌రెడ్డి, సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నెమలిగుండానికి భారీగా వరదనీరు

- ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు
- భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఈవో నాగయ్య సూచనలు





**రాచర్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త**
మండలంలోని జేపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి క్షేత్రంలోగల నెమలిగుండంకు ఇటీవల కురుస్తున్న, కురిసిన వర్షాలకు భారీగా వరదనీరు చేరుతుంది. దీంతో గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. శనివారం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి చేరుకోవడంతో వారికి ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి బి నాగయ్య తమ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు స్నానమాచరించే విషయంలో, వాగు దాటే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు. గుండం వద్ద, ఆలయ ప్రాంగాణంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని భక్తులు వారి సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తులను ట్రాక్టర్ సహాయంతో వాగు దాటించారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పెండింగ్ కేసులపై దర్యాప్తు వేగవంతం చేయాలి
### - ఎస్పీ ఏఆర్ దామోదర్




**కొనకనమిట్ల, ఆగష్టు 30, ప్రభాతవార్త**
పెండింగ్ కేసులపై దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. కొనకనమిట్ల, పొదిలి పోలీసు స్టేషన్‌లను ఆయన శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో యుఐ కేసులు తగ్గించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్‌లోని లాకప్, ఉమెన్ హెల్ప్ డెస్క్, జీడీ, సీడీ ఫైల్స్, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతల గురించి చర్చించి, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయా స్టేషన్ల ఎస్సైలు ప్రభాకర్‌రెడ్డి, వేమనలకు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. యుఐ కేసులలో పురోగతి సాధించాలని, పీటీ కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. కేసులలోనైనా పురోగతి సాధించడం కీలకమని, కేసుల దర్యాప్తు కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. వీరితో పాటు పొదిలి సీఐ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మహిళ కళాశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

**చీరాల టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త**
యార్లగడ్డ అన్నపూర్ణ మహిళ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.శివాంజనేయ ప్రసాద్ కళాశాలకు వాటర్‌ఫిల్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాలేజీలో ఎంతో కాలం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఈ రోజున అదే కాలేజీకి వాటర్ ఫిల్టర్‌ను బహుకరించడం ఎంతో ఆనందదాయకమని ప్రతి ఒక్కరు ఇదే విధంగా ఆలోచించి కాలేజీ అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మురళి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కోలాహలంగా గణేష్ నిమజ్జనం



**సింగరాయకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
వినాయక చవితి పర్వదినం పురస్కరించు కొని గత నాలుగు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణేష్ విగ్రహాలును శనివారం నిమజ్జనానికి తరలించారు.మండల కేంద్రంలోని పాత సింగరాయకొండ గ్రామంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహాలు ను ప్రత్యేక అలంకరణతో వాహనాలపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. ముందుగా కోలాహలంగా ఉట్టి కొట్టి సందడి చేశారు. గ్రామ పుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చిన గణనాధులకు భక్తులు పూలు,పండ్లు, టెంకాయలు సమర్పించి దర్శించుకున్నారు.గణేష్‌ను ఊరేగింపులో యువత డీజేసౌండ్స్,బాణాసంచాలు, నృత్యాలు, కోలాటాల తో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం విగ్రహాలను పాకల సముద్ర తీరానికి తరలించి నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జనాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్.ఐ. బి.మహేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎనికపాడులో గణపతి పూజ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామంలో గల ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గ్రామ తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వేడుకల్లో శనివారం రాత్రి సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చకులు శర్మ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబులను గణపతి వేడుకల నిర్వాహకులు సత్కరించారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి టీడీపీ నాయకులు నల్లూరి లింగయ్య చౌదరి సొంతంగా భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ దాత నల్లూరి లింగయ్య చౌదరిని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వినాయకుని వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మహిళల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### - టీడీపీ నియోజకవర్గం అధికార ప్రతినిధి మహేంద్రనాథ్




**చీరాల టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త**
మహిళల అభివృద్ధికి వారికి సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వ అన్ని వేళలా ముందుండి వారిని ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ అన్నారు. చీరాల పట్టణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ శనివారం ఘనంగా జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుండి గడియారస్తంభం వరకు ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ పథకం విజయాన్ని హర్షించారు. ఈ సందర్భంగా చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మహిళలతో, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారస్తంభం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలోనే ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసానికి తగ్గ ప్రతిఫలం ఇస్తోందన్నారు. ఆగష్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం తక్షణ ఫలితాలు ఇస్తోందని గణాంకాలు చెబుతున్నాయని కేవలం మొదటి వారంలోనే ఆర్టీసీ బస్సులలో కోటి 4 లక్షలకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించగా, వారికి ఏకంగా రూ.41.22 కోట్లు ఆదా అయినట్లు అధికారిక సమాచారం అన్నారు. మహిళల ఆర్థిక భారం తగ్గిస్తూ, వారికి స్వావలంబన, సాధికారిత దిశగా ముందడుగు వేయడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్న ధృడ నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు సూపర్‌హిట్ అవుతున్నాయని నేతలు చెప్పారు. స్త్రీ శక్తి పథకంతో పాటు సూపర్ సిక్స్ కింద ప్రవేశపెట్టిన మిగతా కార్యక్రమాలు కూడా సమాజంలోని ప్రతి మహిళ జీవితంలో మార్పు తీసుకొస్తున్నాయని వారు అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో చీరాల నియోజకవర్గ మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, స్వాతి, లలిత, పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



**చీరాల టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త**
కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థినీ, విద్యార్థులకు సీనియర్లు ఆతిథ్యమిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వారిని ఆహ్వానించారు. అందులో భాగంగా శనివారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు, ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రరీయన్ పుల్లగూర జయశీలరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎజ్రా, రిటైర్డ్ పీడీ డేటా విద్యా సాగర్, రికార్డు అసిస్టెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు వాక్య పరిచర్యను అందించారు. నూతనంగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలుకుతూ వేడుకలు నిర్వహించడం శుభపరిణామమని వారి మధ్య ఎటువంటి అరమరికలు లేకుండా రానున్న కాలంలో కలిసిమెలిసి విద్యను అభ్యర్ధించడానికి మంచి వాతావరణాన్ని ఇలాంటి కార్యక్రమాలు ఎంతైనా మంచిదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాదని, వ్యక్తిత్వ వికాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాలలో కూడా ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలతో సందడి చేశారు. సీనియర్లు, జూనియర్లు మధ్య స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబించే వినోదాత్మక ఆటలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, షిఫోరా, మంజుల, సుమ,చినపాప,షీలా,గాస్పర్,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

8_8.qxd 8/31/2025 12:53 AM Page 1



## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన యువరాజ్ దంపతులు



**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని సుభాష్ రోడ్డులో వెలసిన వినాయక మండపంలో శుక్రవారం రాత్రి ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు దర్శి వెంకట సుబ్రహ్మణ్యం(యువరాజు)-సుధారాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అడ్డంకులు లేకుండావిజయవంతంగా కొనసాగాలని గణనాథుడిని ప్రార్థించారు. ప్రజాసంక్షేమం కోసంఅభివృద్ధి పథకాలు సజావుగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతవెంకటేశ్వర్లు-ధనమ్మ,నార్లపాటికిషోర్ అన్న రంగనాయకులు - లక్ష్మీ కుమారి, చింతలపూడి వెంకటేశ్వర్లు, రాజా తదితరులు పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు. మండప కమిటీ సభ్యులు కూడా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## టకారిపాలెం గణేష్ మండపంలో పూజలు చేసిన దద్దాల



**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు టకారిపాలెం గణేష్ మండపాన్ని శనివారం సందర్శించిన కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దద్దాలని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్,జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వరిమడుగు రమణారెడ్డి,గురవయ్య,శ్రీకాంత్,మాలకొండారెడ్డి,వరిమడుగు శ్రీనివాస్‌రెడ్డి,ద్వారకమల్లి కోటిరెడ్డి,రాచర్ల శ్రీనివాసులు, మిట్ట రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి పింఛన్, ఇళ్లు అందేలా చర్యలు

### - కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం వార్డు సంక్షేమ, అభివీద్ది కార్యదర్శుల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడారు. వికలాంగుల ఉపసంహరణ నోటీసుల విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పక పింఛన్ నగదు అందజేయాలని ఆయన ఆదేశించారు. అనర్హుల కింద నోటీసులు జారీ చేసిన సందర్భంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. పింఛన్ల పంపిణీ, నోటీసుల జారీపై నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హౌసింగ్ డీఈ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పేదకుటుంబానికి పక్కా ఇళ్లు కట్టించాలన్నారు. లబ్ధిదారుల చేత సెప్టెంబర్ మాసాంతం లోపు ఇళ్ల నిర్మాణ దశలను పూర్తి చేయాలని సూచించారు. అర్హులందరి ఇళ్లు నూరుశాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ జె.అశోక్, సచివాలయ అడ్మిషన్లు, ఏమెనిటి సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## దళితపేటలో మంచినీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యవైఖరి వీడాలి

### - దళిత సంఘాలు నిరసన



**దర్శి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
దర్శి మండలం అనపర్తివారిపాలెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ తహశీల్దార్ తలారి దేవప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు సమాజంలో అన్ని సామాజిక వర్గాలు హక్కులపై అవగాహన పెంచుకుని చైతన్యవంతులై ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోవాలని ఆయన సందర్భంగా కోరారు. రాష్ట్ర దళిసేన దర్శినియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే మాట్లాడుతూ ఈ రోజు కూడా దళితులను అంటరాని వారిగా చూస్తూ ఇదే గ్రామంలో దళితులు ప్రైవేటు బలాలపై కూర్చోనివ్వకుండా నేటికి దళితులను కులవివక్షకు అంటరానితనానికి గురి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గర్నిపూడిన ప్రేమ్‌కుమార్, ఎక్స్ ఎంపీటీసీ రాచపూడి ఇర్మియ, గ్రామ వీఆర్వో మురళి, హౌసింగ్ ఏఈ షాకీర్, భాష, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం



**దర్శి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
దర్శి పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘం కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ నందు చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశంజరిగింది. ఈ సమావేశాల కు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, హాజరయ్యారు.ఈ సమావేశంలో జరుగు అభివృద్ధి పనుల గురించి, దర్శి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మార్చురీ గది నిర్మాణం గురించి, దర్శి పురపాలక సంఘ పట్టణ పరిధిలోని అనధికార వాటర్ టాప్స్ ను రెగ్యులర్ చేసుకొనుట గురించి చర్చించారు.

## రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ శిక్షణా శిబిరం



**ముండ్లమూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గల సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన 90 మంది ఉపాధ్యాయులకు రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ శిక్షణా శిబిరం జరుగుతుంది.ఈ శిక్షణ ఆగష్టు 27న ప్రారంభమైంది.సెప్టెంబర్ 10 వరకు కొనసాగుతుంది.ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశం ప్రాధమిక తరగతి బోధనలో పప్పెట్రి ద్వారా జాయ్ ఫుల్ లెర్నింగ్ జరిగేలా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడం, విద్యార్థుల్లో జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించడం ఈ శిబిరంలో భాగంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ ప్రాంతీయ సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తుండగా శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధ్యాయ బృందం జడ్పీహెచ్ఎస్ పెద్ద ఉల్లగల్లు టీచర్ బేతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపద గురించి పీపీటీ ప్రదర్శన ఇంకా కోలాటం, ధింసా నృత్యం, జానపథ గానం ఇలా అనేక ప్రదర్శనలు చేసి మన రాష్ట్ర గొప్పతనం గురించి ప్రాంతీయ ప్రదర్శన ఇవ్వడంజ రిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులు అందించిన సాంస్కృతిక ప్రదర్శన విశేషమన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిద్యం వమించే కూచిపూడి నృత్యం సంప్రదాయ కథన కళలు అయిన బుర్రకథ,హరికథలంబాడి నృత్యం,కళంకారి కళలు,హస్తకళల ప్రదర్శన ఆంధ్రసంస్కృతిని ప్రతిబింబించే తెలుగుపాటలు ప్రదర్శనలోని వైవిద్యం,రంగుల హరిత, సంప్రదాయాల లోతు ఇతర రాష్ట్రాల శిక్షణార్ధుల ప్రశంసలు అందుకుంది. ఉదయ్‌పూర్‌లో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు జ్ఞానమార్పిడి వేదికగా నిలిచి, సృజనాత్మక బోధన పద్దతులను అభివృద్ధి చేయడంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ భావనను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న దద్దాల నారాయణ

**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి మండలం చల్లగిరిగల పంచాయతీ గులుగులూరివారిపల్లిలో శనివారం గణేష్ నిమజ్జన ఊరేగింపులో వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణాదవ్ కార్యక్రమంలో పాల్గొని, ట్రాక్టర్ నడిపి భక్తులలో ఉత్సాహాన్ని నింపారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం,ఐశ్వర్యం నిండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దద్దాలను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పచ్చువ వెంకటసుబ్బయ్య చౌదరి, గుండవనేని వెంకట్రావు చౌదరి, గుంటూరి వెంకటేశ్వర్లు చౌదరి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పొంకం చిన్నయోగి, గులుగులూరి ఆదిరెడ్డి, గులుగులూరి వెంకట్‌రెడ్డి, మిట్ట రమేష్‌రెడ్డి, నరసయ్య, కాసుల రాజు,లక్కు సూర్య నారాయణరెడ్డి, గులుగులూరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాటి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పలువురు ప్రముఖులు

### - భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించిన పసుపులేటి వీరయ్య దంపతులు

### - హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు





**పామూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలోని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ విఘ్నేశ్వరునికి పామూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల ప్రముఖులు, పలువురు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి కుటుంబ సభ్యులు, ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. అనంతరం పసుపులేటి వీరయ్య దంపతుల ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని, అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. వినాయక చవితి నుంచి విఘ్నేశ్వరుని మండపం వద్ద ఆకుపాటి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చెంచు కొండయ్య, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, యూనియన్ బ్యాంకు అధికారులు, సిబ్బంది, విద్యుత్ శాఖ ఏడీ కృష్ణారెడ్డి, విద్యుత్‌శాఖ ఎంఈఓ కోటిరెడ్డి,పలువురు ఉపాధ్యాయులు, ఎఫ్‌సీ గోడౌన్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవీ అరవిందరెడ్డి, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, పోతురాజు వెంకటరత్నం,ఎంపీటీసీ నయబా, జనసేన యలమందల రహిముల్లా, నరసింగు సాంబయ్య,మోబీనా మౌలాలి, గద్దెసుధాకర్, వాయినేని రాఘవ, వార్డు మెంబర్లు ఆవుల నారాయణ, నీరుకట్టు రసూల్, సందాని, గుత్తి మహేష్, ఇండ్ల నరసింహారావు,గుత్తి కొండయ్య, ఖాజారంతుల్లా, గద్దె శేషు, మెడబలిమి వెంకటరావు, ఫత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నించగానే తొలగింపు

### - ఆర్టీసీ గ్యారేజీ కార్మికుల ఆవేదన



**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి ఆర్టీసీ డిపో గ్యారేజీ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసులు కార్మికులపై అవినీతి, శ్రమ దోపిడికిపాల్పడుతున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. అవినీతి గురించి ప్రశ్నించిన 8 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల నుండి తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి డిపో గ్యారేజీలో 21 మంది కార్మికులు స్వీపింగ్, వాషింగ్, మ్యాపింగ్ పనులు చేస్తున్నారు. నెలకు 10,383 వేతనం, 4 సెలవులు ఇవ్వాల్సి ఉన్నా, అవి అమలు కాకపోవడమే కాకుండా వేతనం ఖాతాలో జమచేసి, అందులో 383తో పాటు సెలవు వేతనాన్ని కూడా తిరిగి వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు.అలాగే పీఎఫ్ డబ్బులు కూడా తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ అంగీకరించని వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నాడని కార్మికులు తెలిపారు. ఈ పరిస్థితిని నిరసిస్తూ సీఐటీయు జిల్లా నాయకులు పీసీ కేశవ ఆధ్వర్యంలో శనివారం డిపో మేనేజర్ సయానా బేగం వినతిపత్రం సమర్పించారు. తొలగించిన ఎనిమిది మందిని వెంటనే విధుల్లోకి చేర్చాలని, సూపర్‌వైజర్‌పై కఠిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ సయానా బేగం మాట్లాడుతూ కార్మికులఫిర్యాదులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని, సూపర్‌వైజర్ అక్రమాలపై కాంట్రాక్టర్‌కు సమాచారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు అడివయ్య, ప్రసాద్, ఇమ్మానియేలు, నాగేంద్ర, డేవిడ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేముల గ్రామంలో వినాయకుని నిమజ్జన వేడుకలు



**ముండ్లమూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
మండలంలోని వేముల గ్రామంలో వేముల పడమట బజార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని పండుగ సందర్భంగా మూడు రోజులు పాటు పూజలు అందుకుని మూడో రోజు గ్రామంలో వినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనికి ముందుగా పంది కోటయ్య తొమ్మిది కేజీల లడ్డుని పండుగ సందర్భంగా వినాయకునికి సమర్పించగా 12 కేజీల లడ్డు పాట నిర్వహించగా, ఈ లడ్డు పాటలో పలువురు పాల్గొని చివరగా వేముల గ్రామానికి చెందిన సూరా కోటిరెడ్డి అత్యధికంగా 29000 పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని గ్రామంలోని పలు వీధుల్లో నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు చేసుకుని మహిళలు, యువతీ, యువకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం వినాయక విగ్రహాన్ని వేముల గ్రామంలో ఉన్న పెద్ద కాలువలో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేముల గ్రామంలోని పడమట బజారు యూత్, గ్రామంలోని ప్రజలు, మహిళలు, యువతీ, యువకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లా గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులు

**దొనకొండ,ఆగస్టు 31,ప్రభాతవార్త**
30, 31 వ తేదీలలో ప్రకాశం జిల్లా గ్రామీణ విలేఖరులకు పునశ్చరణ తరగతులను సి. ఆర్. మీడియా అకాడమి నిర్వహిస్తున్నదనీ ఈ కార్యక్రమాన్ని గ్రామీణ విలేఖరులు సద్వినియోగం చేసుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పునశ్చరణ తరగతులు సౌజన్య ఫంక్షన్ హాల్, మార్కాపురం నందు ఆగష్టు 30, 31 వ తేదీలలో జరుగుతాయి. ఈ కార్యక్రమం శనివారం 30 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది. సభా కార్యక్రమం అనంతరం తరగతులు ప్రారంభం అవుతాయి. 2 రోజుల కార్యక్రమంలో తొలి రోజున క్రైమ్ రిపోర్టింగ్, గ్రామీణ వార్తలు, కధనాలు, ఫ్యాక్ట్ చెక్ అనే అంశాలపైన తదుపరి 2వ రోజున ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI), పత్రికా భాష, ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ లో మెళకువలు, నెట్వర్క్ అండ్ కోఆర్డినేషన్ అనే అంశాలపై సీనియర్ జర్నలిస్టులు శిక్షణ ఇస్తారని చైర్మన్ తెలియజేశారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన తాళ్లూరి మహేష్

### - అరుణకుమారి దంపతులు



**కనిగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని సుదర్శన్ వద్ద ప్రతిష్ఠాత్మకం గా ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని శనివారం ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు, మాతా జువెలరీస్ అధినేత తాళ్లూరిమహేష్, అరుణకుమారి దంపతులు సందర్శించారు.ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి,తాము చేసే ప్రతి కార్యం విజయవంతంగా జరగాలని, ఎటువంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని వినాయకుడిని ప్రార్థించారు.గణేష్ మండపం భక్తులతో సందడిగా మారగా, తాళ్లూరి దంపతుల పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య సమాజానికి చెందిన పలువురు పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దద్దాల



**పామూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పామూరు పలు వీధుల్లో గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ గణనాథుడి దివ్య ఆశీస్సులతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ప్రజలందరూ నిండునూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితుల చేత ఆశీర్వచనం పొంది స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, యాదాల సాయికిరణ్, కల్లూరి రామిరెడ్డి, గట్ల భాస్కర్‌రెడ్డి,ఆవుల భాస్కర్‌రెడ్డి, షేక్ చాంద్‌భాషా, ఇర్రికృష్ణారెడ్డి,మంచికంటి మధు,చల్లా సుబ్బారావు, కొత్తూరి వెంకట గోపాల్ పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనాలలో అప్రమత్తంగా ఉండాలి

### - సీఐ భీమా నాయక్




**పామూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పామూరుమండలంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సీఐ భీమా నాయక్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలోనిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకుల కు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు వారు ఏర్పాటు చేసిన చోటే విగ్రహాలను నిమజ్జనం చేయాలని పోలీసులు ప్రత్యేకనిఘాతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులు పోలీసులకు సహకరించి పగలు మాత్రమే నిమజ్జనం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భీమా నాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ భీమానాయక్, ఎస్సై కిషోర్‌బాబు, పంచాయతీ ఈవో అరవిందరెడ్డి పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**కొనకనమిట్ల, ఆగష్టు 30, ప్రభాతవార్త**
మండలంలోనిచౌటపల్లి గ్రామంలో శ్రీ వెంకట సాయినాథ్,వెంకటేశ్వర ఎరువులుపురుగు మందు ల దుకాణాలను శనివారం విజిలెన్స్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీఐ రాఘవరావు ఆధ్వర్యంలో ఈతనిఖీలు నిర్వహించారు. ఇందు లో భాగంగా ఎరువులు రెండు షాపులు కలిపి రూ.2,80,500కి స్టాక్‌సేల్స్ ఇవ్వడం జరిగింది. ఎరువులని ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని, సకాలంలో ఎరువులు రైతులకి అందజేయాలని సూచించారు. గ్రౌండ్ బ్యాలెన్స్‌కి, స్టాక్‌రిపోర్ట్‌కి సమానంగా ఉండాలని ఎప్పటి కప్పుడు రికార్డులు అప్డేట్ చేసుకోవాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్లు తప్పకుండా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కే.ప్రకాష్‌రావు మాట్లాడుతూ ప్రతి రైతు ఎరువులు కొన్న వెంటనే బిల్లు తీసుకోవాలని ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ రేట్లు అమ్మితే ఆ షాపుల మీద క్రిమినల్ కేసులు పెట్టి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ వ్యవసాయ అధికారి శివ నాగప్రసాద్, సీఐ రాఘవరావు,బృందం పాల్గొన్నారు.



దొనకొండ మండలంలోని నరసింహనాయునిపాలెం గ్రామంలో మూడో రోజు కార్యక్రమంగా మహిళామణులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తూ కోలాటం పాటలతోటి అందర్నీ అలరించారు

31-8P 9_31-8Pg5.qxd 8/30/2025 11:33 PM Page 1



# బడా టెర్రరిస్టు బాగుఖాన్ హతం

## నియంత్రణ రేఖ వద్ద భద్రతా బలగాల కాల్పుల్లో మరో ఉగ్రవాది కూడా కాల్చివేత



బాగుఖాన్ (ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ పోలీసులకు 25 ఏళ్లుగా కొరకురాని కొయ్యగా మారిన గజ టెర్రరిస్టు, కాశ్మీర్‌లోకి వంద మందికి పైగా చొరబాటుదారులను పంపించిన బాగుఖాన్ (50) భద్రతా బలగాల ఎదురు కాల్పుల్లో హతమయ్యాడు. హ్యూమన్ జీపీఎస్‌గా పేరొందిన బాగుఖాన్ పాక్ ఉగ్రవాద సంస్థ హిజ్బుల్ ముజాహిద్దీన్‌కు చెందిన టాప్ కమాండర్లలో ఒకడు. పాకిస్తాన్‌లోని లాహోర్‌కు చెందిన ఈ ఉగ్రవాది 30 ఏళ్లుగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో వుంటూ సరిహద్దు నియంత్రణ రేఖ వెంబడి చొరబాటుదారులను భారత్‌లోకి అక్రమంగా పంపడంలో దిట్టగా పేరుగాంచాడు. ఇప్పటి వరకు ఇతను వంద మందికి పైగా పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపినట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాక్ ఆక్రమిత ప్రాంతం సరిహద్దులో గల నౌషెరా, బందిపోరా, గురెజ్ సెక్టార్ల గురించి బాగు ఖాన్‌కు పూర్తి అవగాహన వుంది. ఎలాంటి కఠినమైన పరిస్థితులు ఎదురైనా, ఎంతటి కఠిన మార్గాలలో అయినా ఉగ్రవాదులను భారత్‌లోకి చొరబడేందుకు అనువైన పరిస్థితులను కల్పించడంలో ఇతను దిట్టగా పేరొందాడు. ఈ క్రమంలోనే ఇతన్ని భద్రతా బలగాలు హ్యూమన్ జీపీఎస్‌గా పిలుస్తుంటారు. దీంతో పాటు ఇతన్ని పాక్ ఉగ్రవాదులు సముందర్ చా చాగా కూడా పిలుస్తుంటారు. అనేకసార్లు ఇతను ఉగ్రవాదులను పంపే క్రమంలో జరిగిన కాల్పుల్లో తప్పించుకున్నాడు. కాగా తాజాగా ఈ నెల 23 వ తేదీన నౌషెరా సెక్టార్ ప్రాంతంలో మరోసారి ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సైన్యంతో పాటు బిఎస్ఎఫ్ బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. భద్రతా బలగాల రాకను గమనించిన బాగుఖాన్ బృందం కాల్పులకు దిగగా సైన్యం కూడా ఎదురు కాల్పులకు దిగింది. ఈ సందర్భంగా ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. మృతుల్లో ఒకరిని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు బాగుఖాన్‌గా గుర్తించా మని సైన్యం శనివారం ఎక్స్ ద్వారా వెల్లడించింది. బాగు ఖాన్‌తో పాటు చనిపోయిన మరో ఉగ్రవాదిని ఇంకా గుర్తించలేదు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పైశాచిక దాడి తరువాత భద్రతా బలగాల కాల్పుల్లో 23 మంది టెర్రరిస్టులు హతమయ్యారు. వీరిలో 12 మంది పాక్ దేశస్తులు కాగా తొమ్మిది మంది స్థానిక ఉగ్రవాదులుగా సైన్యం వెల్లడించింది.




# భార్య వదిలేస్తే జాక్‌పాట్ కొట్టిన భర్త

## రాత్రికిరాత్రే కోటీశ్వరుడు

**న్యూజెర్సీ, ఆగస్టు 30:** అమెరికాలోని న్యూజెర్సీకి చెందిన మైక్ వీర్‌స్కీకి ఉద్యోగం లేదన్న కారణంతో భార్య విడాకులు ఇచ్చిన కొద్ది రోజులకే, అతడికి ఏకంగా రూ.2,280 కోట్ల లాటరీ తగలడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఉద్యోగంలేదని, ఆర్థిక అవసరాలు కూడా తీర్చలేని భర్త ఎందుకని వీర్‌స్కీ నుంచి భార్య విడిపోయి వెళ్లిపోయింది. మైక్ వీర్‌స్కీకి గత 15 ఏళ్ల క్రితం వివాహమైంది. అయితే, అతడికి సరైన ఉద్యోగం లేదు. కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని, బయటకు తీసుకువెళ్లడం లేదని భార్య తరచూ గొడవ పడేది. పదిహేనేళ్ల పాటు ఈ గొడవలు కొనసాగాయి. చివరికి విసిగిపోయిన ఆమె ఇక నీతో కలిసి జీవించలేను అంటూ విడాకులు తీసుకుని వెళ్లిపోయింది. భార్య వదిలి వెళ్లిన తర్వాత మైక్ జీవితం ఊహించని మలుపు తిరిగింది. అతడు కొనుగోలు చేసిన ఓ లాటరీ టికెట్‌కు భారీ జాక్‌పాట్ తగిలింది. దాని విలువ అక్షరాలా 273 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 2,280 కోట్లు). దీంతో అతడు రాత్రికి రాత్రే కోటీశ్వరుడుగా మారిపోయాడు. ఈ వార్త కాస్తా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. నెటిజన్లు దీనిపై ఆసక్తికరంగా స్పందిస్తున్నారు. విడాకులు ఒక జాక్‌పాట్, లాటరీ రెండో జాక్‌పాట్ నువ్వు డబుల్ జాక్‌పాట్ కొట్టావు బ్రదర్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం తెలిసి నీ మాజీ భార్య కచ్చితంగా తిరిగి వస్తుంది చూడు అని మరికొందరు జోస్యం చెబుతున్నారు. మొత్తానికి, మైక్ వీర్‌స్కీ కథ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.




# మాజీ ఎమ్మెల్యే పింఛన్‌కు జగదీప్ ధన్‌ఖడ్ దరఖాస్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పదవీ కాలం మిగిలి ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశరాజకీయాల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా అందుకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ధన్‌ఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 అసెంబ్లీ ఎన్నికల్లో అజ్మేర్‌లోని కిషన్‌గడ్ నుంచి కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. ఆ సమయంలో రూల్స్ కమిటీకి సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛన్‌కు అర్హులు. అలాగే వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. అదే 80 యేళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రస్తుత వయసు 74 యేళ్లు. దాంతో ఆయనకు రూ.42వేల వరకు పింఛన్ లభించనుంది. ఈ పింఛన్ దరఖాస్తు అందిందని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ధన్‌ఖడ్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. లోక్‌సభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. 2003లో బిజెపిలో చేరారు. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులైన ధన్‌ఖడ్ రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే అనూహ్యంగా వైదొలిగారు. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# సుంకాలు అమల్లోనే ఉన్నాయి..

## కోర్టు తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన



**వాషింగ్టన్, ఆగస్టు 30:** వివిధ దేశాలపై అమెరికా విధించిన సుంకాలు అమలులోనే ఉన్నాయని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం సోషల్ మీడియాలో స్పష్టం చేశారు. సుంకాలు చట్టవ్యతిరేకమంటూ అప్పీల్స్ కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వివరణ ఇచ్చారు. సుంకాలు చట్ట వ్యతిరేకమన్న న్యాయస్థానం తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేసేందుకు ట్రంప్ సర్కారుకు కొంత గడువు ఇచ్చింది.'అన్ని సుంకాలు అమలులోనే ఉన్నాయి. సుంకాలు తొలగించాలంటూ అప్పీల్స్ కోర్టు అసంబద్ధమైన తీర్పు ఇచ్చింది. కానీ తుదకు విజయం అమెరికాదే. ఈ సుంకాలను తొలగిస్తే దేశానికి తీవ్ర నష్టం జరగుతుంది. ఆర్థికంగా మనం బలహీనపడతాం. మనం ధైర్యంగా నిలబడాలి' అని ఆయన తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు.

వాణిజ్య లోటు, ఇతర దేశాలు తమపై అన్యాయంగా విధిస్తున్న సుంకాలను అమెరికా ఇక ఎంతమాత్రం సహించదని ట్రంప్ స్పష్టం చేశారు. మిత్ర దేశమైనా ప్రత్యర్థి దేశమైనా అమెరికా కంపెనీలు, రైతులు, ఇతరులకు వాణిజ్యపరమైన అడ్డంకులు సృష్టిస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. సుంకాలు రద్దు చేసిన కోర్టు తీర్పును అంగీకరిస్తే అమెరికా నాశనం అవుతుందని హెచ్చరించారు.

మేడ్ ఇన్ అమెరికా ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, అమెరికా ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఇతర దేశాలపై సుంకాల విధింపు తప్పనిసరి అని ట్రంప్ వాదిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టి దాదాపు 7 నెలలు అవుతోంది. రెండోసారి అధికారంలోకి వచ్చాక డొనాల్డ్ ట్రంప్ సుంకాలనే ప్రధాన ఆయుధంగా మలుచుకున్నారు. సుంకాల బెదిరింపుతో పలు దేశాలను లొంగదీసుకుని డీల్స్ కుదుర్చుకునే ప్రయత్నం చేయడం, లొంగని దేశాలపై భారీగా సుంకాలను పెంచడం చేస్తున్నారు. దీనిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమెరికాలోనే ట్రంప్ సర్కారు నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రస్తుతం భారత్, బ్రెజిల్ ఉత్పత్తులపై ట్రంప్ సర్కారు ఏకంగా 50 శాతం సుంకం విధిస్తోంది.


# దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం, శత్రుత్వం ఉండదు..

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం , శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మ నిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో అన్నారు. పహల్గాం ఉగ్రదాడి – ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోడీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా, ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడడం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు అని మంత్రి పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోడీ చూనా పర్యటనకు వెళుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ట్రంప్ అనారోగ్యంపై సోషల్‌మీడియాలో వైరల్



**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు వెల్లువెత్తాయి. శనివారం 'ఎక్స్' వేదికగా 'ట్రంప్ ఈజ్ డెడ్' అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉండటం కలకలం రేపింది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో వేలాది పోస్టులు వెలువడటంతో 79యేళ్ల ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై జరుగుతున్న ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసినట్టయింది. ఈ వదంతులకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి. ఆగస్టు 27న ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'ఒకవేళ ఏదైనా విషాదం సంభవిస్తే, బాధ్యతలు చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అని అన్నారు. అయితే, అదే సమయంలో అధ్యక్షుడు ట్రంప్ చాలా చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ట్రంప్ రాత్రింబవళ్లు ఎంతో ఉత్సాహంగా పని చేస్తారు. ఆయన ఆరోగ్యం చాలా బాగుంది అని వాన్స్ వివరించారు. అయినప్పటికీ, ఆయన చేసిన 'విషాదం' అనే వ్యాఖ్యను పట్టుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఊపందుకుంది. కొన్ని నెలలుగా ట్రంప్ ఆరోగ్యంపై వివిధ రకాల వార్తలు వస్తున్నాయి. జూలైలో ఆయన చేతిపై గాయపు మచ్చలు, కాళ్ల వాపులతో కనిపించడం చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో మళ్లీ అలాంటి చిత్రాలే బయటకు రావడం, వాటిని మేకప్‌తో కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. దీనికితోడు, ఆయన కొంతకాలంగా బహిరంగంగా కనిపించడం లేదనే ప్రచారం కూడా ఈ వదంతులకు కారణమైంది. అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని తెలుస్తోంది. ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గానే ఉన్నారు. ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో శనివారం తెల్లవారుజామున 3:40 గంటలకు కూడా ఒక పోస్ట్ చేశారు. వాషింగ్టన్ కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 6:40 గంటల సమయానికి ఆయన ఆ పోస్టు పెట్టారు.

# నిరసన తెలిపిన బిజెపి కేడర్‌కు మిఠాయిలు పంచిన రాహుల్




**పాట్నా, ఆగస్టు 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన రాజకీయ యాత్రలో ఓ అనూహ్య చర్యతో అందరినీ ఆశ్చర్యపరిచారు. బీహార్‌లో తనకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న వారికి ఆయన స్వయంగా మిఠాయిలు అందించారు. వోటర్ అధికార్ యాత్ర నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీకి భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కార్యకర్తల నుంచి నిరసన ఎదురైంది. ఇటీవల రాహుల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన తల్లిని ఉద్దేశించి కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వారు నల్ల జెండాలు ప్రదర్శించారు. అయితే, నిరసనకారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయకుండా రాహుల్ గాంధీ వారి వద్దకు మిఠాయిలు పంపించి సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ నిరసనల మధ్యే రాహుల్ గాంధీ తన యాత్రను కొనసాగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు ఎన్నికల సంఘం కూడా కలిసి దేశంలో ఓట్లను దొంగిలిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. బీహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఈ యాత్ర దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఆయన స్పష్టంచేశారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యల వీడియో వైరల్ కావడంతో బీజేపీ తీవ్రంగాస్పందించింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ, సత్యం, అహింస గెలుస్తాయి, అసత్యం, హింస నిలబడవని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలదని, కానీ మోదీ ప్రభుత్వం గెలుపు కోసం ఓట్లను దొంగిలిస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా దొంగతనానికి గురికాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.



# బీహార్ 'సర్' తరహాలోనే తమిళనాడులోను ఓట్ల చోరీ

## అనుమానం వ్యక్తంచేసిన సిఎం స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 30:** తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ కేంద్ర ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించే కుట్ర జరగవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీహార్‌లో జరిగిన తరహాలోనే ఇక్కడ కూడా ఓట్లచోరీకి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా బూత్ స్థాయి ఇన్‌ఛార్జులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయనపిలుపునిచ్చారు. డీఎంకే న్యాయవిభాగం కార్యదర్శి, ఎంపీ ఎన్ఆర్ ఇళంగో కుమార్తె వివాహ వేడుకలో స్టాలిన్ తన భార్య దుర్గా స్టాలిన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్రంలోని పాలకపక్షానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో జరిగిన ఓట్ల చోరీ ఎంతటి తీవ్ర ప్రభావం చూపిస్తోందో అందరికీ తెలుసని అన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన నిరసన ర్యాలీలో తాను కూడా పాల్గొన్నానని, దానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని స్టాలిన్ తెలిపారు. అలాంటి పరిస్థితి తమిళనాడులో పునరావృతం కాకుండా డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్షాల నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అధికారులు ఏవైనా తప్పులు చేయడానికి ప్రయత్నిస్తే వారిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను అడ్డుకునేందుకు ఎన్ఆర్ ఇళంగో న్యాయపోరాటం చేశారని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రశంసించారు. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్‌నేత పి.చిదంబరం, డీఎంకే కోశాధికారి టీఆర్ బాలు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి సామినాథన్, ఎంపీ తిరుచ్చి శివా తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఎనిమిదినెలల్లో 841 మంది ఉరితీత

## ఇరాన్‌లో అత్యంత కఠినంగా ఉరిశిక్షలు అమలు




**టెహ్రాన్, ఆగస్టు 30:** ఇరాన్‌లో మరణశిక్షల అమలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోయిందని ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసమ్మతి గళాలను, వ్యతిరేకతను అణచివేసేందుకు అక్కడి ప్రభుత్వం ఉరిశిక్షలను ఒక ఆయుధంగా ప్రయోగిస్తోందని ఆరోపించింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఆగస్టు 28 వరకు కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే ఇరాన్‌లో కనీసం 841 మందికి మరణశిక్ష అమలు చేశారని యూఎన్ మానవ హక్కుల విభాగం (ఓహెచ్‌సీహెచ్ఆర్) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే ఉరిశిక్షల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు యూఎన్ నివేదిక స్పష్టం చేసింది. కేవలం జులై నెలలోనే 110 మందిని ఉరితీశారని, ఇది గతేడాది జులైలో నమోదైన సంఖ్యకు రెట్టింపు కంటే ఎక్కువని తెలిపింది. మరణశిక్షకు గురైన వారిలో మహిళలు, ఆఫ్గనిస్థాన్ పౌరులతో పాటు బలోచ్, కుర్దులు, అరబ్బుల వంటి మైనారిటీ వర్గాల వారు అధికంగా ఉన్నారని పేర్కొంది. పారదర్శకత లేకపోవడం వల్ల వాస్తవ మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐరాస ప్రతినిధి రవీనా షమ్దాసాని అన్నారు. మైనారిటీలు, వలసదారులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆమె వివరించారు. ఇరాన్‌లో బహిరంగంగా ఉరితీయడాన్ని కూడా ఐక్యరాజ్య సమితి తీవ్రంగా ఖండించింది. ఈ ఏడాది ఇప్పటివరకు ఏడు బహిరంగ ఉరిశిక్షలు నమోదయ్యాయని పేర్కొంది. ఇలాంటి చర్యలు ప్రజల్లో, ముఖ్యంగా వాటిని చూడవలసి వస్తున్న చిన్నారులలో తీవ్ర మానసిక క్షోభకు కారణమవుతాయని షమ్దాసాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మరో 11 మంది ఉరిశిక్ష ప్రమాదంలో ఉన్నారని ఐరాస తెలిపింది. వీరిలో ఆరుగురిపై ప్రవాస ప్రతిపక్ష సంస్థ పీపుల్స్ ముజాహిదీన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇరాన్ (ఎంఈకే) తో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో 'సాయుధ తిరుగుబాటు' అభియోగాలు మోపారు. మిగిలిన ఐదుగురిని 2022 నాటి నిరసనల్లో పాల్గొన్నందుకు దోషులుగా నిర్ధారించారు. వీరిలో కార్మిక హక్కుల కార్యకర్త షరీఫే మహమ్మది కూడా ఉన్నారు.

ఆమెకు విధించిన మరణశిక్షను గతవారమే ఇరాన్ సుప్రీంకోర్టు ఖరారు చేసింది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఈ విషయంపై స్పందిస్తూ, ఇరాన్ తక్షణమే మరణశిక్షలపై తాత్కాలిక నిషేధం (మారిటోరియం) విధించాలని డిమాండ్ చేశారు. "మరణశిక్ష జీవించే హక్కును కాలరాస్తుంది. దీనివల్ల అమాయకులను ఉరితీసే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది" అని షమ్దాసాని తెలిపారు. గత ఏడాది ఇరాన్‌లో 850 మందికి పైగా మరణశిక్ష అమలు చేసినట్లు మానవ హక్కుల సంస్థలు నివేదించగా, ఈ ఏడాది ఆ సంఖ్య మరింత పెరగడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.

## సంక్షిప్తంగా..

### ఉక్రెయిన్ పార్లమెంట్ మాజీ స్పీకర్ ఆండ్రీ పరుబీ దారుణ హత్య



**కీవ్, ఆగస్టు 30:** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు ఓవైపు చర్చలు జరుగుతున్నా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజు రోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. గత రెండురోజులుగా మాస్కో, కీవ్‌పై భారీ దాడు లకు పాల్పడుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ పార్లమెంట్ మాజీ స్పీకర్ ఆండ్రీ పరుబీ దారుణ హత్యకు గురైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. లివివ్ ప్రాంతంలో ఆండ్రీ పరుబీని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి నట్లు తెలిపారు. నిందితుల కోసం అధికారులు తీవ్ర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారన్నారు. నిందితుడికి కఠిన శిక్ష విధిస్తామన్నారు. మరోవైపు డొనెట్స్క్ ప్రాంతంలోని ఓ గ్రామాన్ని తమ దళాలు అధీనంలోకి తీసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ క్షిపణి, విమానయాన సంస్థలతో పాటు, సైనిక, వైమానిక స్థావరాలపై కచ్చితమైన దాడులు చేస్తున్నట్లు పేర్కొంది. కాగా రాత్రి రష్యా జరిపిన సముద్ర డ్రోన్‌దాడిలో 17 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

### భారత్ మిసైల్ దాడులతో సీజ్‌ఫైర్‌కు దిగొచ్చిన పాకిస్థాన్: నర్మదేశ్వర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించిన ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ. ఆపరేషన్ సిందూర్‌తో భారత బలగాలు అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను చేధించాయి. దీంతో దాయాది కాళ్లబేరానికి వచ్చింది. అందుకోసం వైమానికదళం 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని ఆయన వెల్లడించారు. 'యుద్ధాన్ని ప్రారంభించడంసులభమే. ముగించడం అంత సులువైన పనికాదు. దానిని దృష్టిలో పెట్టుకుని మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మోహరింపులు చేపట్టాం' అని ఆయన వెల్లడించారు. నియంత్రణరేఖ వెంట నాలుగు రోజులపాటు ఖచ్చితమైన లక్ష్యాల తో చేసిన మిసైల్‌దాడులతో మే 10నపాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చిందని పేర్కొన్నారు.

### తొక్కిసలాట బాధితులకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం



**బెంగళూరు, ఆగస్టు 30:** ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన సంబరాల్లో జరిగిన ఘోర విషాదంపై దాదాపు మూడు నెలల మౌనం తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం ఎట్టకేలకు స్పందించింది. తీవ్ర విమర్శల నేపథ్యంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది అభిమానుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు శనివారం అధికారికంగా వెల్లడించింది. 'ఆర్సీబీ కేర్స్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తెలిపింది. జూన్ 4న మా హృదయాలు ముక్కలయ్యాయి. మా ఆర్సీబీ కుటుంబంలోని 11 మంది సభ్యులను కోల్పోయాం. వారి లేని లోటును ఏ సాయమూ పూడ్చలేదు. కానీ ఒక తొలిఅడుగుగా, వారి కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున అందిస్తున్నాం. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు. కరుణ, ఐక్యత, నిరంతర సంరక్షణకు ఇదొక వాగ్దానమని ఆర్సీబీ యాజమాన్యం పేర్కొంది.

# రూ.500లకు కక్కుర్తిపడ్డ కానిస్టేబుల్, లాయర్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. నేరస్తులకు ఎస్కార్టుగా వుండే ఓ కానిస్టేబు ల్, మరో మహిళా లాయర్ కేవలం 500 రూపాయలకు కక్కుర్తి పడి ఓ నేరగాడికి ఫోన్ ఇవ్వగా, అతను ఈ ఫోన్‌తో ఏకంగా ఓ బడా వ్యాపారికి ఫోన్ చేసి తనకు వెంటనే కోటి రూపాయలు డబ్బులు కావాలని, లేకుంటే చంపేస్తానని బెదిరించాడు.

తనకు వచ్చిన బెదిరింపు కాల్‌ను వీరేంద్ర రాజ్‌పుత్ అనే వ్యాపారి రికార్డు చేసి దీనిని జిల్లా పోలీసు అధికారులకు ఇచ్చి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా చూశాడు. దీంతో ఈ ఘటన యుపి వ్యాప్తంగా సంచలనం రేపింది.

31-08pg6exHMNWJQE_31-08pg6exHMNWJQE.qxd 8/30/2025 11:53 PM Page 1



# శాఖల మధ్య సమన్వయ లోపం - విద్యార్థులకు శాపం

## విద్యార్థుల పరిస్థితి త్రిశంకు స్వర్గం - ప్రభుత్వం స్పందించి జీవో విడుదల చేయాలి


శ్రీకాళహస్తిలోని ఇంజనీరింగ్ కళాశాల

**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త** సుమారు ఏడు సంవత్సరాల పాటు మూత పడ్డ శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించుటకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పాలకులు చుట్టు ప్రదక్షిణలు చేసి సాధించారు. మూడేళ్ళ పాటు (రూ.120కోట్లు) నిధులు ప్రభుత్వమే భరించుటకు ఒప్పించారు. ఈ నేపధ్యంలో ఈ కళాశాల నిర్వహణను అనంతపురంలోని జేయన్‌టియుకు అప్పగించుటకు ఆ యూనివర్సిటి నిర్వాహాకులు కూడా హాజరై ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఒరెండవ కౌన్సెలింగ్‌లో ప్రవేశాలకు అనుమతించారు. ఈ నేపధ్యంలో 68 మంది ఇక్కడ చేరటానికి ఆప్షన్స్ ఇచ్చారు. అయితే కౌన్సెలింగ్ సమయంలో 37 మంది చేరటానికి సుముఖత చూపారు. రాష్ట్రంలోని ఇతర కళాశాలల్లో తరగతులుకూడా ప్రారంభ మయ్యాయి. అయితే శ్రీకాళహస్తి కళాశాలలో మాత్రం ఇంకా ఎటూ తేలని పరిస్థితి చోటు చేసుకుంది. శాసనసభ్యుడు అనుమతి అయితే సాధించారు. ఆన్‌లైన్లో విద్యార్థులు చేరటానికి సుముఖత చూపారు. అయితే జేయన్‌టియుకు అప్పగించినట్లు దానికి సంబంధించిన ఒప్పందాలపై ఎంఒయులు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ఈ మేరకుజిఓ జారి చేయాల్సి ఉంది. కానీ ఎందుకో ఆ ప్రక్రియ అమలు జరగలేదు. ఇతర కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయి జరుగుతుంటే ఇక్కడ ఆప్షన్ ఇచ్చి చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జేయన్‌టియు ఉపాధ్యాయ బృందం ఇక్కడకు రావాల్సి ఉంది. ఇందుకు ప్రభుత్వం ఒప్పందాలు జరపాలి. ఉత్తర్వులు జారి చేయాల్సి ఉంది. ఈ కళాశాల ఇంత కాలం దేవాదాయశాఖ పరిధిలో సాగింది. ఇక పై అనంతపురానికి చెందిన జేయన్‌టియు సారధ్యంలో నిర్వహించబడుతుందని 'కోడ్ కూడా' ఇచ్చారు. అయితే ఈ మేరకు ప్రభుత్వం ఒప్పందం చేస్తూ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ ప్రతిపాదన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఎపెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి, ఉన్నత విద్యాశాఖలు కలసి ముఖ్యమంత్రి వద్ద చర్చించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఉద్యోగుల మాటేమిటి? ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఎలా నిర్వహిస్తారు. అనే అంశాలపై ఒప్పందం జరగాల్సి ఉంది. శ్రీకాళహస్తిలోని ఇంజనీరింగ్ కళాశాలను జేయన్‌టియు తీసుకుందని తెలియటంతో ఒరెండవ కౌన్సెలింగ్ లో 68 మంది ఆప్షన్‌లు ఎపెట్టారు. వారిలో 37 మంది చేరటానికి సిద్ద మయ్యారు. అయితే ఇక్కడ చోటు చేసుకున్న సందిగ్దంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జేయన్‌టియు నిర్వాహాకులేమో ప్రభుత్వం జివో జారి చేస్తే తాము ముందడుగు వేస్తామని మౌనం వహించారు. ఇక్కడ జేయన్‌టియు వారు అడుగుపెడితే కౌన్సెలింగ్‌లో అవకాశం రాని వారు మరో 70 మంది వరకు చేరటానికి సిద్దంగా ఉన్నట్లు సమాచారం. కానీ రోజులు గడుస్తున్న కొద్ది ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటంలో జాప్యం చేస్తుండటంతో 'భవిష్యత్తు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా' మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపాలి.

# వైభవోపేతంగా సింహాచల వరాహ లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణం

## - వాసవి మార్కెట్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన నిర్వహణ


సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణంలోప్రముఖులు

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో శోభాయమానంగా జరిగింది. గణపతి ఉత్సవ కమిటీ వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్త జనసీరాజనాల నడుమ జరిగింది. శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం ఎదురుగా పట్టణ రథం సెంటర్‌లో వేద మంత్రాల నడుమ భక్తుల సందోహం మధ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవాన్ని ప్రధాన అర్చకులు శ్రీమాన్ కే. సీతారామాచార్యులు, ఉప ప్రధాన అర్చకులు శ్రీమాన్ నృసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సహస్రనామార్చన, నీరాజనం, మంత్రపుష్పములు, లక్ష్మీనారాయణ సుదర్శన హోమం వంటి వైదిక కర్మలు ఘనంగా జరిగాయి. కదలి ఫలములు, పుష్పాలతో స్వామివారి అలంకారం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), శ్రీరామ్ చిన్నబాబు పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి మండల కృష్ణకుమారి, కూటమి నేతలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కూడా భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వేద పండితులు ప్రముఖులను దృశ్యాలువాతో సత్కరించారు. వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణం దర్శించుకున్నారు.

గణపతి ఉత్సవాల మధ్య భాగంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం నందిగామ పట్టణాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపింది. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ఆధ్యాత్మికానందం పొందారు. నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని మండపం వినాయక చవితి సందర్భంగా భక్తులను ఆకర్షిస్తోంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ గణేష్ మండపం సంప్రదాయ శోభతో, ఆకర్షణీయమైన అలంకరణలతో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ (తెదేపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట శాసనసభ్యులు రామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈ భారీ గణనాథుని మండపాన్ని దర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమామహేశ్వరరావు గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక భావనలను, సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను అభినందిస్తూ, ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలను తొలగించి, భక్తులకు సుఖసంతోషాలను ప్రసాదిస్తాడని, ఈ ఉత్సవాలు ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి,

ఐశ్వర్యాన్ని తెస్తాయని ఆకాంక్షించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) గారు కూడా గణనాథుని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, నందిగామ పట్టణంలో ఈ వినాయక చవితి ఉత్సవాలు భక్తులకు ఆనందాన్ని, ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని అందిస్తున్నాయని, నిర్వాహకుల కృషిని ప్రశంసించారు.

# రైల్వే యాంత్రిక విభాగంలో 15మందికి గ్రూపు 'బి' అధికారులుగా పదోన్నతి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 30,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న గ్రూప్ 'బి' పోస్టుల భర్తీకి జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో 15మంది అభ్యర్థులు ఎంపిక చేసినటు 2025ప్యానల్‌ను రైల్వే బోర్డు డిప్యూటీ డైరెక్టర్ రామ్‌నాథ్ సింగ్ విడుదల చేశారు. వీరిలో చెన్నైలోని ఐసిఎఫ్ ఉత్పత్తి కర్మాగారానికి చెందిన వారు ముగ్గురు, ఈశాన్య రైల్వే జోన్‌కు చెందిన వారు ఇద్దరు, ఆగ్నేయ రైల్వే జోన్‌కు చెందిన వారు మరో ఇద్దరు, దక్షిణ మధ్య రైల్వే నుంచి నలుగురు సెంట్రల్ రైల్వే నుంచి ఇద్దరు, నార్థన్ రైల్వే నుంచి మరో ఇద్దరు చొప్పున మొత్తం 15మంది అభ్యర్థులు రైల్వే మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో గ్రూప్ బి అధికారులుగా నియమించబడ్డారు.

# చంద్రగ్రహణం రోజున శివయ్యకు శాంతి అభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త** సెప్టెంబర్ నెలలో రెండు గ్రహణాలు రానున్నాయి. సెప్టెంబర్ 7 పౌర్ణమి రోజు సంపూర్ణ చంద్రగ్రహణం, 21న సూర్యగ్రహణం చోటు చేసుకోనుంది. ఈ ఒరెండు కూడా భారత దేశం దర్శనమిస్తాయి. ఈ నేపధ్యంలో గ్రహణాలకు అతీతంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం రాత్రి 9.58గంటలకు ప్రారంభం అవుతుందని శ్రీకాళహస్తీశ్వరాలయంలోని పండితులు చెబుతున్నారు. 8వ తేది వేకువ జాము 1.26గంటలకు ముగుస్తుందని వివరించారు. 7వ తేది రాత్రి 11.42గంటలకు చంద్రుడు పూర్తిగా కనబడదని వివరించారు. సాధారణంగా గ్రహణం అంటే ఇబ్బంది అని అర్థం. ఈ సమయంలో శాంతింపజేయాలి కాబట్టి ఆ సమయంలో ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు తనకు అలంకరించే కవచంలో తొమ్మిది గ్రహాలను 27 నక్షత్రాలను పొందుపరచుకున్నారు కాబట్టి ఆ స్వామికి శాంతి అభిషేకాలు నిర్వహిస్తారు. గ్రహణ కాల అభిషేకం దర్శించుకోవటం శుభప్రదమంటారు.

ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాయలంలో పూజలు నిర్వహిస్తారు. అలాగే 21న సంపూర్ణ సూర్యగ్రహణ సందర్భంగా కూడా శాంతి అభిషేకాలు జరుపుటకు నిర్ణయించినట్లు సమాచారం.

# కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామికి పట్టువస్త్రాలు


కాణిపాకం వరసిద్ది వినాయక స్వామివారి ఆలయం ఇఓ దుర్గగుడి ఇఓ బృందానికి మెమొంటో అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త** శ్రీకాణిపాకం వరసిద్ది వినాయక స్వామివారి కి బెజవాడ దుర్గమ్మవారి తరపున పట్టువస్త్రాలు ఇఓ వికె శీనా నాయక్ బృందం శనివారం కాణిపాకం ఇఓ పెంచల కిషోర్‌కు అందించారు. పట్టువస్త్రాలను తీసుకుని కాణిపాకం ఆలయానికి చేరుకున్న దుర్గమ్మఆలయ ఇఓ బృందంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనాల నడుమ అపూర్వ స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధికి తోడ్కొని వెళ్ళారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి పట్టువస్త్రాలను స్వామివారి చెంత వుంచారు. అనంతరం దుర్గమ్మ ఆలయ ఇఓ వికె శీనా నాయక్ బృందానికి శ్రీ కాణిపాకం వినాయక స్వామివారి జ్ఞాపిక, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించి వేదాశీర్వచనాలం పలికారు. కార్యక్రమం లో దుర్గమ్మ ఆలయ ప్రధాన అర్చకులు ఎల్ దుర్గాప్రసాద్, ఇఇ బి రాంబాబు, అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు, ఏఇఓ డా కె గంగాధర్, వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ, దేవస్థానం అర్చకులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం రు.1,00,116ల విరాళాన్ని తాడేపల్లికి చెందిన డి శివనాగరాజు, దుర్గారాణి దంపతులు అందించారు. అదేవిధంగా వేద పరిరక్షణ ట్రస్టుకు రు.1లక్ష విరాళాన్ని, గో సంరక్షణకోసం రు.50వేలను అమెరికాలోని టెక్సాస్ కు చెందిన భక్తురాలు సాయి సౌమ్య కామ రాజు, భర్త యశ్వంత్ రావు, కుమారుడు ఇషాన్‌కృష్ణ పేరిట తన కుటుంబసభ్యులతో కలిసి అందించారు. అలాగే రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్ లోని మేఘమాల ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, భార్య అనుపమలు శనివారం అందించారు.


కాణిపాకం వరసిద్ది వినాయక స్వామివారి ఆలయంలో దుర్గగుడి ఇఓ, తదితరులు పట్టువస్త్రాలు అందిస్తున్న దృశ్యం

# నెల్లూరు పురవీధుల్లో మహిళల స్త్రీ శక్తి భారీ ర్యాలీ

## - థాంక్యూ సిఎం సార్ అంటూ నినాదాలు

## - సూపర్ సిక్స్- సూపర్ హిట్ అంటూ ముందుకు నడిచిన మహిళలు



**నెల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త-వైద్యం** సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనే, కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానా ఖాళీ చేసి వెళ్లినా, ఏ మాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్‌సిక్స్ హామీలను పట్టాలెక్కించింది. అధికారంలోకి వచ్చి రాగానే పెన్షన్ల పెంపు ద్వారా తన చిత్తశుద్ధి నిరూపించుకుంది. పెన్షన్లు పెంచడమే కాదు, బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారు. సీఎం చంద్రబాబు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రతస్తులు, ఇలా అందరికి పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ.33వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనే చెప్పుకోవాలి. తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలుంటే అందరికి పథకాన్ని వర్తింపచేయడం మరో సాహసం అనే చెప్పాలి. ప్రతి పిల్లవాడికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20వేలకు పెంచింది. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మమిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి ఏడాదిన్నరలోనే రిక్రూట్‌మెంట్ కూడా పూర్తి చేసి 16వేల మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వబోతోంది. కూటమి ప్రభుత్వం ఇవన్నీ ప్రచారం కోసం చెబుతున్న మాటలు కాదు, ప్రచార ఆర్భాటాలు ఎంత మాత్రం కాదు, హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నెల్లూరు పురవీధుల్లో మహిళలు ప్రభుత్వానికి ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయింది. 5వేల మంది వస్తారని అంచనా వేస్తే దాదాపు 10 వేల మందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు కదం తొక్కారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, నెల్లూరు సిటీ నియోజకవర్గ మహిళా క్లస్టర్లు కపిర రేవతి, విజయమ్మ, శ్రీలక్ష్మి, అంచురు జానకి, మంజుల, శిల్పా, చందన, గౌసున్నీసా, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, బీజేపీ, జనసేన నేతలు , మహిళా కార్పొరేటర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నెల్లూరు పురవీధుల్లో సూపర్‌సిక్స్ - సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు ముందుకు కదిలారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ప్రసంగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా సూపర్‌సిక్స్ పథకాలను అమలులో పెట్టిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్‌గా ఆర్‌డి విల్సన్



**విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ గా విల్సన్ తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ గా ఆర్. డి. విల్సన్ శరత్ చంద్ర ని నియమాకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 156 విడుదల చేసింది. విల్సన్ బీజేపీ అధికార ప్రతినిధి గానూ,గతం బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. దశాబ్ద కాలం పైగా బీజేపీ కి సేవలు అందించారు. అంతకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ హయాం లో ఉమ్మడి రాష్ట్రములో ఎస్. సి కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు. విల్సన్ ఉన్నత విద్యావంతుడు. ఈనాడు, ఆంధ్ర జ్యోతి లో ఏడేళ్ల పని చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 9 ఏళ్ళు పని చేసి తన ఉద్యోగం కి రాజీనామా చేసి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. సృజన శీలి శరత్ చంద్ర కలం పేరుతో నాలుగు వందలకు పైగా కథలు,20 పైగా నవలలు రాసారు. ప్రస్తుతం ఉషా సాహితీ పత్రికలకు సంపాదకులు గా వ్యవహరిస్తున్నారు. తానా సభల్లోనూ, అంతర్జాతీయ తెలుగు మహాసభల్లోనూ వక్త గా పాల్గొని తన బాణీ వినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తనని నమ్మి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడి గారికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారికి,జనసేన నేత పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు భాషా వికాసం కొరకు కృషి చేస్తాను అన్నారు.

# వైద్య విద్య ఇన్‌చార్జి డైరెక్టర్‌గా రఘునందన్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవాక్తప్రతినిధి:** వైద్య విద్య ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా జి రఘునందన్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన జీవో 550ను వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా ఉన్న అడిషనల్ డైరెక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం ఈ నెల 31వ తేదితో పదవి విరమణ చేయనున్నారు. ప్రస్తుతం నియమించిన రఘునందన్ కూడా అడిషనల్ డైరెక్టర్‌గా వైద్య విద్య డైరెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

# రోగులను పరీక్షిస్తూ గుండెపోటుతో చనిపోయిన కార్డియాక్ సర్జన్!

**చెన్నై, ఆగస్టు 30:** హృద్రోగ బాధితులకు చికిత్స చేసి ప్రాణాలు కాపాడే వైద్యుడు అదే గుండెపోటుతో మరణిం చాడు. ఆసుపత్రిలో రోగు లను పరీక్షిస్తూ ఒక్క సారిగా కుప్పకూలాడు. ఆయనను కాపాడేందుకు తోటి వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సేవలందిస్తున్న యువవైద్యుడు బుధవారం రాత్రి కన్ను మూశాడు. ఓ కార్డియాక్ సర్జన్ గుండెపోటుతో చనిపోవడంపై వైద్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ గ్రాడ్లిన్‌రాయ్ (39) కార్డియాక్ సర్జన్ గా సేవ లందిస్తున్నారు. బుధవారం రాత్రి ఆసుపత్రిలో విధుల్లో ఉన్నారు. హృ ద్రోగ వార్డులోని పేషెంట్లను పరీక్షిస్తుండగా రాయ్ గుండెపోటుకు గుర య్యారు. అకస్మాత్తుగా కుప్పకూలిన డాక్టర్ రాయ్ ను వెంటనే ఐసీ యూకు తరలించి చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు తెలిపారు. హృద్రో గాలపై పూర్తి అవగాహన కలిగిన కార్డియాక్ సర్జన్ అదే గుండెపోటుతో మరణించడంపై వైద్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవని ఆయన సహచర వైద్యుడు సుధీర్ కుమార్ పేర్కొన్నారు. వైద్యులు రోజుకు 1218 గంటలు పనిచేయాల్సి వస్తుందని, అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటుం దని అన్నారు. రాయ్ మరణానికి ఇదే కారణమై ఉంటుంది.

# అవినీతి, అక్రమాలకు పాల్పడే వైద్యుల ప్రవర్తనపై నిఘా నేత్రాలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని కొన్ని డివిజన్‌లలో అవినీతి, అక్రమాలకు అలవాటు పడిన కొందరు వైద్యాధికారుల ప్రవర్తనపై రైల్వే నిఘా నేత్రాలు జోన్‌వ్యాప్తంగా ఉన్న రైల్వే ఆసుపత్రులలో దీర్ఘకాలంగా కనీసం ఆరేడు మాసాల మొదలు ఏడాది కాలానికి పైగా లాంగ్ సిక్ లీవ్‌లో ఉన్న కేటుగాళ్లపై రైల్వే నిఘా వర్గాలు డేగా కన్నులతో దృష్టి సారించాయి. విజయవాడ రైల్వే డివిజన్‌లో సీనియర్ పాసింజర్ ట్రైన్ 2 మేనేజర్‌గా పనిచేస్తున్న శివ నాగప్రసాద్ లైట్ జాబ్ నిమిత్తం మెడికల్ డి-క్యాటగిరైజేషన్ చేసుకొనేందుకు ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హస్మత్ అలీ, అతని బావమరిది ఎస్‌కె రసూల్ ద్వారా ప్రయత్నించి లాలాగూడ రైల్వే సెంట్రల్ ఆసుపత్రిలో సిబిఐకి పట్టుబడిన విషయం పాఠకులకు విధితమే. ఈక్రమంలో కేంద్రీయ నిఘా వర్గాలు హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ,గుంటూరు,గుంతకల్లు, నాందేడ్, లాలాగూడ, మెట్టుగుడ,తిరుపతి సిఆర్‌ఎస్,రాయనపాడు వర్క్‌షాప్‌లలో పనిచేసే సిబ్బంది వాస్తవంగా అనారోగ్యం కారణంగా సీక్ లీవ్‌లో ఉన్నారా,లేక కొందరు అవినీతి అక్రమాలకు అలవాటు పడిన వైద్యాధికారులను మ్యానేజ్ చేసుకుని సిక్‌లో ఉంటున్నారా అనే అంశాలపై వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మెడికల్ అన్‌ఫిట్‌లకు భారతీయ రైల్వేలోనే పేరుగాంచిన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో దాదాపుగా మూడు నుంచి ఐదుగురు సిక్‌లీవ్‌పై ఉన్నట్లు గుర్తించారు. లాంగ్ సిక్ లీవ్‌లో ఉన్నవారు నిజంగానే చికిత్స నిమిత్తం సిక్ లీవ్‌లో ఉన్నారా..?లేక మెడికల్ డీ-క్యాటగిరైజేషన్ నిమిత్తం ఉద్దేశపూర్వకంగా పైరవీదారుల మాటలునమ్మి లాంగ్ సిక్ లీవ్‌లో కొనసాగుతున్నారా అనే కోణంలో కూడా సమాచారాన్ని రాబడుతున్నట్లు తెలిసింది. ఉమ్మీద్ కార్డ్,సిఆర్ నంబర్‌లు ఆధారంగా ఎవరు ఎన్నెన్ని రోజుల నుంచి సిక్ లీవ్‌లో ఉన్నారు తదితర అంశాలపై అంతర్గత విచారణ కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో ఫేక్ సిక్ లీవ్‌లో ఉన్నవారు, వారికి సహకరిస్తున్న వైద్యాధికారులు సైతం సమస్యల వలయంలో చిక్కుకొన్నట్లే..

# టిటిడిలో అక్రమంగా సస్పెండ్ చేసిన దళిత ఉద్యోగులను తిరిగి విధుల్లో చేర్చుకోండి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విజయవాడ. ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల, తిరుపతి దేవస్థానంలో అక్రమంగా సస్పెండ్ చేసిన ఎనిమిది మంది దళిత ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. టిటిడిలో 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మంది షెడ్యూల్డు కులాలకు చెందిన ఉద్యోగులను ఇటీవల సస్పెండ్ చేశారని తెలిపారు. టిటిడి ఒక ధార్మిక సంస్థ అని, దేవుని దృష్టిలో ప్రజలందరూ సమానమేనని, టిటిడి చర్య పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకమైనదని పేర్కొన్నారు. హిందూమతేతర ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గన్నారనే పేరిట వీరిపై చర్యలు తీసుకున్నారని, 2007కు ముందు వీరు టిటిడి ఉద్యోగాల్లో నియమించబడ్డారని వివరించారు. ఆ నాటికి ఇతర మతస్తులకు కూడా టిటిడి ఉద్యోగాల్లో అర్హత ఉందని, గత వందేళ్లుగా ఆలయ నిర్వహణలో వివిధ డిపార్ట్‌మెంట్లలో అన్ని తరగతులకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు నియమించ బడుతున్నారని వివరించారు. కొందరు కారుణ్య నియామకాల ద్వారా నియమించబడ్డారని, అన్యమతస్తుల పేరిట కొంత మందిని సస్పెండ్ చేయడం సరైంది కాదని, టిటిడి సంప్రదాయానికి భిన్నమైనదని తెలిపారు. 2007 తరువాత హిందువులు మాత్రమే టిటిడిలో ఉద్యోగాలకు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అప్పటి నుంచి ఇతర మతస్తులను ఉద్యోగాల్లోకి తీసుకోవడం లేదని పేర్కొన్నారు. తొలగించబడిన ఉద్యోగులు కొందరు రెండు, మూడు ఏళ్లలో పదవీ విరమణ కూడా చేయనున్నారని, 30 ఏళ్లకు పైగా టిటిడి, భక్తుల సేవలో వీరు ఉన్నారని తెలిపారు. సంస్థ పట్ల నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ సస్పెండ్ చేయడం సరైంది కాదని తెలిపారు. టిటిడిలో పనిచేస్తున్న 29 మంది ఇతర మతస్తులను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగాల్లోకి తీసుకోవాలని గతంలో టిటిడి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించగా, సాంకేతిక కారణాలతో ఈ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిదని వివరించారు. టిటిడి పరిధిలో విద్యాలయాలు, ఆస్పత్రులు, ఇంజినీరింగ్ వంటి సెక్షన్లలో పని చేయించుకోవాలని సూచించిందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 24, 2025న మెమో నెం.1743960/337/2022 దేవాదాయశాఖ3 ద్వారా పై ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. 29 మంది హిందూయే తరులను గతంలో తొలగిం చాలని టిటిడి యాజ మాన్యం నిర్ణయించినపుడు హైకోర్టు మంద లించి నిలుపుదల చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం టిటిడి యాజ మాన్యం వ్యవ హరించిన తీరు హక్కుల ఉల్లం ఘనగా కనిపి స్తోందని, ఉద్యోగులందరికీ భద్రత కల్పించాల్సిన టిటిడి యాజమాన్యం మతం పేరుతో విభజన తీసుకురావడం అన్యాయమని తెలిపారు. ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకుని, ఉద్యోగులను ఆదుకోవాలని,

సస్పెన్షన్ ఎత్తి వేసి వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

31-8P□g7exHMNWJQE 11_31-8P□g7exHMNWJQE.qxd 8/31/2025 12:07 AM Page 1



# క్లాస్‌గా కనపడినా.. మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్

## సభలో సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ప్రవేశపట్టిన సిఎం రేవంత్‌రెడ్డి

### ఆదివారం ఉదయం 9 గంటలకు శాసనసభ వాయిదా : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ చూడటానికి క్లాస్‌గా కనిపించినా మాస్‌లీడర్ అని, నాకు మంచి మిత్రుడని విద్యార్థి నాయకుడిగా ప్రజాప్రతినిధిగా, నిర్మాతగా ఆయన రాణించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అసెంబ్లీ సమావేశం తొలిరోజున శనివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సంతాపం తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు.

గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని, సౌమ్యుడు, మితభాషి అని గుర్తుచేసు కొన్నారు. రాజకీయ విధానాలు మార్చుకున్నా తన వ్యక్తిత్వం మార్చుకోలేదని జూబ్లీహిల్స్ నుంచి మూడుసార్లు వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించడం అంటే అంత ఆషామాషి విషయం కాదని, ఆయన విలువలతో వ్యవహరించడాని చెప్పడానికి ప్రబల నిదర్శనం అని వివరించారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని అరుదైన ఒక ప్రజా ప్రతినిధిని కోల్పోయామని గోపీనాథ్ కుటుంబానికి ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

**అందరితో కలసిపోయే ఆయన లేనిలోటు స్పష్టంగా తెలుస్తోంది : మంత్రి శ్రీధర్‌బాబు**



మాగంటి గోపినాథ్ నిజాయితీగా, అందరితో కలిసి మెలసిపోయే గుణం కలిగిన వ్యక్తి అని అసెంబ్లీల్లో ఆయన లేనిలోటు స్పష్టంగా తెలుస్తోందని శాసనసభ వ్యవవ హారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని ఆయన బలపరుస్తూ గోపినాథ్ అన్నగా నాకు మార్గదర్శి వ్యక్తి చనిపోవడం దిగ్భ్రాంతి కలిగిందని, మన హృదయాలను ద్రవింపచేస్తోందని ఆయన అన్నారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన తమ్ముడు రాజకుమార్ చనిపోతే అప్పుడు వారి కుటుంబం సంవత్సరాలు ఆ విషాదం నుంచి కోలుకోలేదని ఆయనకు ఇద్దరు అన్నలు ఉన్నారని కుటుంబ నేపథ్యం సభకు వివరించారు. హైదరాబాద్‌లో 1963లో పుట్టిన గోపినాథ్ ఇక్కడే తన చదువులు పూర్తిచేసుకొన్నారు.

**గోపన్నగా ప్రజలకు అనురాగం పంచారు: ఎమ్మెల్యే కెటిఆర్**



బతుకమ్మ చీరెలు తెలంగాణ ప్రభుత్వం 2016లో పంపిణీ చేయడం మొదలు పెడితే, మాగంటి గోపినాథ్ మాత్రం అంతకుముందే తన నియోజకవర్గం పరిధిలోని వారికి బతుకమ్మ సందర్భంగా చీరెలు పంపిణీచేశారని ఎమ్మెల్యే తారక రామారావు గుర్తుచేశారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంత కాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కెటిఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్ గూడలో జన్మించిన గోపీనాథ్ కటౌట్ సంస్కృతికి పునాది వేశారని గుర్తుచేసుకొన్నారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టిడిపి అడుగుపెట్టారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**క్రమశిక్షణగల నేత మాగంటి : సభలో ప్రజాప్రతినిధుల నివాళులు**

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోపినాథ్ మృతిచెందడం దురదృష్టం అని అన్నారు. జూబ్లిహిల్స్ ప్రజలను ఆయన ఆశించిన రీతిలో అభివృద్ధి పరిచేబాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసు కొంటారని తెలిపారు. బిసివెల్ఫేర్ మంత్రి హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలమనిషి మాగంటి అని కొనియాడారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలను ప్రేమించే నాయకుడు ఆయన విషయాలు ఎప్పుడు బయటకు చెప్పుకోలేదు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన మంచి వ్యక్తి అని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్వర్లు, గోపాల్ మాట్లాడుతూ గోపినాథ్ వివాదరహితుడని అభివర్ణించారు. బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు గుర్తుంచుకొనే పనులు చేయాలని ఆయన మనందరికి మార్గనిర్దేశం చేశారని అని కొనియాడారు. ఎంఐఎం ఎమ్మెల్యే, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సున్ని తంగా మర్యాదగా వ్యవహరించే వ్యక్తి అని అన్నారు. సిపిఐ తరుపున ఆయన కుటుంబానికి సంతాపం తెలుపుతున్నానని చెప్పారు.

**అరుదైన నేత మాగంటి : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

అరుదైన నాయకుడు మగంటి గోపీనాథ్ మృతికి సంతాప తీర్మానం చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆ తర్వాత సభను ఆదివారం(మార్చి 31) ఉదయం 9 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## గత ప్రభుత్వంలో లేని పిపిటి సంప్రదాయం ఇప్పుడెందుకు?: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చే సంప్రదాయంలేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పిపిటి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పిపిటికి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## సిర్పూర్‌కాగజ్‌నగర్, మంచిర్యాల స్టేషన్‌లలో వందేభారత్ హాల్ట్

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** సికిందరాబాద్–నాగపూర్ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలుకు రెండు హాల్టింగ్‌లు ఇచ్చినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాన స్టేషన్‌లు సిర్పూర్ కాగజ్ నగర్, మంచిర్యాల స్టేషన్లలో హాల్టింగ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ఈ రెండు స్టేషన్లలో హాల్టింగ్ ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో రైల్వే మౌలిక వసతులకు నిరంతరం సహాయ సహకా రాలు అందిస్తున్న ప్రధాని ప్రధాని మోడీ రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## పదవీ విరమణ చేసిన అదనపు కార్యదర్శులు


**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది శనివారం పదవి విరమణ చేశారు. సాధారణ పరిపాలన విభాగంలో పని చేస్తున్న అదనపు కార్యదర్శులు బండి యాదగిరి, నిర్మల, అరుణ్ కుమార్, ఏఎస్ఓ అశోక్ కుమార్, జమేదార్ అబ్దుల్లా పదవీ విరమణ సందర్భంగా శనివారం నాడు జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సంయుక్త కార్యదర్శి శివ లింగయ్య(ప్రొటోకాల్) వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఏడి కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన అధికారులు అంకితభావంతో పని చేశారని వారిని ప్రశంసించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి, అత్యున్నత సేవలు అందించారని అన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది కూడా వారిని ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని, సేవా దృష్టితో విధులు నిర్వహించాలని అన్నారు.

## శాసనమండలిలో మాజీ సభ్యులు రత్నాకర్‌రావు, మాగం రంగారెడ్డికి సంతాపం

### ఆ తరువాత సోమవారానికి సభ వాయిదా

### కొత్త సభ్యులను సభకు పరిచయం చేసిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి సమావేశాలు శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సభ్యులకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వినాయక చవితి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగా శాసనమండలికి ఎన్నికైన సభ్యు లను సభకు పరిచయం చేశారు. కొత్తగా మండలికి ఎన్నికైన అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్, విజయశాంతి, దాసోజు శ్రవణ్ కుమార్, సత్యం నెల్లికంటి, పింగిలి శ్రీపాల్ రెడ్డి, సి.అంజిరెడ్డి, మల్కా కొమరయ్యను పరిచయం చేయగా రెండోసారి రియాజుల్ ఎఫెండి ఎన్నిక కాగా ఆయనను కూడా సభకు పరిచయం చేశారు. అనంతరం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులుగా కొనసాగి ఈ మధ్య కాలంలో మరణించిన డాక్టర్ టి రత్నాకర్‌కి, తెలంగాణ శాసన పరిషత్తుకి రెండుసార్లు ఎన్నికై మరణించిన మాగం రంగారెడ్డికి సంతాపం తెలుపుతూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. మౌనం పాటించిన అనంతరం సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.



సచివాలయం వద్ద మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

## బిసి రిజర్వేషన్లు పెంచే చట్టానికి ప్రతిపక్షాలు మద్దతు తెలపాలి

### లేదా బిసి ద్రోహులుగా ప్రటిస్తాం: జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త:** సామాజిక రిజర్వేషన్ల పరిమితిని 50 పరిమితిని ఎత్తివేస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి ఈ అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాలని నిర్ణయించడం అభినందనీయమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసిన తర్వాతనే ప్రత్యేక జీవోను తీసుకురావాలన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ చేయబోయే చట్టంపై అఖిలపక్ష రాజకీయ పార్టీలు బెషరతుగా మద్దతు తెలపాలన్నారు. బీసీ రిజర్వేషన్ అంశంపై అసెంబ్లీలో రాజకీయం చేస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టానికి మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాన్నారు. బిసిలు ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు అంటే, దేశంలో సిక్కు మతానికి రిజర్వేషన్లు ఇవ్వడం లేదా? అని ప్రశ్నించారు. మోకాలుకు బోడిగుండుకు మెలిక పెట్టి రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూసే పార్టీలను రాజకీయంగా బొంద పెడతామని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసిన తర్వాత రెండోసారి గవర్నర్‌కు ఆపే అధికారం లేదని గవర్నర్ ఆమోదించకుంటే బిజెపి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 రిజర్వేషన్లు పెంపుకు అన్ని రాజకీయ పార్టీలు, శాసనసభ పక్ష నేతలు శాసనసభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి, జాజుల లింగం తదితరులు మాట్లాడారు.

## యాదిగిరిగుట్ట ఆలయ ఇఒగా వెంకటరావు

### 31న పదవీవిరమణ చేస్తున్నందున.. పునర్నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** యాదగిరి గుట్ట దేవాలయం ఎక్జిక్యూటీవ్ ఆఫీసర్(ఈవో)గా ఎస్ వెంకట రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31న పదవి విరమణ చేయనున్న 2015 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి ఎస్.వెంకటరావును యాదగిరిగుట్ట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ జీవో ఆర్‌టి నంబర్ 1179ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును జారీ చేశారు. ఇందుకు సంబంధించిన నియామక నిబంధనలు, షరతులు విడిగా జారీ చేయబడతాయని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## సమస్యలను చర్చించే ధైర్యంలేని కాంగ్రెస్ సర్కారు

### బిజెపి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను 30 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరామని బిజెపి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకో ప్రజాసమస్య చొప్పున 30 రోజుల పాటు చర్చించాల్సిన 30 అంశాల జాబి తాను ప్రభుత్వానికి ఇచ్చామని, కానీ కాంగ్రెస్ సర్కారుకు ప్రజాసమస్యలపై చర్చించే చిత్తశుద్ధి లేదన్నారు. అందుకే సమావేశాలను మూడు రోజుల్లోనే ముగిస్తామంటుందన్నారు. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ప్రజాసమస్యలపై పలాయన వాదమన్నారు. భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం, రోడ్లు తెగడం, చెరువులకు గండ్లు పడడం రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, పెన్షనుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు చేనేత, కల్లుగీత వంటి వృత్తిదారుల కష్టాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు, విద్యా, వైద్య, ఇరిగేషన్, వ్యవసాయం, రెవెన్యూ, ఆర్థిక రంగాల్లోని సమస్యలు ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న భూముల అన్యాక్రాంతం, దేవాలయాలపై దాడుల వంటి అంశాలను అసెంబ్లీలో చర్చించాలని, అందుకే 30 రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలని కోరామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు అప్పటి బిఆర్ఎస్ సర్కారు అసెంబ్లీ సమావేశాలను తక్కువ రోజులు నిర్వహించడాన్ని తప్పుపట్టిందని, తాము అధికారంలోకి వస్తే అసెంబ్లీని ఎక్కువ రోజులు నిర్వహిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ అన్ని హామీల మాదిరే ఈ హామీ కూడా ఎగవేతనే అని, కాంగ్రెస్ సర్కార్ గత బడ్జెట్ సమావేశాలను కేవలం 11 రోజులే నిర్వహించిందన్నారు గత శీతాకాల సమావేశాలు (2024 డిసెంబరులో) జరిగింది ఏడు రోజులే అన్నారు. అసెంబ్లీ సమావేశాలను ఇలా తక్కువ రోజుల పాటు నిర్వహించడమనేది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హాయంలో అసెంబ్లీ తక్కువ రోజులే సమావేశమైందని, ఒక్క యేడాది మాత్రమే 30 రోజులకు పైగా నడిచింది. మిగిలిన సంవత్సరాలన్నీ కూడా 30 రోజుల్లోపే అసెంబ్లీ నడిచింది. కెసిఆర్ బాటలోనే రేవంత్ సర్కార్ నడుస్తూ సమావేశాలను తక్కువ రోజులు నిర్వహించడం ద్వారా శాసనసభ ఔన్నత్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకుని వినాయక నిమజ్జనం తర్వాత అసెంబ్లీని తిరిగి సమావేశ పరిచి ప్రజాసమస్యలను చర్చించి, పరిష్కారాలను చూపాలన్నారు. ప్రజాసమస్యలను చర్చించే పరిష్కరించాలనే చిత్తశుద్ధిలేని సర్కారులే ఇలా వ్యవహరిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాసమస్యలను చర్చించే దమ్ము, ధైర్యం ఉంటే వినాయక నిమజ్జనం తర్వాత అసెంబ్లీని 30 రోజుల పాటు నడపాలని డిమాండ్ చేశారు. సభలో ప్రజాసమస్యలను చర్చిస్తే ప్రభుత్వ వైఫల్యాలు, డొల్లతనం బయట పడుతుందని సిఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారు. అందుకే సమావేశాలను మూడురోజుల్లోనే ముగిస్తున్నారు. తమ సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించకుండా దాటవేస్తున్న దగాకోరు కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

## వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సవ్యసాచిఘోష్‌కు అదనపు బాధ్యతలు

### గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు కూడా..

### ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పశు సంవర్థక, డైరీ డెవలప్‌మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కొనసాగుతున్న సీనియర్ ఐఏఎస్ అధికారి సభ్యసాచి ఘోష్‌కి అదనపు బాధ్యతలు అప్పగిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వెల్ఫేర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అలాగే గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టి నంబర్ 1180ను జారీ చేశారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా డాక్టర్ విఎస్ అలగు వర్షిణికి ఇచ్చిన అదనపు బాధ్యతల నుంచి తొలగించారు. అలుగు వర్షిణి రెండు సంవత్సరాల పాటు డిప్యూటేషన్‌లో కేంద్ర సర్వీసులకు వెళ్తున్న నేపథ్యంలో అదనపు బాధ్యతలను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**సంక్షేమ శాఖల సమన్వయంపై ప్రత్యేక మెమో జారీ**

వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సభ్యసాచి ఘోష్‌కి అదనపు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం.. బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ సంక్షేమ శాఖలను సమన్వయం చేస్తారని పేర్కొంటూ మెమో నంబర్ 1279ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేశారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖల అంతటా సమన్వయాన్ని బలోపేతం చేయడానికి, పథకాల కలయికను నిర్ధారించడానికి, వ్యూహాత్మక దిశానిర్దేశం చేయడానికి, ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేడర్‌లో ఒక అధికారిని సంక్షేమం కోసం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించాలని నిర్ణయించింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




యూసుఫ్‌గూడలో నిర్వహించిన బిజెపి బూత్ స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఆగస్టు 30, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో బీజేపీ పార్టీ గెలుపునకు బూత్ స్థాయి నుంచి కష్టపడి పనిచేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు అన్నారు. శనివారం యూసుఫ్ గూడ మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో హైదరాబాద్ సెంట్రలల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్‌రావు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘు నందన్‌రావు పాల్గొన్నారు. రామచందర్‌రావు మాట్లాడుతూ నగరంలో బలమైన పార్టీ బీజేపీ పార్టీ అని జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలవటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం అన్నారు. రాష్ట్రాన్ని గత పదేళ్లలో బీఆర్‌ఎస్ కుటుంబపాలన సాగిస్తే 22 నెలల్లో కాంగ్రెస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్, ఎమ్ఐఎమ్ మద్దతుతో ముందుకు వెళ్తున్నారని ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. బీహార్‌లో ఎమ్ఐ ఎమ్‌తో కలిసి రాహుల్‌గాంధీ ఓట్ చోర్ జరిగిం దంటూ ప్రచారం చేస్తున్నారని కానీ హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ ఎమ్ఐఎమ్ కలిసి ఓట్ చోర్ అధికారులను కలుపుకుని చేస్తున్నార న్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిని ఆరు గ్యారెంటీలను అమలు చేశాకే ఓట్లు అడగాలని ఓటు అడిగే నైతిక హక్కు ను వారు కోల్పోయారన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు, గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాల న్నారు. ఆరు గ్యారెంటీలలో మహి ళలకు రూ.2,500, తులం బంగారం, కాలేజి వెళ్లే విద్యా ర్థినులకు స్కూటీలు, నిరుద్యోగ బృతి ఏమ య్యాయని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు పొదుపు సంఘాల పేరుతో రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నా మని కాంగ్రెస్ మాత్రం రుణాలకు వడ్డీ చెల్లించలేని పరిస్థితి ఉందని ఉద్యోగులకు డీఏలు లేవని ఉద్యోగాల పంచన్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నా రు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అడుగడుగున కాంగ్రెస్‌ను అడ్డుకోవాలన్నారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను చూస్తుంటే 2020లో బీహార్ ఎన్నికల సమయంలో దుబ్బాక ఎన్నికలు నిర్వహించారని అదే పరిస్థితి ప్రస్తుతం బీహార్ ఎన్నికల సమయంలోనే జూబ్లీహిల్స్ ఎన్నికలు రావడం బీజేపీ గెలుపునకు నాందిగా పలుకుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌతమ్‌రావు, భరత్‌గౌడ్, శ్యామ్ సుందర్‌గౌడ్, డాక్టర్ పద్మా వీరపనేని, అట్లూరి రామకృష్ణ, నగర కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, కొలన్ సత్యనారాయణతోపాటు డివిజన్ల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీలుగా లంబాడా, బంజారాలు రాజ్యాంగ విరుద్ధం

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** బంజారా, లంబాడా, సుగాలీలను ఎస్టీలుగా గుర్తించడం రాజ్యాంగ విరుద్ధమని, వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీం కోర్టులో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల నుండి పిటిషన్ దాఖలైంది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావుతోపాటు మరికొందరి తరఫున సీనియర్ న్యాయవాది అల్లంకి రమేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉత్తర్వుల సవరణ చట్టం 1976 మేరకు ఆ మూడు వర్గాలను ఎస్టీలుగా గుర్తించడం ఆర్టికల్ 342ని ఉల్లంఘించడమేనని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కాదని, 1976 వరకు పాత ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి అక్కడి అసలైన గిరిజనులకు ఉద్దేశించిన హక్కులను కొల్లగొట్టారని వెల్లడించారు. అంతకుముందు వారు బీసీ జాబితాలో ఉన్నారన్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఆంధ్రా ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించారని, కానీ హైదరాబాద్ స్టేట్‌లో కాదని తెలి పారు. కాసు బ్రహ్మానందరెడ్డి కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఒక రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఒక కులానికి చెందిన వారు ఎస్టీలు, మరికొన్ని జిల్లాల్లో బీసీలుగా ఉండడం సరికాదని ఆ మూడు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ఐఎఎస్ శివశంకర్ కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శివశంకర్ లోతేటిని కేంద్రం ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయనను ఎపికి రిలీవ్ చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఏకే మిశ్రా తెలంగాణ ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2013 బ్యాచ్ ఐఎఎస్ అధికారి శివశంకర్‌ను ఏపీకి కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విజయనగరం జిల్లాలోని ధర్మవరం శివశంకర్ సొంతూరు. కానీ రంగారెడ్డి జిల్లాలోని తన మామగారి నివాసంలో ఉండి ఆయన సివిల్ సర్వీసెసు సాధించారు. యూపీఎస్సీకి చేసిన దరఖాస్తులో తన శాశ్వత చిరునామాగా రంగారెడ్డి జిల్లానే పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో క్యాడర్‌ను నిర్ణయించేటప్పుడు చిరునామా ఆధారంగా కేంద్రప్రభుత్వం ఆయనను తెలంగాణకు కేటాయించింది.

## యూరియా అంశం కేంద్ర పరిధిలోనిది

### విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి చైర్మన్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** యూరియా అంశం కేంద్రం పరిధిలోనిదని విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలకు రైతుల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో లేకపోతే బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలంగాణ రైతాంగాన్ని కేంద్రం నిండా ముంచిందని చెప్పారు. రాష్ట్రానికి ఈ సీజన్ లో కేటాయించిన యూరియా కోటాలో 60 కూడా సరఫరా చేయలేదని వెల్లడించారు. రామగుండం ఎరువుల కర్మాగారం రెండు నెలల నుంచి మూతపడినా, ఇప్పటి వరకు కేంద్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ సీజన్‌లో రాష్ట్రానికి ప్రణాళిక ప్రకారం రావాల్సింది 8.30 లక్షల టన్నులు అయితే కేంద్రం ఇచ్చింది 5.95 లక్షల టన్నులు మాత్రమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చనిపోయిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని, వీరిలో 141 మంది రైతులకు తమ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని వివరించారు.

## యూరియాపై ఆందోళనలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలంటూ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనలు చేశారు. ధర్నాకు దిగిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయా పోలీసు స్టేషన్లకు వారిని తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతకుముందు వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వినతిపత్రం అందించారు. యూరియా కొరత తీర్చాలని, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కమిషనర్‌కు బీఆర్‌ఎస్ నేతలు సూచించారు.

తాము రాజకీయాలు చేయడం లేదని, రైతుల తరఫున మాట్లాడుతున్నామని కమిషనర్‌కు బీఆర్‌ఎస్ నేతలు స్పష్టం చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టిందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా" అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# వన్డే, టి-20ల్లో..
# సిక్సర్ తెలియని స్టార్స్
## ఒక్కటి కూడా కొట్టని ప్లేయర్స్

**న్యూఢిల్లీ:** వన్డే, టీ20 క్రికెట్ అంటేనే సిక్సర్లు, ఫోర్లు కొట్టడం. అటువంటి ఈ ఫార్మాట్లలో ఇప్పటివరకు ఒక్క సిక్స్ కూడా కొట్టని టీమిండియా ప్లేయర్లు కూడా ఉన్నారు. వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టని ముగ్గురు దిగ్గజ భారత క్రికెటర్లు ఉన్నారు. టీమిండియా చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ భారత జట్టు తరపున టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ





క్రికెట్ మూడు ఫార్మాట్లలో ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్‌తో తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన కుల్దీప్ ఇంకా వన్డే, టీ20లలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. కుల్దీప్ యాదవ్ వన్డేలలో 113 మ్యాచ్‌లు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే యుజ్వేంద్ర చాహల్ 2016లో భారత జట్టు తరపున వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి చాహల్ బ్యాటింగ్ కోసం తనకు లభించిన అన్ని బంతుల్లోనూ సిక్స్ కొట్టలేకపోయాడు. అతను ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 13 బంతులు ఆడాడు. వన్డేల్లో 141 బంతులు ఎదుర్కొన్నాడు. మరో ప్రత్యేకత ఏమిటంటే చాహల్ లిస్ట్ ఏ, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మొత్తం 3 సిక్స్‌లు కొట్టాడు. అతను ఒడిఐ, టి20లలో కలిపి మొత్తం 152 మ్యాచ్‌లు ఆడాడు. అతనికి ఇంకా టెస్ట్‌లలో అవకాశం రాలేదు. యుజ్వేంద్ర చాహల్ ఆగస్టు 2023లో భారత జట్టు తరపున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం టీమ్ ఇండియాకు దూరంగా ఉన్నాడు. ఇక ఇషాంత్ శర్మ ఇప్పటివరకు భారత జట్టు తరపున టీ20 అంతర్జాతీయ, వన్డే క్రికెట్‌లో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. ఇషాంత్ ప్రస్తుతం భారత్ తరపున ఏ ఫార్మాట్‌లోనూ క్రికెట్ ఆడటం లేదు. 2007లో భారత జట్టు తరపున టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన ఇషాంత్, పొడవైన ఫార్మాట్‌లో ఒకసారి కూడా సిక్స్ కొట్టాడు. అతను ఇప్పటివరకు టెస్ట్ క్రికెట్‌లో 2568 బంతులు ఆడాడు. అందులో తన పేరు మీద అర్ధ సెంచరీని కలిగి ఉన్నాడు. మూడు ఫార్మాట్‌లను కలిపి, మొత్తం 199 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇషాంత్ శర్మ నవంబర్ 2021లో భారత జట్టు తరపున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం టీమిండియాకు దూరంగా ఉన్నాడు.





ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్:

# భారత్ షూటర్లు అద్భుత ప్రదర్శన
## ఐశ్వరీ, సిఫ్ట్‌కౌర్, ఎలావెనిల్‌లకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత షూటర్లు గత కొన్ని సంవత్సరాలుగా అంతర్జాతీయ సర్క్యూట్‌లో అద్భుతమైన విజయాన్ని ప్రదర్శించారు. ఇప్పుడు వారు కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో శనివారం జరిగిన 2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్, సిఫ్ట్ కౌర్ సమ్రా, ఎలావెనిల్ వలరివన్ స్వర్ణ పతకాలను సాధించారు. దీంతో భారత్ ఖాతాలో 30కి పైగా పతకాలు చేరి షూటర్లు తమ ఆధిపత్యాన్ని పునరుద్ఘాటించారు. 14 స్వర్ణాలు, 8 రజతాలు, 9 కాంస్య పతకాలతో 31 భారీ పతకాల రికార్డుతో భారతదేశం ఈ ఖండాంతర పోటీలలో తమ అత్యుత్తమ పతకాల సంఖ్యను నమోదు చేసింది. పతకాల పట్టికలో చైనా తర్వాత రెండవ స్థానంలో నిలిచింది. భారతదేశం చాలా కాలంగా రైఫిల్ షూటింగ్‌కు గుర్తింపు పొందింది. కానీ ఇటీవలి సంవత్సరాలలో కొంత అసమానత కనిపించింది. అయితే, ఈ ఈవెంట్‌లో రైఫిల్ ఈవెంట్లలో వారు ఆరు బంగారు పతకాలను సాధించడం బలమైన ప్రదర్శనగా నిలిచింది. అదనంగా, ఈ ఆరు బంగారు పతకాలలో నాలుగు ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ (50 మీ 3 పి), సిఫ్ట్ కౌర్ సమ్రా (50 మీ 3 పి), ఎలావెనిల్ వలరివన్ (ఎయిర్ రైఫిల్) మరియు ఎయిర్ రైఫిల్ మిశ్రమ జట్టు గెలుచుకున్న ఒలింపిక్స్ విభాగాలలో ఉన్నాయి. మిగతా రెండు బంగారు పతకాలు ఎయిర్ రైఫిల్ పురుషుల జట్టు మరియు మహిళల 50 మీటర్ల 3 పి జట్టు దక్కించుకున్నాయి.

# ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో రచ్చ రచ్చ
## సౌత్ ఢిల్లీపై 7 వికెట్ల తేడాతో వెస్ట్ ఢిల్లీ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్ మధ్య తీవ్రమైన గొడవ జరిగింది. క్రిష్ యాదవ్ అవుట్ అయిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్ళు ఒకరిపై ఒకరు దూసుకెళ్లారు. వెస్ట్ ఢిల్లీ లయన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించి క్వాలిఫయర్ 2కు చేరుకుంది. సౌత్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ మధ్య మ్యాచ్‌లో పెద్ద గొడవ జరిగి ఇరు జట్లకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు ఒకరిపైకి ఒకరు దూసుకెళ్లారు. 11వ ఓవర్‌లో 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్ట్ ఢిల్లీ లయన్స్ ఓపెనర్ క్రిష్ యాదవ్ అమన్ భారతి బౌలింగ్‌లో అవుట్ అయిన తర్వాత ఈ రచ్చ జరిగింది. 11వ ఓవర్ తొలి బంతికి పేసర్ భారతిని లాంగ్‌ఆఫ్ కోసం సిక్స్ కొట్టడానికి క్రిష్ ప్రయత్నించాడు. అయితే సరిగ్గా టైమ్ కాకపోవడంతో బౌండరీ రోప్ దగ్గర అన్మోల్ శర్మ చేతిలో క్యాచ్ అవుట్ అయ్యాడు. ఆ సమయంలోనే రెండు వైపుల ఆటగాళ్లు ఒకరినొకరు తోసుకుంటూ తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సూపర్‌స్టార్జ్ తరఫున కీలకమైన వికెట్ తీసుకున్న ఈ పేసర్, అవుటైన బ్యాటర్ వైపు చూస్తూ ఏదో అన్నాడు. దాంతో క్రిష్ యాదవ్ వికెట్ దగ్గరకు తిరిగి వచ్చి కొన్ని మాటలతో ఎదురుదాడికి దిగాడు. సూపర్ స్టార్స్‌కు చెందిన సుమిత్ మాథుర్ క్రిష్ వైపు దూసుకుపోతూ వేలు చూపిస్తూ ఏదో అన్నాడు. పరిస్థితి చాలా తీవ్రంగా మారడంతో వెస్ట్ ఢిల్లీ కెప్టెన్ నితీష్ రాణా ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో కలిసి



జోక్యం చేసుకుని సుమిత్, క్రిష్ లను విడదీయాల్సి వచ్చింది. లేడీ అంపైర్ క్రిష్‌ను ఫీల్డ్ నుంచి వెళ్లిపోవాలని కోరగా, నితీష్ రాణా సుమిత్ భుజం చుట్టూ చేయి వేసి వెనక్కి తీసుకెళ్లడంతో గొడవ సద్దుమణిగింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే నితీష్ రాణా నేతృత్వంలోని జట్టు 202 పరుగుల లక్ష్యాన్ని ఇంకా 17 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. కెప్టెన్ 55 బంతుల్లో 8 ఫోర్లు, 15 సిక్సర్లతో అజేయంగా 134 పరుగులు చేయడంతో ఈ విజయం సాధ్యమైంది. ఎడమచేతి వాటం రాణా 243.64 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అంతకుముందు కెప్టెన్, వికెట్ కీపర్‌బ్యాటర్ తేజస్వి దహియా 60 పరుగులతో చెలరేగడంతో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్ నిర్ణీత ఇరవై ఓవర్లలో 201/5 పరుగులు చేసింది.

### కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# మెహక్, లవ్‌ప్రీత్‌కు రజతం, కాంస్యం

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ వెయిట్ లిఫ్టర్లు రజతం, కాంస్యంతో ముగించారు. దీంతో ఈ ఛాంపియన్‌షిప్‌లో 13 పతకాలతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. సీనియర్ కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు శనివారం భారత వెయిట్‌లిఫ్టర్లు హెవీవెయిట్ విభాగాలలో రెండు పతకాలు సాధించారు. మెహక్ శర్మ (86+ కిలోలు) మరియు లవ్‌ప్రీత్ సింగ్ (110+ కిలోలు) వరుసగా రజత మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు, దీనితో భారత పతకాల సంఖ్య 13కి చేరుకోగా, ఇందులో 4 స్వర్ణాలు, 6 రజతాలు మరియు 3 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక మీరాబాయి చాను



(48 కిలోలు), రిషికాంత సింగ్ (60 కిలోలు), అజిత్ నారాయణ (71 కిలోలు), మరియు అజయ బాబు (79 కిలోలు) అనే నలుగురు బంగారు పతక విజేతలు 2026 కామన్వెల్త్ క్రీడలకు తమ స్థానాలను నిర్ధారించుకోవడంతో భారతదేశం నైజీరియాను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. అలాగే చివరి రోజు పురుషుల 110 కిలోల ఫైనల్‌తో ప్రారంభమైంది. ఇక్కడ హర్చరణ్ సింగ్ కేవలం 1 కిలోల తేడాతో పతకాన్ని కోల్పోయాడు. మొత్తం 355 కిలోలు ఎత్తి ఫిజియన్, సమోవాన్ మరియు న్యూజిలాండ్ వెయిట్‌లిఫ్టర్ల కంటే నాల్గవ స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత, భారతదేశపు సూపర్ హెవీవెయిట్ జాతీయ రికార్డు హోల్డర్ మెహక్ శర్మ మైదానంలోకి ప్రవేశించి, తన జాతీయ రికార్డులను తిరగరాసి, వ్యక్తిగత ఉత్తమ మొత్తం 253 కిలోల ఎత్తి రజత పతకాన్ని సాధించింది.

### హాకీ ఆసియా కప్‌లో..
# బంగ్లాదేశ్‌ను ఓడించిన మలేసియా
## కొరియా చేతిలో చైనీస్ తైపీ చిత్తు

**న్యూఢిల్లీ:** హాకీ ఆసియా కప్-2025, తొలి మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్‌ను మలేషియా ఓడించగా, కొరియా చేతిలో చైనీస్ తైపీ చిత్తయింది. పురుషుల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో మలేషియా, డిఫెండింగ్ ఛాంపియన్స్ దక్షిణ కొరియా తమ పూల్ బి ప్రచారాలను విజయాలతో ప్రారంభించాయి. అయితే విభిన్న శైలిలో ప్రపంచ 12వ ర్యాంక్ మలేషియా తొలి దశలో వెనుకబడినా, తదుపరి కోలుకుని 29వ ర్యాంక్ ఉన్న బంగ్లాదేశ్‌ను 4-1 తేడాతో ఓడించింది. అలాగే



హోల్డర్ కొరియా ఏకపక్ష పోటీలో చైనీస్ తైపీని 7-0 తేడాతో చిత్తు చేసింది. 16వ నిమిషంలో అష్రఫుల్ ఇస్లాం పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచినప్పుడు బంగ్లాదేశ్ ఆట ప్రారంభంలోనే స్కోరు చేసింది. అయితే, అష్రాన్ హంసాని చక్కటి ఫీల్డ్ గోల్‌తో జట్టు స్కోరును తిరిగి సాధించడంతో బంగ్లాదేశ్ ఆధిక్యం 25వ నిమిషం వరకు మాత్రమే కొనసాగింది. విరామం తర్వాత, మలేషియా గోల్ చేసింది. అఖిముల్లా అనువార్ (36) వారికి ఆధిక్యాన్ని అందించగా, ముహాజిర్ అబ్దుల్ రౌఫ్ (48), సయ్యద్ చోళన్ (54, పెనాల్టీ కార్నర్) ఆధిక్యాన్ని పెంచి 3 పాయింట్లు సాధించారు. మలేషియా వారి 4 పెనాల్టీ కార్నర్లలో ఒకదాన్ని గోల్‌గా మార్చగా, బంగ్లాదేశ్ వారి 2కార్నర్లలో ఒకదాని నుండి గోల్ చేసింది. తరువాత, దక్షిణ కొరియా డైన్ సన్ హ్యాట్రిక్ (17, 29, 58)తో ఆధిక్యాన్ని ప్రదర్శించగా, జిహున్ యాంగ్ పెనాల్టీ కార్నర్‌ల ద్వారా (27, 50) రెండుసార్లు గోల్స్ చేశాడు. సెయోంగ్ ఓహ్ (53) మరియు యూన్హో కాంగ్ (54) స్కోరు రేఖకు మరింత మెరుపులు జోడించారు. చివరి నిమిషాల్లో సన్ తన ట్రెబుల్‌ను పూర్తి చేయడంతో కొరియా 7-0 తేడాతో ఓటమి పాలైంది.

# రూ.లక్ష దాటిన తులం బంగారం

**ముంబయి, ఆగస్టు 30:** దేశంలో బంగారం ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. తులం బంగారం ధర ఇప్పుడు లక్షా 5 వేల రూపాయల వరకు ఉంది. స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గ చూపుతుండటంతో బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు ఊగిసలాడుతున్నాయి. శనివారం మధ్యాహ్నం సమయానికి బంగారం ధరల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. తులం బంగారంపై ఏకంగా 1640 రూపాయలు పెరిగింది. దీని బట్టి చూస్తే ఇంకా ఎంత పెరుగుతుందో ఊహించవచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర



రూ.1640 పెరిగి 1,04,950కు చేరుకుంది. అంటే దాదాపు రూ.లక్షా 5వేల వద్ద నమోదైనట్లే. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.1200 పెరిగి 96,200 రూపాయల వద్ద ఉంది. ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా నేనెందుకు తగ్గాలి అన్నట్లు 1100 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై నగరాల్లో అయితే మరింత ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలో సిల్వర్ ధర 1,31,000 ఉంది. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని బులియన్ నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.



### సెప్టెంబరు నుంచి
# వెండిపైనా హాల్‌మార్క్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఈ ఏడాది సెప్టెంబరుమాసం ప్రారంభంలోనేసామాన్యులకు అనేక కొత్త మార్పులను తీసుకువస్తోంది. ఈ మార్పులు గృహ ఖర్చులు, బ్యాంకింగ్, పెట్టుబడి, రోజువారీ అవసరాలకు సంబంధించినవి. సెప్టెంబర్ 1 నుండి అమలు చేయబోయే 5 ప్రధాన మార్పు ముఖ్యమైనవే ఉన్నాయి. ఇప్పటివరకు బంగారు ఆభరణాలపై మాత్రమే హాల్‌మార్కింగ్ అనే నియమం ఉండేది. కానీ సెప్టెంబర్ 1 నుండి ఈ నియమం వెండిపై కూడా వర్తిస్తుంది. అంటే ఇప్పుడు మీరు ఏ వెండి ఆభరణాలు లేదా పాత్రలను కొనుగోలు చేసినా దానికి ఖచ్చితంగా హాల్‌మార్క్ ముద్ర ఉంటుంది. ఇది వినియోగదారులకు స్వచ్ఛమైన నమ్మకమైన ఉత్పత్తులను అందిస్తుంది. నకిలీ వస్తువుల నుండి వారిని రక్షిస్తుంది. దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్డుదారులకు ఛార్జీలను పెంచాలని నిర్ణయించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఒక కస్టమర్ ఆటోడెబిట్ విఫలమైతే అతనిపై 2శాతం జరిమానా విధించనుంది. దీనితో పాటు పెట్రోల్ పంపులలో అంతర్జాతీయ లావాదేవీలు, కార్డ్ చెల్లింపులకు మరిన్ని ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఆన్‌లైన్ షాపింగ్‌లో అందుకున్న రివార్డ్ పాయింట్ల విలువ కూడా తగ్గవచ్చు. సిలిండర్ ధరలు ప్రతి నెల ఒకటో తేదీన నిర్ణయిస్తారు. చమురు కంపెనీలు సెప్టెంబర్ 1న కొత్త ధరలను కూడా విడుదల చేస్తాయి. ఈ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర, డాలర్, రూపాయి కదలికలపై ఆధారపడి ఉంటాయి. ధర పెరిగితే వంటగది బడ్జెట్ ఎటిఎం నుండి నగదు తీసుకోవడం ఖరీదైనదే. బ్యాంకింగ్ రంగం క్రమంగా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో అనేక బ్యాంకులు నుండి నగదు ఉపసంహరణపై కొత్త నియమాలను అమలు చేయనున్నట్లు ప్రకటించాయి. నిర్ణీత పరిమితి కంటే ఎక్కువ నగదు తీసుకుంటే వినియోగదారులు అధిక ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఇప్పుడు మీరు ఎటిఎం నుండి ఎప్పుడు ఎన్నిసార్లు డబ్బు తీసుకోవాలో ఆలోచించాల్సి ఉంటుంది. సెప్టెంబర్‌లో చాలా బ్యాంకులు తమ నీదీ పథకాలపై వడ్డీ రేట్లను సమీక్షిస్తాయి. ఇప్పటివరకు చాలా బ్యాంకులు 6.5శాతంనుండి 7.5శాతంవరకు వడ్డీని ఇస్తున్నాయి. ఇండియా పోస్ట్ రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయనున్నట్లు ప్రకటించింది. దీని తర్వాత సెప్టెంబర్ 01 నుండి పంపిన రిజిస్టర్డ్ మెయిల్ ఇప్పుడు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా పంపుతారు.



# ఎస్‌బ్యాంకులో ఎస్‌ఎంబిసి రూ.16వేల కోట్ల పెట్టుబడులు!

**ముంబయి, ఆగస్టు 30:** ప్రైవేటురంగంలోని ఎస్‌బ్యాంకు షేర్లు నాలుగుశాతంపెరిగాయి. సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్ప్ (ఎస్‌ఎంబిసి) అదనంగా 16 వేల కోట్లు బ్యాంకులో పెట్టుబడులుపెట్టేందుకు ముందుకువచ్చింది. అంతకుముందు ఇదేనెలలోనే 13,483 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. బ్యాంకు స్టాక్స్ 4.66శాతంపెరిగి 19.55కు చేరింది. ఇంట్రాడేలో స్టాక్ 3.8శాతంపెరిగింది. బ్యాంకు షేర్లు రెండురోజులు పాటు నష్టాల్లో నడిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 3.5రెట్లు సగటున పెరిగాయి. 30 రోజుల రటేడింగ్ వాల్యూమ్‌నపు పరిశీలిస్తేభారీ పెరుగుదల నమోదుచేసింది. ఎస్‌బ్యాంకు మొత్తం మార్కెట్ విలువలు లక్ష కోట్లకు చేరువగా ఉన్నట్లు నిపుణులు అంచనావేస్తున్నారు. అదేవిధంగా జపాన్ ఆర్థికరంగ దిగ్గజం ఎస్‌ఎంబిసి బ్యాంకులో 16 వేల కోట్లు పెట్టుబడులుపెడుతోంది. యెన్ ఆధారిత బాండ్లరూపంలో 8500 కోట్లు రానున్నాయి. రెండుశాతం వడ్డీకే ఈ నిధులు అందచేసేందుకు నిర్ణయించింది. ఈక్విటీలో 7500 కోట్లు విదేశీ కరెన్సీ బదలీబాండ్ల రూపంలో ఈ పెట్టుబడులు ఉంటాయనితేలింది. ఎస్‌ఎంబిసి అంతకుముందు ఇచ్చిన13,500 కోట్లహామీతో బ్యాంకులో 20% వాటా సాధించగలుగుతోంది. ఎస్‌బిఐ కూడా బ్యాంకులో బాటాతో ఉంది. ఆర్బీఐ ఎస్‌ఎంబిసికి బ్యాంకులో 24.99 శాతం వాటా కొనుగోలుకు ఆమోదం తెలిపింది. జపాన్ బ్యాంకు భారత్‌లో తన విస్తరణ ప్రణాళికలను ఈ బ్యాంకులో పెట్టుబడులతో స్పష్టం అవుతోంది.

### మెహుల్‌చోక్సీ బెయిల్ తిరస్కరించిన
# బెల్జియం కోర్టు!

**బ్రస్సెల్స్, ఆగస్టు 30:** పంజాబ్‌నేషనల్ బ్యాంకు ను మోసంచేసిన కేసులో ఉద్దేశ్యపూర్వక ఎగవేత నిందితునిగా ఉన్న ఆభరణాల వ్యాపారి మెహుల్‌చోక్సీ బెయిల్ అభ్యర్థనను బెల్జియంలోని అప్పీల్స్ కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే చోక్సీని భారత్‌కు అప్పగించే పిటిషన్ విచారణచేస్తున్న కోర్టుచోక్సీ బెయిల్‌ను తిరస్కరించింది. భారత్‌లోని సిబిఐ ఆయన బెయిల్‌పై అభ్యంతరాలు చెపుతూ పటిష్మైన ఆధారాలు చూపించింది. అంతకుముందే చోక్సీ అనేక దేశాలనుంచి తప్పించుకున్నారని, న్యాయ పరమైన విచారణను తప్పించుకునేందుకు ఇపుడు మళ్లీ ఇంకో దేశం పరారయ్యేందుకు బెయిల్‌కోరుతున్నారని వాదించింది. ఏప్రిల్‌లోనే బెల్జియంలో చోక్సీని సిబిఐ అభ్యర్థన మేరకు అరెస్టుచేసారు. అంతకుముందు బెల్జియంలోని సెస్సేషన్ కోర్టు చోక్సీ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈనెల 22న మరో బెయిల్‌పిటిషన్ దాఖలుచేసారు. ఆయన్ను



హౌస్ అరెస్టుచేయడంపై అభ్యంతరాలు వ్యక్తంచేసారు. గృహనిర్బంధంలో ఉంచి మాపై నిఘా ఉంచారని చేసిన వాదనలను కూడా ఈవారంలోనే కోర్టు తిరస్కరించింది. 66 ఏళ్ల చోక్సీ గీతాంజలి గ్రూప్ అధినేత. ఇపుడు ఆయన్ను భారత్‌కు అప్పగించాలన్న సిబిఐ వాదనలను బెల్జియం కోర్టు విచారణచేస్తోంది. మరోసారి సెప్టెంబరు మధ్యస్తంలో కూడా విచారణకు రావచ్చుని అంచనా. పంజాబ్‌నేషనల్ బ్యాంకును రూ.13వేల కోట్లు మోసం చేసిన కేసులో ఆభరణాల వ్యాపారి నీరవ్‌మోడీతోపాటు మెహుల్‌చోక్సీని కూడా సిబిఐ నిందితునిగా చేర్చింది.

# ఐదేళ్లలో రూ.1.66 లక్షలకోట్ల పెట్టుబడులు
## విస్తరణ బాటలో చమురు కంపెనీ ఐఒసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వచ్చే ఐదేళ్లలో 1.66 లక్షలకోట్లను పెట్టుబడులుపెట్టేందుకు నిర్ణఇంచింది. ఈ పెట్టుబడులు చమురుశుద్ధి, ఇంధన మార్కెటింగ్, పెట్రోకెమికల్స్ వెంచర్స్, సహజవాయువు, పునరుత్పత్తి విద్యుత్ విభాగాల్లో ఉంటాయని చైర్మన్ అరవిందర్ సింగ్ సాహ్నీ వెల్లడించారు. కంపెనీ వాటాదారుల వార్షిక సదస్సు శనివారం జరిగింది. ప్రస్తుతం ముడి చమురుశుద్ధి సామర్థ్యం 80.75 మిలియన్ టన్నుల నుంచిసాలీనా 98.4 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించింది. 2028నాటికి ఈ సామర్థ్యం పెరుగుతోంది. పానిపట్, గుజరాత్, బరౌని ప్రాంతాల్లోని ప్లాంట్లను ఈ సామర్థ్యం పెంపునకు వినియోగిస్తోంది. మొత్తం 22 వేల కిలోమీటర్ల మేర 21 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. కొత్త నిల్వ సౌకర్యం నేపాల్‌లో కూడా ఏర్పాటుచేయాలనినిర్ణయిస్తోంది. పెట్రోకెమికల్స్ సామర్థ్యం 4.3 మిలియన్ టన్నులనుంచి 2030 నాటికి 13 మిలియన్ టన్నులకు పెంచుతోంది. దిగుమతులను తగ్గించుకుని స్వయం సమృద్ధిపైనే ఫోకస్ పెడుతోంది. దేశవ్యాప్తంగా 40 వేలకుపైగా ఇంధన స్టేషన్లు ఉన్నాయి. ఈవీ ఛార్జర్లు, బ్యాటరీ స్వాపింగ్ పాయింట్లు సిఎన్‌జి ఎల్ఎన్‌జి యూనిట్లు అధికంగా ఉన్నాయి. ఐఒసి ఇప్పటికే ఇంధన పరివర్తన ప్రాజెక్టుల్లో 2.5 లక్షలకోట్లు కేటాయించింది. 2046కల్లా కర్బన ఉద్గారాలు లేని వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు నిర్ణయించింది. గ్రీన్ హైడ్రోజెన్, ఏవియేషన్ ఇంధనం, పునరుత్పత్తి విద్యుత్ కెపాసిటీని ఒక గిగావాట్‌నుంచి 18 గిగావాట్లకు మూడేళ్లలోనే పెంచాలనినిర్ణఇంచింది.




వాణిజ్యం

ప్రస్తుతం సహజవాయు ఉత్పత్తి సాలీనా 7.9 మిలియన్ టన్నులు ఉంది. 21 రాష్ట్రాల్లో 49 కేంద్రాల్లో అన్వేషణ సాగుతోంది. రష్యా ఉక్రెయిన్ భౌగోళిక వివాదాలతో మధ్యప్రాచ్యంలో అనేక అడ్డంకులు వస్తున్నాయి. దీనికితోడు అమెరికానుంచి వస్తున్న సుంకాల అడ్డంకులు కూడా విస్తరణకు బ్రేకులు వేస్తునానయని తెలుస్తోంది.

# 4 స్మాల్‌క్యాప్ స్టాక్స్‌లో భారీ రిటర్నులు!

**ముంబయి, ఆగస్టు 30:** భారత్ స్టాక్ మార్కెట్లలో నాలుగు స్మాల్‌క్యాప్ స్టాక్స్ మంచి రిటర్నులు ఇచ్చాయి. బిఎస్ఇలో వారాంతంలోని ఇంట్రాడే ట్రేడింగ్‌లోనే భారీ మొత్తాలకు కొనుగోళ్లుచేసింది. ఈ నాలుగు సంస్థల షేర్లు భారీ స్థాయిలో పెరిగాయి. అపోలో మైక్రోసిస్టమ్స్, హెచ్‌బిఎల్ ఇంజనిరింగ్, షైలీ ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్, టైమ్స్‌గ్రూప్ ఇండియా షేర్లు మంచి రాబడులు సృష్టించినట్లు చెపుతున్నారు. 36 నుంచి 56శాతంవరకూ పెరిగినట్లు తేలింది. బిఎస్ఇ సెన్సెక్స్, స్మాల్‌క్యాప్‌సూచీలు వరుసగా ఒకటిశాతం, మూడుశాతం చొప్పున డౌన్ అయిన స్థితిలో ఈస్టాక్స్ భారీ వృద్ధినమోదుచేసాయి. అపోలో మైక్రో 12శాతంపెరిగి 271.60కి చేరింది. 34 మిలియన్ల వాటాలు చేతులుమారాయి. ఆగస్టులోనే 56శాతంపెరిగాయి. డిఆర్‌డిఒనుంచి 25.12 కోట్లమేర ఆర్డరు సాధించడంతో కంపెనీ ఆర్డరుబుక్ ప్రస్తుతం రూ.735 కోట్లుగా ఉంది.అలాగే షైయిలీ ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్ ఆరుశాతంపెరిగి 2230.15కు ఇంట్రాడేలో పెరిగాయి. కంపెనీ స్టాక్స్ 41శాతంపెరిగాయి. అలాగే హెచ్‌బిఎల్ ఇంజినీరింగ్ స్టాక్స్ కూడా ఐదుశాతంపెరిగి 819.80కి పెరిగాయి. హెచ్‌బిఎల్‌కంపెనీకి సర్వే, డిజైన్, సరఫరా, వ్యవస్థ ఏర్పాటు, టెస్టింగ్, ట్రాక్‌సైడ్ కవచ్ వ్యవస్థ ఏర్పాటుకు పశ్చిమమధ్యరైల్వే అంగీకార పత్రం ఇవ్వడంతో కంపెనీ షేర్లు జూమ్ అయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps